
ఆంధ్ర సచిత్ర వారపత్రిక
× 15-3-74 × 55 పైసలు



మీ పిల్లలకి కాల్షియం శాండోజ్ ఎందుకు ఇవ్వాలి ?
32 గట్టి పళ్లకోసం.
పటిష్టమైన ఎముకల కోసం!
ఎముకలు, పళ్లు పటిష్టంగా పెరగాలంటే కాల్షియం ముఖ్యావసరం. అందువల్ల, పెద్దల కన్న పిల్లలకు రెట్టింపు కాల్షియం కావాలి. అందుకే, మీ పిల్లలకి కమ్మని, రాస్‌బెరీ రుచి కలిగిన కాల్షియం శాండోజ్ యియ్యండి.
గట్టి పళ్లు, పటిష్టమైన ఎముకల కోసం, రోజుకు కేవలం 4–6 కాల్షియం శాండోజ్ బిళ్లలు యిస్తే చాలు. అంతేకాదు, విటమిన్లు సి, డి మరియు B_{12}తో అది పుష్టివంతం చేయబడింది.
కాల్షియం-శాండోజ్®
ప్రతి రోజు ప్రతివారికి
SANDOZ
200, 50 బిళ్లల సీసాలలోనూ, సిరప్ రూపంలోనూ లభిస్తుంది.
పెరుగుదలకు కాల్షియం
కాల్షియం తీసుకున్న పిల్లలు, కాల్షియం తీసుకోని వారికన్న, 4 నెలలలో చాలా ఎక్కువగా ఎదిగారని శాస్త్రీయ పరిశోధన రుజువు చేసింది.
ముఖ్యమైన అన్ని మందుల దుకాణాల్లోనూ లభిస్తుంది.

dCP/CS/7e. Tel


ఆకర్షించే అందమైన ముఖము...
ఫ్రెస్కా ముఖమే...
ప్రత్యేకమైన మృదుత్వముతో
ముఖ సౌందర్యాన్ని రూప లావణ్యాన్ని
పెంపొందించుటకు తయారు చేయబడిన
టెల్కం పౌడరు ఇది ఒక్కటే.
మనోహరమైన హాయిని గొలిపే ఫ్రెస్కో సువాసన
గలిగి, మృదుత్వము గలిగి ముఖాన్ని ఎప్పుడూ
వేసవంత అందంగా తయారు చేస్తుంది.
fresca బ్యూటీ టెల్కం గోద్రెజ్
నిర్మితం
ఆకర్షించే అందమైన ముఖ
సౌందర్యానికి- ఫ్రెస్కాదే ప్రథమ స్థానం
Beauty Talc
fresca
Beauty Talc
fresca

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 – 1972)

శుక్రవారం : 15–3–1974
శ్రీ ప్రమాదీచనామ సం. ఫాల్గుణమాస బ. సప్తమి.
సంపుటము : 67 సంచిక : 29
స్థాపితం : 1908


సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ


ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-3
ఒక ప్రతి వెల 55 పైసలు


విషయానుక్రమణిక


ముఖచిత్రం :
'అనగనగా ఒక తండ్రి'లో భారతి


షేవర్ స్విష్
హైజాక్ చేసేవారిని హైజాక్ చేస్తాడు
విమానం గగన మార్గంలో ఉండగా కాక్‌పిట్ నుంచి ఇంటర్‌కామ్ మీద ఓ ఉగ్రమైన కంఠస్వరం వినిపిస్తుంది
అందరూ నిశ్శబ్దంగా ఉండండి. ఈ విమానం హైజాక్ చేయబడుతోంది!
ప్రయాణీకులు భయభ్రాంతులైనారు.
చాలా ప్రాణాలు అపాయంలో చిక్కుకున్నాయి.. త్వరగా ఏదైనా చెయ్యాలి!
నాకు కావలసింది క్షౌర హాయి నిచ్చే అదనపు-పొడుగు హేండిల్ కలిగిన స్విష్ రేజర్‌తో త్వరితమైన క్షౌరం.
వేడి వల్ల — దృఢం చేయబడి అత్యధిక పదును కలిగిన స్విష్‌ను మించిన బ్లేడు లేదు: 8 స్విష్ బ్లేడ్లు 5 సాధారణ బ్లేడ్ల పని చేస్తాయి.
Swish
STAINLESS
స్విష్‌తో క్షౌరం చేసుకునే వారిని ఎవ్వరూ ఓడించ లేరు.
దాని సంగతే అంతః స్విష్‌తో క్షౌరం చేసుకునే వారిని
ఎవ్వరూ ఓడించ లేరు!


ఉపఖండంలో శాంతి
బాంగ్లాదేశ్ గుర్తింపు
పెద్ద ముందడుగు


పసివాని పలుకులు
ఆపండి! అది అమ్ముకోడమే అవుతుంది!
భారత్ అమెరికా సంబంధాలు మెరుగు కృషి!


ఊఁ! త్వరగా! సమయం మించి పోక ముందే నీ ఓటుని నా చేతికి ఇవ్వు!
దారుణంగా పెరిగిన జనసముదాయం


ఆత్మరక్షణకై అగచాట్లు
రాష్ట్రపతి పాలన
గుజరాత్ కాంగ్రెస్

మనలో మాట

ఈ వారం నుంచీ సులోచనారాణి గారి బంగారు కలలు సీరియల్ ప్రారంభించాము. (యీ సంచిక 8, 9 పేజీలు) శ్రీమతి యద్దన




పూడి సులోచనారాణి పేరు పాఠకులకు, వెండితెర తెనుగు ప్రేక్షకులకు కూడా సుపరిచితమైనదే!

కథ చెప్పటంలో ఆమె యీ తరం రచయితలలో చాలామందికి సాధ్యం కానంతటి సౌలభ్యాన్ని, సరళత్వాన్ని సాధించారని పరిశీలకులంటూ వుంటారు. ఆమెకుగల ప్రాచుర్యం, పాఠకుల ఆదరణ కూడా నిర్వివాదాంశాలు. 1939 శ్రీరామనవమి నాడు కృష్ణాజిల్లా దివి తాలూకా కాజ గ్రామంలో పుట్టిన ఆమెకు చిన్ననాడు సరదాగా వంట పట్టించుకున్న కథా రచన యీనాడు ఒక బాధ్యతగా సైతం పరిణమించిందని ఆమె భావిస్తున్నారు.

ఆమె నవల లన్నింటికీ వెండితెర కెక్కే అవకాశం దక్కింది. సినిమా రచన విషయంలో శ్రీ దుక్కిపాటి మధుసూధనరావుగారివద్ద తనకు లభించిన శిక్షణ, ఒక ఫిలిం యిన్స్టిట్యూట్‌లో లభించే శిక్షణకన్న మిన్నయైనదన్న నమ్మకంగల ఈ రచయిత్రి ''బంగారుకలలు'' నవలని కూడా అన్నపూర్ణా పిక్చర్సువారు సినిమాగా తీస్తున్నారు. శ్రీమతి సులోచనా రాణిగారి కథాకథన శైలి యీ''బంగారు కలల'' లో కొత్త పుంతలు తొక్కిందని, యీ నవల పాఠకులకు నచ్చుతుందని అనుకుంటున్నాము.

ఈ వారం స్థలాభావంచే, ''మరో తెలుగోడి గోడు'' వేయలేకపోయాము. అలాగే చిన్నారి చిలిపి చేష్టలు కూడా పై వారానికి వాయిదా పడ్డాయి.

గకార-చతుష్టయం—



బులుసు వెంకటరమణయ్య-ధర్మపథం

లోకంలో దుష్టచతుష్టయం అనే పేరు ప్రసిద్ధంగా ఉన్నది. నలుగురు దుష్టులకు దుష్టచతుష్టయం అని వాడుక పేరు. భారతయుద్ధానికి కారకులైన కర్ణ, శకుని, దుశ్శాసన, దుర్యోధనులు నలుగురూ దుష్టచతుష్టయంగా ప్రసిద్ధి గడించారు.

దుష్టాత్ములు ఈ నలుగురూ ఉన్నట్లే ఉత్తములైన వాళ్ళు గకారం మొదటి అక్షరంగా ప్రసిద్ధులు. ఆ నాలుగూ గకార చతుష్టయమని ప్రసిద్ధి. వానిని తెలుపుతూ, వాని మహత్తును వివరించే శ్లోకం యిది —

'గీతా గంగా చ గాయత్రీ
గోవిందేతి హృది స్థితే,
చతుర్గకార సంయుక్తే
పునర్జన్మ న విద్యతే.'

గీత—గంగ—గాయత్రి—గోవిందుడు — అని గకారం మొదట్లో గల నాలుగున్నూ హృదయంలో ఉన్నట్లయితే-అంటే — మనస్సుకు పట్టి ఉన్నట్లయితే మళ్ళీ జన్మ ఉండదు — అంటే ముక్తి లభిస్తుందన్నమాట! ఇందులో గీత-అంటే భగవద్గీత అని అభిప్రాయం.

మరొక జన్మ లేకుండా తరింపజేసే మహత్తు వీనికి ఎలా వచ్చింది? అని కొందరికి సందేహం కల[illegible]

ఈ క్రింది శ్లోకం అలా సందేహించే వారికి సమాధాన మిస్తూ తృప్తిపరుస్తుంది.

'సర్వశాస్త్రమయీ గీతా
సర్వదేవమయో హరిః,
సర్వతీర్థమయీ గంగా
సర్వవేదమయో మనుః.'

భగవద్గీత చదివితే అన్ని శాస్త్రాలూ చదివినట్లే. వాటి సారమంతా భగవద్గీతలోనే ఉన్నది. గోవిందుడనే నామాంతరం గల విష్ణువు సర్వదేవమయుడు. అందువల్ల ఎవరు ఏ దేవతను ఆరాధించినా, ఆ ఆరాధన గోవిందునికే చెందుతుంది. అతడు వివిధ మతములవారికీ ముక్తిని అనుగ్రహిస్తాడు. ఆ విధంగానే గంగానదిలో సమస్త తీర్థాలూ చేరి ఉన్నందువల్ల-గంగలో మునిగితే అన్ని పుణ్యతీర్థాలలోనూ మునిగినట్లే. గంగలో స్నానం చేసినవారికి, ఆ యా తీర్థాలలో స్నానం చేసిన సుకృతం ఒక్క సమూహంగా లభిస్తుంది. అది ముక్తిని కలిగిస్తుంది. వేదం మంత్రమయం. 'న గాయత్ర్యాః పరో మంత్రః' అని గాయత్రీ మంత్రాన్ని మించిన మంత్రమే లేదు. దాన్ని జపిస్తే నాలుగు వేదాలనూ అధ్యయనం చేసినట్లే. శ్లోకంలో ఉన్న మనుశబ్దానికి మంత్రమని అర్థం. గాయత్రీ మంత్రం మానవులను తరింప జేస్తుంది.

ఈ విధంగా గకార చతుష్టయం—అనగా—గకారం ఆదియందున్న నామం గల గీత, గోవిందుడు, గంగ, గాయత్రి ముక్తిని పొందడానికి ముఖ్యమైనట్లు తెలుసుకోవలసి యున్నది.

హైదరాబాద్ నోట్ బుక్

ముగ్గురు మరాఠీలు :

ఆంధ్రదేశపు నీరు, గాలి చాలా ప్రభావంగలవను కుంటాను. ఆంధ్రదేశానికి వచ్చినవారు తిరిగిపోరు, పోలేరు. ఒక వేళ పోయినా నిరంతరం "ఆంధ్రత్వ మాంధ్రభాషా"అని పలవిస్తూనే వుంటారు. రాజస్థానీలు, గుజరాతీలు, మరాఠీలు, తమిళులు కన్నడులు తెలుగు గడ్డకు వచ్చారు. తెలుగువారిలో ఒకరైపోయారు. తెలుగుభాషను, సాహిత్యాన్ని ఆరాధించారు. వాటిని సంపన్నం చేశారు. జంటనగరాలలోని ముగ్గురు మహారాష్ట్ర విద్వాంసులను సందర్శించినప్పుడు నాకు తెలుగువారి పరభాషా ప్రీతి మరొక్కమారు జ్ఞాపకం వచ్చింది. ఆ మహారాష్ట్ర విద్వాంసుల సౌజన్య సౌశీల్యాలు ముగ్ధులను చేస్తాయి. వారిలో ప్రథములు శ్రీ పీరేశ్వరశాస్త్రి డోంగ్రే. ఈయన సికింద్రాబాద్‌లోని స్వధర్మస్వారాజ్యనిధి సంస్కృత విద్యాలయంలో అధ్యాపకులు. పూర్వోత్తర మీమాంసాశాస్త్రాలలో, అలంకారశాస్త్రాలలో అసాధారణ పాండితి గలవారు. వారిప్పుడు శాస్త్రాలలో మైసూరు రాజాస్థాన విద్వత్సభావిభూషితులు. శృంగేరి జగద్గురువులు ఈయనను "పండిత ప్రవర"అనే బిరుదంతో సన్మానించారు. త్రిలింగ విద్యాపీఠంలో (విజయవాడ), వారణాసి సంస్కృత కళాశాలలో, పూనా దక్కన్ కళాశాలలో, [illegible] చెప్పి [illegible] చేశారు. ప్రస్తుతం కొత్తగా స్థాపించిన స్వధర్మ స్వారాజ్యధర్మనిధి సాంగవేద వేదాంత పాఠశాలలో ప్రధానాధ్యాపకులుగా ఉన్నారు.

ఈయన మాతృభాష మహారాష్ట్రం. చిన్నతనం గడిపింది కన్నడనాడులో. ఎక్కువభాగం గడిచింది తెలుగుదేశంలో. కనుకనే కాబోలు ఆయన ఈ భాషలలో మాట్లాడుతూంటే, తమ వాడేనను కుంటారు ఆయాభాషలవారు. ఆయన ప్రసంగాలు ద్రాక్షాపాకాలు, శాస్త్ర వచనాలు కదళీపాకాలు. వ్యాసాలు, గ్రంథాలువారం లేవని డోంగ్రేశాస్త్రి గారి సేవాభాగ్యం మనకు ఇంకా అర్హతకి తక్కువ వుండదు— రెండవ వారు డాక్టర్ ప్రమోద్ గణేశ్ లాలే పూనా విశ్వవిద్యాలయంలో 1951 లో సంస్కృతం ఎమ్. ఏ. పట్టా విశ్వవిద్యాలయ ప్రథములుగా పుచ్చుకున్నారు. 58లో హిందీ ఎం.ఏ., 1969 లో దేవీభాగవతం ప్రధాన విషయంగా పిహెచ్. డి. అయ్యారు. చిన్ననాటి నుంచి చదువులో చాల ముందు. వారు జహాంగీర్, పిహెచ్ డి.కి సాతవలేకర్ బంగారు పతకం పొందారు. ఇరవై సంవత్సరాలుగా తెలుగు దేశంలో వుంటూ ప్రస్తుతం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో సంస్కృతశాఖ రీడరుగా ఉన్నారు. మహారాష్ట్ర, హిందీ, ఇంగ్లీషు, తెలుగులలో ఎంతో ధారాళంగా ప్రసంగిస్తారు. మహారాష్ట్రులని యాసవల్ల పరిచితులకుగాని తెలియదు. సురభారతి, అఖిలభారతి, యువభారతి సంస్థలలో చురుకైన కార్యకర్త. దాదాపు 15 సంవత్సరాలు ఎన్. సి. సి కెప్టెన్‌గా వున్నందువల్లనే కాబోలు సమయపాలనం, చురుకుదనం ప్రధాన గుణాలు.

కృష్ణకర్ణామృతం హిందీచేశారు. పురాణాల మూలం, పరిణామం— అనే ఆంగ్లగ్రంథంలో ఈయన విమర్శనా వైశద్యం, మూకపంచశతి అనువాదంలో ఈయన రచనా రామణీయకం ప్రస్ఫుటమవుతాయి. మనిషిని మనిషిగా చూడాలనే ఆదర్శం, దాని ఆచరణ ఈయనలో గొప్పవి— మూడవ వారు కుమారి నళినీ కేశవ్ పరాడ్‌కర్. ఈమె తెలుగు మాట్లాడుతూంటే, తెలుగు ఆడపడుచు మాటగానే వినిపిస్తుంది. పల్లెటూరి యాసలు,

సూక్తులు, పదబంధాలు ధారాళంగా దొర్లిస్తారు. జనవం జర్‌గాంవ్‌లో. పూనా విశ్వ విద్యాలయంలో డాక్టర్ దండేకర్, ప్రిన్సిపాల్ ఆర్. డి. కర్మార్కర్ వంటి విద్యావేత్తలవద్ద వేదాంతశాస్త్రంలో ప్రత్యేక కృషి చేసి ఎం. ఎ. ప్రథమురాలుగా ఉత్తీర్ణులై, 1957 లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో సంస్కృత శాఖలో చేరారు, వరాడ్‌కర్. విద్యార్థినిగా వున్నప్పుడే భండార్కర్ వోరియంటల్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో బ్రహ్మసూత్రభాష్య పదకోశంలో పనిచేయడంవల్ల భిన్నభిన్న దృక్పథాల భాష్యాలు ఆకళించుకున్నారు. విద్యార్థుల ఆదరాభిమానాలు చూరగొన్న ఆచార్య. మరాఠీలో, సంస్కృతంలో కవితమధురంగా చెపుతారు. పెక్కు ఉత్తమ మరాఠీకథలు వ్రాశారు. సమసామయిక విషయాలపైన రంజకంగా సంస్కృతంలో కవితచెబుతారు. రచయిత్రుల సభలో కరువు పై చెప్పిన పద్యాలలో ఒకటి ఇంక జ్ఞాపకం వుంది. కాళిదాసు పాదంతో ప్రారంభం కావడంవల్ల.


"దివేదివేతాం పరివర్ధమానాం
ధాన్యస్య మూల్యాంకన సూచిరేఖాం,
పశ్యంతినేత్రై : సజలైస్సమాకులాః
పశ్యంతి గాత్రై రపితే భయాకులాః"

• ప్రస్తుతం 'మహాభారత నాటకాలు' అనే విషయమై సంస్కృతంలో పి హెచ్. డి. చేస్తున్నారు. భాషకు తా ఇష్టం. తెలుగు దేశంలో స్థిరపడిన ఈ మరాఠీ సోదరి వరిసివరాడ్‌కర్ విజ్ఞానం తెలుగు దేశంలో పొయిరేకులై వికసించుగాక, దానివల్ల తెలుగుజాతి వికాస లాభాలు పొందుగాక!

ఉపశ్రుతి :

"పత్రి పత్రికలకు ఎలాటి నినాదం ఉంటే బాగుంటుందంటావు ? గరీబీ హటావో చప్పబడి పోలే ?" అన్నాను. పక్కన ఉన్న ఒక విద్యార్థి అన్నాడు— "సబ్ కో హటావో, ముఝకో బిఠావో" (అందరినీ వెళ్ళకునెట్టి, నన్ను గద్దెపై కూర్చోబెట్టు") అని.

—తిరుమల రామచంద్ర



ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

ఎ. కె. ఆర్. కాకినాడ.

ఏ 'కో ఎడ్యుకేటెడ్' మేన్ అయినా మీ ప్రశ్నావళి గ్యారంట్యార్‌కి సర్టిఫికేట్ యిస్తాడు.

థాంక్యూ కానీ దాన్నే కొందరు తలపొగరుగా పెడర్థం తీస్తారు.. ఈ లోకంలో అన్ని రకాలూ వుంటారంటాను— అందుకే నేను 'బాబా'లని చదవను. ఫిలాసఫీ చదువుతను. అది నా హాబీ.

కె. వి. ఆర్. విజయవాడ.

కావలసిన పన్నీ చేయాలంటే ఎంత ఆయుష్షు కావాలి ?

బ్రతకడాని కంత ఆయుష్షు అక్కర లేదు. కాని ఏదైనా— చేయాలంటే కావాలి.

ఎన్. వి. కె. తాళ్ల పొద్దుటూరు.

ఒక బీదవాడు లక్షాధికారి కావాలంటే ఏమి చెయ్యాలి ?

మా తమిళనాడు లాటరీ టిక్కెట్టు— కొనాలి.

ఎస్. కె. వి. పొదిలి.

నాగరికత అనే పేరుతో క్లబ్బుల్లో బ్రాందీ మైకంతో పరపురుషుని కౌగిలిలో పరవశించే స్త్రీని ఎలా అర్థం చేసుకోవాలి ?

పొదిలి గ్రామంలో కూర్చుని ఏం వూహిస్తున్నావు బాబూ! సినిమాలు చూడ్డం తగ్గించు. వాటిల్లో వాళ్ళు చూపించే క్లబ్బు డాన్సులూ అవీ నిజం అని కలలు కనడం మానేయి.

పి. బి. ఆర్. హైదరాబాదు.

అత్తగారింటి అల్లునికి ?
గౌరవం. కోడలికి కత్తికోత !
నాగుండె పగిలింది — ప్రేమభగ్నమై ?
గుండె పగులుతుంది. కాని పగిలిన గుండె బ్రతుక్కొస్తుంది — ఫరవాలేదు !

ఎస్. జె. ఆర్. రామరాజు పల్లి.

మనదేశం ఆర్థికంగా వెనుకబడి వుండడానికి ఏమైనా కారణం వుందా ?

ఎందుకులేదు ! సవా లక్ష కారణాలున్నాయి. దేశసంపద కంటే వ్యక్తి సంపదకే యిక్కడ ప్రాధాన్యం. అంతేకాదు — అనేక రాజకీయ కారణాలుగా పేదవారిని పేదవాళ్ళుగా వుంచాలని, గొప్పవాళ్ళకి మరింతగొప్పతనం పెరిగే సపోర్టు యిస్తూంటుంది. ప్రభుత్వం మురికిపేటలు నిర్మూలిస్తూ ప్రోత్సహిస్తూనే వుంటుంది. అక్కడే డబ్బుకి ఎక్కువ వోట్లు రాలుతాయని మన రాజకీయ వేత్తలకి బాగా తెలుసు. అందుకే యీ దరిద్రపు దేశంలో కోటీశ్వరులూ, కుబేరులూ పుంటూనే వుంటారు.

డి. ఆర్. ఆర్. వీరవానం

ఈ రోజుల్లో అమ్మాయిలు చిన్న వయస్సులోనే అబ్బాయిలకి ప్రేమ లేఖలు రాస్తున్నారు . . .

నాకు రెండు సాంపిల్స్ పంపించండి— చూస్తాను ! !

వి. ఎన్. ఆర్. కంచరపాలెం

ఏ సామాన్య మానవుడు ఏదీ సాధించలేడు. కనుక మానవుడు జీవించినా చనిపోయినా ఒకటే కదా ?

జీవించి ఉంటే ఛాన్సు ఉంది. చస్తే అదీ లేదు. ఆ ఆశతోనే బ్రతుకుతాడు సామాన్యుడు.

జి. ఎస్. హైదరాబాదు

ఆ రోజు మీరిచ్చిన వేరుసెనగ బద్దల రుచి ఈనాడు మరిచిపోకుండా ఉన్నాను . . .

శ్యామలా అదే వాసిలో వస్తే ఉన్న ఆనందం. ఆ రోజు కవిసమ్రాట్ పైడిపాటి వారిని ఉబాయించి కొనిపించుకున్నవి. ఆ వేరుసెనక్కాయలు నా గెలుపు నీకూ పంచాను ! అంతే. ఎలా ఉన్నాయి.

కె. ఆర్. ఎమ్. విజయవాడ

. . . సలహా కోసం ఎవరి దగ్గరికి వెళ్లాలి ? తెలిసిన వాళ్ల దగ్గరకా ? చుట్టాల దగ్గరకా ?

చూడండి రామ్మూర్తిగారూ
సలహా కోసం— స్నేహితుల దగ్గరికి
దయ కోసం— ఆడదాని దగ్గిరకి
ధర్మం కోసం— కొత్త వారి దగ్గరకి
ఏమీ అక్కరలేనప్పుడు— చుట్టాల దగ్గరకు వెళ్లాలి.

మీరెందుకు చిన్న సమాధానా లిస్తారు ?

వేడి వాడి కావాలంటే— సూక్ష్మంలో చెప్పాలి. సూర్యకిరణాలు ఏ కిరణానికది ప్రసరిస్తే— వేడి లేదు. అదే కేంద్రీకరించి ఒకే స్పాటు మీద ప్రసరింపజేయండి— కాలుస్తాయికదా ! !

పి. వి. ఆర్. సికింద్రాబాదు

అవార్డులు ఎలా వస్తాయి. నా స్నేహితుడొకాయన మూడేళ్ల నుంచి ప్రయత్నిస్తున్నాడు . . . మంచి కథకుడు . . .

అవార్డు వచ్చాక ఎలా వచ్చిందన్న ప్రశ్న ఉండదు. మీ స్నేహితునిది— ప్రయత్నలోపమే గాని ప్రతిభ లోపం అయి ఉండదు. రాబర్ట్ బ్రూస్‌ని స్మరించి మళ్ళీమళ్ళీ ప్రయత్నిస్తూండమనండి.

జి. వి. పిప్పర

కార్టూనులు వేసేటప్పుడు బ్లాకు ఇంకు ఎందుకు వాడాలి ? పెన్సిలె [illegible] ?

పెన్సిల్ లైను బ్లాకు చేస్తే రాదు. అందుకే

సూర్యుడు అస్తమిస్తున్నాడు!

కెంజాయ రంగులో సాయంత్రం బహు సుందరంగావుంది!

నారింజ రంగులోకి మారుతున్న ఆ అందాన్ని చూడలేక, ఈర్ష్య పడుతున్నట్టు, నల్లటి చీకటి తెరలు, ముసురుకుంటూ వచ్చి, ముట్టడిస్తున్నాయి.



ఆ సాయం వెలుగులో నుంచి, దూరం నుంచి, చుక్కలా కదిలి ఇటే వస్తోంది ఒక అమ్మాయి! అందమైన తనూలత! అతి నాజూకైన ముఖం! కానీ కళ్ళు కాంతివంతంగా లేవు. అందమైన ఆ కనుదోయిలో, విషాదం, దైన్యం, తొణకిసలాడుతున్నాయి. దుఃఖాన్ని నిగ్రహించు కుంటున్నట్టుగా, పెదవులు కంపిస్తున్నాయి. ఆమె చేతిలో చిన్న బొట్టు పెట్టె వుంది! దాంట్లో తనకి ఎంతో ప్రియమైనదేదో వున్నట్టుగా, మాటి మాటికీ, దాన్ని తడిమి చూసుకుంటోంది. అది చూడగానే, గత జ్ఞాపకాలేవో మనసులో కదిలి నట్టుగా, కళ్ళల్లో చిప్పిన నీళ్ళు వూరుతున్నాయి!

బాగా చీకటి పడింది! దూరంగా కన్పిస్తున్న పల్లెలో లైట్లు, మిణుకు మిణుకు మంటున్నాయి! రాత్రి ప్రొద్దు పోయిన సూచనగా కీచురాళ్ళ రొద ఎక్కువైంది! నడిచి, నడిచి అలసినట్టుగా వుంది ఆ అమ్మాయి ముఖం! చేరువైన ఆ చిన్న పల్లెటూరిలో ప్రవేశించి, వీధులుదాటి, సందు మలుపు తిరిగిన అమ్మాయి, దూరంగా కనిపిస్తున్న పెంకుటింటిని ఆప్యాయంగా చూసింది! ఆ చూపులో ప్రియమైనదాన్ని శాశ్వతంగా వదులుకుంటున్న బాధ తొంగి చూస్తోంది. ఆ ఇంటిని, కళ్ళారా, కరువు తీరా, చూసుకుంటున్నట్టుగా బొమ్మలా నిలబడింది. కళ్ళలో నిండుకుంటున్న నీళ్ళని,

బంగారు కలలు

— యద్దనపూడి సులోచనారాణి

మునివంటితో పెదవి నొక్కిపట్టి నిగ్రహించు కుంది.

తర్వాత — మెల్లగా, చెట్ల నీడలు చాటు చేసుకుంటూ, ఆ యింటికి దగ్గరగా వచ్చింది. రాత్రి ప్రొద్దుపోయినా, ఆ యింట్లో, యింకా లైటు వెలుగుతూనే వుంది లోపలనుంచి మాటలు వినిపించటంతో, గతుక్కుమన్న ట్టుగా, గుమ్మం పక్క క్రీనీడలో, గోడకి అంటుకుపోయినట్టుగా నిలబడింది! ఆ కళ్లలో, తన రాకని, ఎవరైనా గమనిస్తా రేమోననే భయం స్పష్టంగా కనిపిస్తోంది!

లోపల, దాదాపు పాతికేళ్లు గల, సుపుర ద్రూపి అయిన యువకుడు ఒకడు టేబిల్ దగ్గర కూర్చుని చదువుకుంటున్నాడు. ఎంతో దీక్షగా, సర్వం మరచినట్టుగా, చదువులో లీనమై వున్న అతను, గదిలోకి తండ్రి రావటం గమనించనేలేదు! పురుషోత్తంగారిలో వయసు వార్ధక్యపు ముద్రవేసినా, స్వతఃగా వచ్చిన హుందాతనం మాత్రం యింకా తల ఒగ్గలేదు. కొడుకుని చూడగానే ఆయన దగ్గరకువస్తూ — "నాయినా! రవీ! చాలా పొద్దుపోయిం దయ్యా!" అంటూ హెచ్చరించారు.

రవి వులిక్కిపడ్డట్టుగా తిరిగి చూశాడు.

"మీరింకా నిద్రపోలేదా నాన్నా?" అన్నాడు.

"నాకు యింత త్వరగా ఎక్కడ నిద్ర పడుతుంది! ఏ తెల్లవారు ఝామికో కాస్త కునుకులా వస్తుంది! అంతే! నువ్వుపడుకో మళ్ళీ కావాలంటే వసం. ఆకి నేను లేపుతాన్లే!"



"పరీక్షలు దగ్గరకి వచ్చేసినాయి నాన్నా! క్లాసు తెచ్చుకోకపోతే చాలా కష్టం.''

రవి ఒళ్ళు విరుచుకొని, కాళ్ళు బారచాచుకున్నాడు.

''అవుననుకో! కానీ, ఆరోగ్యం కూడా ముఖ్యంకదా!''

''ఇదుగో యీ కొంచెం చదవటం పూర్తిచేసి పడుకుంటాను.''

ఆయన వెళ్ళబోతూ ఆగారు. ఆయన ముఖం అశాంతికి మారుపేరు అయింది.

''నాకు నీ గురించి ఏ బెంగాలేదు. వున్న భయం అంతా ఆవేణుగాడితోనే! చూస్తుండు! ఎప్పటికైనా వాడు నా గుండెల మీద కుంపటే అవుతాడు.''

''అంతమాట అనకు నాన్నా! తమ్ముడికి చిన్నతనం! కాస్త పెద్దయితే వాడికీ బాధ్యత తెలిసివస్తుంది! నువ్వు వాడిని గురించిన బెంగేం పెట్టుకోకు. అంతానాకు వదిలేయ్.'' అనునయంగా అన్నాడు రవి.

ఆయన నిట్టూర్పు విడిచారు ''మొక్కగా వంగనిది మానయితే వంగుతుందా! బెంగ పెట్టుకుని మాత్రం నేనేంచేయగలనులే! నా చేతుల్లో ఏముంది గనక! ఏమీలేదు!'' అస్పష్టంగా, తనలో, తను అనుకుంటూ వెళ్ళిపోయారాయన. రవి మళ్ళీ చదువులో లీనమైపోయాడు.

గుమ్మం ప్రక్కన, క్రీనీడలో, గోడకి అంటుకుపోయినట్టుగా నిలబడిన అమ్మాయి. మెల్లిగా తొంగి చూసింది! రవి అటువైపు తిరిగి కూర్చుని చదువుకుంటున్నాడు. అంతటా నిశబ్దంగా వుంది! ఎక్కడా ఎలాటి అలికిడీ వినిపించలేదు.

ఆ అమ్మాయి కదిలి, మెల్లగా, పాదాల శబ్దం కూడా, కానివ్వనంత జాగ్రత్తగా వచ్చి, చేతిలోవున్న పెట్టె తలుపు దగ్గరగాపెట్టింది! ఒక్కసారి తనివితీరా అతన్ని చూసింది! మరుక్షణంలో గిరుక్కున్న, వెనక్కు తిరిగి, చెట్ల నీడల్లోంచి మెరుపులా మాయమైంది.

రవి కళ్ళమీదకి, నిద్రమత్తు రావడంతో, పుస్తకంమూసి, టేబిల్‌మీద పెట్టాడు లేచివచ్చి వీధి తలుపులు మూయబోతుండగా, తలుపులకి ఏదో అడ్డుపడ్డట్టు అవటంతో, అతని కళ్ళు క్రిందకి చూసినాయి. అక్కడ పితకాలపు బొట్టుపెట్టె కనిపించింది! రవి వంగి, దాన్ని చేతుల్లోకి తీసుకున్నాడు మూత తెరిచి చూడగానే అతనిముఖం ఆశ్చర్యానికి మారుపేరు అయింది. ఆ పెట్టెలో ఒక నాడు పుట్టినరోజు కానుకగా, ఎంతో ఆత్మీయతతో, తను సరోజకి యిచ్చిన ఏగ వుంది. దాన్ని చుట్టుకుని ఒక వుత్తరంకూడా వుంది! రవి గబగబా అది తెరిచి చదివాడు.

రవీ!

ఈ వుత్తరం చూసి ఆశ్చర్యపడకు! వయసులోవున్న ఆడపిల్లకి భవిష్యత్తుపట్ల బంగారు కలలు వుండటం నేరం కాదనుకుంటాను! జీవితంపట్ల రంగుల కలలతో, స్వర్గం అందుకోబోతున్నానని మురిసిపోయిన నేను, మీతో తెగతెంపులు చేసుకుందామని ఆరాటపడ్డానేకాని, ఆడపిల్లకి నా అనేవాళ్ల అండ, కోట గోడలా ఎంత రక్షణో గుర్తించలేకపోయాను! ఆడపిల్ల యిల్లు దాటితే, కాలు జారినట్టేనని తెలియలేదు నాకు! యిల్లు వదిలి వెళ్ళేటప్పుడు, నేను కన్న కలలు, ఎండమావులుగా మారి నన్ను వెక్కిరించినాయి! జీవితంలో చిత్తుగా ఓడిపోయిన

సీరియల్ ప్రారంభం

మనిషిని అయ్యాను! నేను బ్రతికితే నా జీవితం నవ్వులపాలు అవుతుంది! నేను చేసిన తప్పుకి లోకం మిమ్మల్ని వెక్కిరిస్తుంది! మీకు అప్రతిష్టగా బ్రతకలేను! అందుకే నన్ను నేను అంతం చేసుకుంటున్నాను! నన్ను మన్నించి, మర్చిపొండి. నువ్వు నాకు ఎంతో ప్రేమగా, యిచ్చిన యీ నగని నీకు అందచేయటం నా ధర్మంగా భావిస్తున్నాను.

సరోజ.

రవి అది చదవగానే–''నాన్నా!'' అంటూ కేకపెట్టాడు

మంచంమీద పడుకోబోతున్న పురుషోత్తంగారు, ఈ పిలుపు వినగానే వులిక్కిపడ్డారు! ఆయన చప్పున లేచి యివతలకి రాబోతుండగా, యింతలో రవే అక్కడికి పరుగున వచ్చాడు.

''నాన్నా! సరోజ వచ్చివెళ్ళింది! ఈ వుత్తరం చూడండి. ఆత్మహత్య చేసుకుంటున్నానని వ్రాసింది!''

''ఆ! సరోజా!''

''ఎప్పుడు వచ్చిందో మనం చూడనేలేదు! ఈ పెట్టె తలుపుదగ్గర పెట్టి వెళ్ళిపోయింది. యిప్పుడే వచ్చివుంటుంది! ఎక్కువ సేపు అయివుండదు.'' రవి చేతిలో నగని, వుత్తరాన్ని తండ్రి చేతుల్లోపెట్టి బైటకి పరుగెత్తాడు

''ఏమిటిబాబూ! ఏమైంది?'' అక్కడున్న నౌకరు అదుర్దాగా అడిగాడు. అప్పటికే వుత్తరం చదివిన పురుషోత్తంగారి ముఖం పాలిపోయింది.

''సరోజ వచ్చివెళ్ళింది! పద! వెతుకుదాం!'' అంటూ ఆయన కూడా బైలుదేరారు.

* * *

రైలు పట్టాలమీద, మసక వెన్నెల కన్పిస్తున్న గుడ్డి వెలుతురులో, దూరంగా, బ్రిడ్జి మీద, ఒక యువతి ఆకారం కనిపించింది!

దూరం నుంచి రైలు వస్తోంది!

''సరోజా!'' రవి దిక్కులు పిక్కటిల్లేట్టు అరిచాడు

పురుషోత్తంగారు కూడా పట్టాల పక్కన పరుగెత్తసాగారు.

రవి మెరుపులా ఆ యువతివైపు పరుగెత్తాడు!

''బాబూ! రైలు వచ్చేస్తోంది!'' పురుషోత్తంగారు పెట్టిన కేక రైలు శబ్దంలో కలిసిపోయింది

ఇంకొక్క నాలుగు నిమిషాలుంటే, రవికి సరోజ అందివుండేదే! కానీ, ధన్ ధన్ మని శబ్దం చేసుకుంటూ, వేగంగా ముందుకు వస్తున్న రైలు, పట్టాల మీద నిలబడిన యువతిని ఢీ కొట్టింది.

రవి, పురుషోత్తం యిద్దరూ, ఆ దృశ్యం చూడలేనట్టు 'ఆ!!' అంటూ చేసిన ఆర్తనాదం, తన శబ్దంతో మింగేస్తూ రైలు పరుగెత్తింది!

అరగంట అనంతరం -

ఆ ప్రదేశం అంతా జనంతో కిటకిటలాడిపోయింది!

సరోజ శరీరం రూపు తెలియనట్టుగా చితికిపోవడంతో తెల్లటి గుడ్డ కప్పారు!

పురుషోత్తంగారు వుత్తరీయపు కొంగులో ముఖం దాచుకుని, ఏడుపు దిగమింగటానికి వ్యర్థప్రయత్నం చేస్తున్నారు.

రవి రైల్వే అధికారులతో మాట్లాడుతున్నాడు! అతను చూపించిన వుత్తరం చూసి తృప్తిపడిన అధికారులు సరోజది ఆత్మహత్యగా ధ్రువపరిచారు.


బ్రిడ్జిమీద ఛిన్నాభిన్నం అయిన శరీరం నుంచి, రక్తం కారి, బ్రిడ్జి అంచుల నుంచి, బొట్టు బొట్టుగా, క్రింద వేగంగా ప్రవహిస్తున్న నీళ్లలోకి జారుతోంది!

అవి ఒక అభాగ్యురాలి కన్నీటి బొట్లుగా తన కడుపులో దాచుకుని, తృప్తి పడ్డట్టుగా

కొత్తగా ఉన్నప్పుడు అన్ని పంకాలూ బాగానే కనిపిస్తాయి—

ఒక ఏడాది వాడిన మీ ర్యాలిఫాన్‌తో, ఏడాది వాడిన మరి ఏ ఇతర టేబుల్ ఫాన్‌తోనో పోల్చి చూస్తే తెలుస్తుంది. ర్యాలిఫాన్ ఇప్పటికీ కూడా మీకు ఏడాది క్రితం కొన్నప్పుడు ఎంత కొత్తగా ఉందో అదే విధంగా కొత్తగా కనిపిస్తుంది. ఈ నాడు కూడా మీరు కొన్న రోజున ఏ విధంగా నిశ్శబ్దంగా, చాలా బాగా పనిచేసేదో అదే విధంగా పనిచేస్తుంది. ఏళ్ళ తరబడి ఏమీ లేకుండా కొత్త పంకా లాగ పనిచెయ్యగలిగి వుండటమే ర్యాలిఫాన్ యొక్క నాణ్యతకు తార్కాణం. ర్యాలిఫాన్ వలన కలిగే లెక్కలేనన్ని లాభాలని గనక మీరు పరిశీలిస్తే మీకే అనిపిస్తుంది, యీ పంకా కోసం మరి కొన్ని డబ్బులు ఎక్కువ ఇచ్చినా మీకు లాభమేనని: □ నాణ్యమైనవిగా, ఎక్కువ వేగంతో, సమంగా గాలి వీచటం కోసం ప్రత్యేకమైన 'బ్లేడ్ కాంటూర్' □ మోటారు దీర్ఘకాలం పనిచెయ్యటం కోసం ఎంతో నీటుగా బాలన్సు వేయబడిన బ్లేడ్లు □ ప్రతి కోణంలోనూ సమానంగా నీటుగా తిరగటానికి వీలుగా అమర్చబడిన ప్రత్యేకమైన స్టాండు □ నిపుణతతో చేయబడిన 'టేప్' వలన జరుపు తప్పనిసరై స్థిరంగా నడుస్తుంది □ ఆధునికమైన 'స్టోవ్ ఎనామెలింగ్' మరియు 'ఇన్‌ఫ్రా-రెడ్ బేకింగ్' వలన ఏళ్ళ తరబడివుండే ఆకర్షణీయమైన కొత్త నిగనిగ □ మీకు నచ్చే తీరుల్లో 7 సమంజసమైన 'డ్యూటోన్' రంగుల్లో లభ్యం అవుతుంది. సైజులు : డీలక్స్ : 400 మి.మీ. మరియు 300 మి.మీ. ఎలిగెంట్ : 400 మి.మీ.

కొనిపడాది దాటిన తర్వాతే తెలుస్తుంది ర్యాలిఫాన్ కోసం మరికాస్త డబ్బు ఇయ్యటం తెలివిగల పనే అని



ర్యాలిఫాన్

కాలానికి నిలుస్తుంది—ఎంతో అందంగా

ర్యాలిఫాన్ లోని వివిధ రకాలు : టేబుల్, వాల్, సీలింగ్స్, [illegible]

నీళ్ళు వేగంగా, మళ్ళీ తిరిగి, ప్రవహిస్తున్నాయి.

1

దాదాపు నాలుగైదు సంవత్సరాల తర్వాత—

ఒకనాడు—

అదే పల్లెటూరిలో—అదే పెంకుటింట్లో—పురుషోత్తంగారు, చేతిలో పట్టుకున్న దస్తావేజుని శ్రద్ధగా చదువుతున్నారు. తండ్రి కూర్చున్న కుర్చీ మీద చెయ్యివేసి, పక్కనే నిలబడి రవి చూస్తున్నాడు. వాళ్ళిద్దరి కెదురుగా, కొయ్యబల్లమీద, కూర్చుని వున్న ఆ వూరి మునసబు చుట్ట కాలుస్తున్నాడు. అక్కడయింకా, యిద్దరు, ముగ్గురు పెద్ద మనుష్యులు వున్నారు. మునసబుగారు చుట్ట కాలుస్తున్నాడన్న మాటేగానీ, ఆయనకళ్ళు రవి మీదనే వున్నాయి. చివరకి నిష్ఠూరంగా అననే అన్నాడు.

"మీ తండ్రీ కొడుకులు, యిద్దరూ, నేను చెప్పిన మాట వింటే, యిట్లా యీ పొలం అమ్ముకోవాల్సిన బాధవుండేది కాదుకదా! రవీ! మీ నాన్నంటే పెద్దవాడు. ఆయనకి తోచకపోతే నువ్వయినా నచ్చచెప్పకూడదూ? రత్నం లాటి కుర్రాడివి! బి. ఇ. ఫస్ట్ క్లాస్‌లో పాసయ్యావు. మా బావమరిది నువ్వు 30 వేలు కట్నం అన్నా, కళ్ళుమూసుకుని ఊ అనేట్టున్నాడు. ఆయనకి ఒక్కగానొక్క పిల్ల! ఆ ఆస్తి అంతా మీదే అవుతుంది."

"ఏమిటి బాబాయ్ మీరనేది? ఆస్తి కోసం యిల్లరికం వెళ్ళి ఆయనకి అడుగులకి

బంగారు కలలు

మడుగులు వత్తమంటారా నన్ను!" అన్నాడు రవి.

పురుషోత్తంగారు కాగితాలు చదవటం పూర్తిచేసి మునసబుగారి చేతికి యిచ్చారు.

ఆయన అవి అందుకుంటూ, "ఊఁ! ఎప్పటిదో మీ తాత ముత్తాతలనాటి పొలం! ఈ నాటికి నీ కొడుకుల చదువుల పుణ్యమా అని దానికీ నీకూ ఋణం తీరిపోయింది" అన్నాడు సానుభూతి ఒలకపోస్తూ.

కాని పురుషోత్తంగారి ముఖంలో ఆయన ఆశించినబాధ ఏదీ కనిపించలేదు.

"జీవితంలో పొద్దుతిరిగి పోతున్నప్పుడు ఒక్కొక్క ఋణం తీరిపోవటం మంచిదే! ఈ పొలం అమ్ముతున్నందుకు నాకేబాధా లేదు పిల్లలిద్దరూ చదువుకున్నారు. వాళ్ళెలాగో యీ పల్లెటూరులో వుండరు. నేనా ఒక్క పూట బాగుంటే, రెండోపూట బాగుండని వాడిని! ఈ అప్పులు తీరిపోతే అదే చాలు!"

"నాకు తెలుసులే పురుషోత్తం! నీ పెద్ద కొడుకు ఏదిచెబితే అదినీకు వేదాక్షరం! సరే నీ ఇష్టం! ఈ యిల్లు కూడా అమ్మేట్టుంటే మాత్రం నాకు చెప్పండి" అన్నాడు లేస్తూ.

"అది యిప్పుడప్పుడే కాదులెండి." అన్నాడు రవి.

ఇంతలో అక్కడికి, దాదాపు రవి వయసే వున్న ఒక అతను పేపరు పట్టుకుని వచ్చాడు. పురుషోత్తంగారు, అతని చేతిలోవున్న పేపరు చూడగానే, ఆదుర్దాగా "ఏం ప్రసాద్! రిజల్ట్సు వచ్చాయా? నీణా నంబరు వుందా?" అని అడిగారు.

"లేదు మామయ్యా! పోయింది." అన్నాడతను.

రవి ప్రసాద్ చేతిలో పేపరందుకుని, చూసి, "అవును నాన్నా! తమ్ముడు వాళ్ళి తప్పాడు" అంటూ ధ్రువపరిచాడు

పురుషోత్తంగారు నిట్టూర్చారు. "నేను బతికివుండగా వాడు ఒక తోవకి రాడను కుంటా!" అన్నారు

"నామాట వినివెంటనే పెళ్ళిచేసెయ్యండి! ముక్కుకు తాడుపోస్తే అతనే మారిపోతాడు." మునసబుగారు సలహా యిచ్చాడు.

"ఆ! ఆ! అదొక్కటే తక్కువైంది! యిప్పుడు నేను ఒక్కడినే ఏడుస్తున్నాను. అప్పుడు నాకు యింకోరు తోడు అవుతారు! నాయినా! రవీ! నిన్న బజారులో సూరయ్య నిలదీసాడు నన్ను! నీణు అతనికేదో డబ్బు యివ్వాలిట! అది ఎంతో ఏమిటో కనుక్కొని తీర్చేయి! యిక అప్పయిస్తే ఏట్లోపోసినట్టే నని చెప్పు"

"అలాగే నాన్నా!"

"ఏదో పిల్లలు! చేతి అందు నే ళ్ళా సమంగా వుండవు మరి!" మునసబుగారు సానుభూతిగా అన్నాడు ఆయన దృష్టి ప్రసాద్ మీద ప్రశ్నార్థకంగా నిలిచింది.

"అవునూ! ఈ అబ్బాయి ఎవరూ?" అంటూ ఆరాతీసాడు.

"మా ప్రసాద్ అండి!" అన్నాడు రవి.

"అంటే—ఓహో! ఎవరో తల్లీ తండ్రీ లేని పిల్లాడిని మీ నాన్న దగ్గరకు తీసి చదువు చెప్పిస్తున్నాడని విన్నాను—"

"అవును. అతనే! ఎమ్. బి. బి. యస్. పాసయ్యాడు"

"అబ్బా! మీ దగ్గర కూతురన్నా లేదే! యిచ్చి పెళ్ళి చేసేటందుకు!" అన్నాడాయన.

రవి — ప్రసాద్ యిద్దరూ ముఖాలు చూసుకున్నారు.

మునసబుగారు — మిగతా మనుష్యులు వెళ్ళటానికి లేచారు.

2

చాలా సేపయింతర్వాత —

రవి టేబుల్ దగ్గర కూర్చుని, దీక్షగా, వ్రాసుకుంటున్నాడు ఎందుకో ఆ గదిలోకి వచ్చిన ప్రసాద్ అతని దగ్గరగా వచ్చి కుర్చీ



కాంతారావు నటించిన
సంజీవిని ఫిలింస్
గుండెలు తీసిన మొనగాడు
ఈస్ట్‌మన్‌కలర్
తప్పక చూడండి!
అత్యధిక ధన వ్యయంతో
రంగులలో నిర్మించిన
భయంకర గూఢచారి చిత్రం!
దర్శకత్వం: చక్రవర్తి
సంగీతం: సత్యం
కెమెరా: కన్నప్ప
SUVARNA
BOBBY
పెద్దలకు మాత్రమే!

నిశ్చ్యగా నిలబడ్డాడు.

"ఏమిటది ? అంత సీరియస్‌గా వ్రాస్తున్నావు?" అన్నాడు కుతూహలంగా చూస్తూ.

"ఏముంది ? వుద్యోగం వేటలో మరో బాణం విడుస్తున్నాను. హైదరాబాద్‌లో స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌లో క్లర్క్ పోస్ట్

బంగారు కలలు

ఒకటి ఖాళీగా వుందని పేపర్లో పడింది. దానికి అప్లై చేస్తున్నాను !"

"ఏమిటీ! ఛి ఛీ! ఇంజనీరింగ్ ఫస్ట్ క్లాసులో పాసయిన నువ్వు క్లర్క్ పోస్ట్‌కి అప్లై చేస్తున్నావా ?" అన్నాడు ప్రసాద్.


"ఏంచెయ్యను ! నువ్వు చూస్తూనే వున్నావుగా ! తిరిగి తిరిగి చెప్పుల జతలు అరిగిపోతున్నాయే తప్ప ఎక్కడా వుద్యోగమే దొరకటంలేదు ! నా డిగ్రీకి తగిన వుద్యోగమే రావాలి అని కూర్చుంటే యింట్లో గడిచేదెలా ! పొలం అమ్మినదికాస్తా అప్పులు తీర్చటానికి బొటా బొటీగా సరిపోయింది! హుఁ! కాలేజీలో చదివేటప్పుడు భవిష్యత్తుమీద ఎంత నమ్మకం ! జీవితంపట్ల ఎన్ని సుందర స్వప్నాలు ! యిటు డిగ్రీ చేతికి రాగానే, అటు ఏదేదో చేసేస్తామని మనమీద మనకి ఎంత విశ్వాసం! కాలేజి ఆవరణదాటి బైట అడుగు పెడితేగానీ అసలు స్వరూపం తెలియటం లేదు ! ఎక్కడకెళ్ళినా పోటీ! మనకంటే ముందుగా వందమంది అక్కడ సిద్ధం ! మనం సంపాయించుకున్న డిగ్రీ ఒట్టి కాగితం ముక్కగానే మిగిలిపోతుందేమోననే భయం ! క్రమంగా, వుత్సాహం అంతా నీళ్ళుకారగా, మనం పెర్చుకున్న ఆశలన్నీ ఎండమావులుగా మారటం ! కన్న కలలన్నీ, వేదనగా మారిపోగా, వాస్తవాన్ని భరించలేక, మనసుని పిండే ఆ వ్యధని మూగగా భరిస్తూ, తల వంచుకుని, గొర్రెలమందలో ఒకరుగా, యీ జనంలో కలిసిపోవటం! యిదేగా మనకి మిగులుతోంది!"

"రవీ!" ప్రసాద్ రవి భుజంమీద చేయి వేసి నొక్కాడు. "రవీ ! సామర్థ్యం అనేది మనిషిలో స్వతఃగా వుంటే, అది నివురుకప్పిన నిప్పులా ఎప్పుడో ఒకసారి ప్రజ్వరిల్లక మానదు. దేనికైనా కాలం కలిసిరావాలి ! దానికోసం వేచి చూడటం ఒకటే మనం చేయగలిగిన పని !"

"నిజమే ! కానీ ఎప్పుడో కాలం కలిసి వస్తుందని, మనలో శక్తి — వుత్సాహం మనల్ని కనిపెట్టుకుని వుండవే మరి !"

"అదీ నిజమే ! ఒకవిధంగా ఆలోచిస్తే నేనే అదృష్టవంతుడినేమో అనిపిస్తోంది ! తల్లీ తండ్రీ లేకపోయినా, సహృదయుడైన మామయ్య అండవల్ల చదువు యిబ్బంది లేకుండా సాగింది. డిగ్రీ చేతికిరాగానే, మా ప్రొఫెసర్‌గారు హార్టు ఎటాక్‌తో పోవటంతో, ఆయన నర్సింగ్‌హోమ్ చేపట్టే భాగ్యం లభించింది. నువ్వు ఈ ఇంజనీరింగ్ చదవకుండా, నాతో పాటు మెడిసన్ చదివినా బాగుండేది ! ఇద్దరం కలిసి నర్సింగ్ హోమ్ చూసుకునేవాళ్ళం !"

[ఇంకా వుంది]


భరణి కంబైన్స్
అమ్మాయిపెళ్ళి
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం పద్మశ్రీ భానుమతీ రామకృష్ణ
సంగీతం భానుమతీ రామకృష్ణ, సత్యం
పూర్ణా రిలీజ్
VEEKAY

బ్యాంకిని మోసం చేసిన అన్నదమ్ములు

గుంటూరు చంద్రమౌళి నగరుకు చెందిన 34 ఏళ్ళ వరప్రసాద్ అనే ఆయన, ఆయన తమ్ముడు 26 ఏళ్ళ నరసింహారావు కలసి మద్రాసులోని "బ్యాంక్ ఆఫ్ బరోడా" బ్యాంకుకు వెళ్ళి తమకు తెల్లి "కెనరాబ్యాంకు"లో ఎకౌంటుందని చెప్పి పది వేల రూపాయలకు ఓ చెక్కు ఇచ్చి డబ్బు తీసుకుని నిష్క్రమించారట. తరచి చూస్తే వారికి ఆ బ్యాంకులో కొంచెం కూడా డబ్బు లేదట. వరప్రసాద రావు కృష్ణగిరిలో లాయరుట. ఆయన్ని "ఆంధ్రా లాయరు" అని అంతా పిలుస్తారట.

భార్యాభర్తల పేచీ

ధర్మపురి మహాక్కనూరు గ్రామంలో ఎనిమిదుగురు పిల్లల తండ్రి 40 ఏళ్ళ కుట్టియ్యన్‌కి అతని భార్య కాళియమ్మకు నిత్యాగ్రహాలట. వీరి ఆఖరి పిల్లకు 13 రోజులట. ఒక రోజు రాత్రి కుట్టియ్యన్ పొంకాళి అమ్మ ఉత్సవానికి వెళ్ళి చాలా పొద్దు పోయాక ఇంటికి వచ్చి భార్యను అన్నం పెట్టమంటే ఆమె నువ్వే పెట్టుకు తిను అన్నదట. ఈ సందర్భంగా మాటా మాటా పెరిగి కాళియమ్మ చేతికందిన చీపురుకట్ట తీసుకుని భర్త మీద విసిరిందట. దాంతో కుట్టియ్యన్‌కు కోపం వచ్చి కొడవలితో భార్యను నరికి చంపేశాడట.

ఒకవారం విపరీతం

సినిమా పత్రికపై సినీనటి సిమి దావా

నటి సిమి "సిద్ధార్థ" అనే ఓ ఇంగ్లీషు సినిమాలో నగ్నంగా కొన్ని సీనులలో నటించిందట. ఈ నగ్న చిత్రాలు కొన్ని అక్టోబరు ఏడవ తేదీ ఇలస్ట్రేటెడ్ వీక్లీలో అచ్చు అయ్యాయి. అయితే తన నగ్న చిత్రాన్ని "ఫిలిం వరల్డ్" అనే ఓ సినిమా పత్రిక ముఖచిత్రంగా తన సమ్మతి లేకుండా ప్రచురించిందనీ, దీనివల్ల తన పరువు, ప్రతిష్ఠ, అభిమానుల మనస్సులో తనకున్న స్థానం అన్నీ దెబ్బతిన్నాయని ఆమె కోర్టులో దావా వేసిందట. ఏమయ్యింది! వాయిదా పడింది. . . నామరల్!

పేస్టులేని దంతధావనం !

బ్రష్ మీద పేస్టు వేసి ముఖం కడుక్కో నవసరం లేదని, పుత్తి బ్రష్ మీద కాసిన్ని నీళ్ళు జల్లి కడుక్కున్నా చక్కగా పళ్ళు శుభ్రమవుతాయని టాంబన్‌ప్లేస్ లండన్ "లాన్సెట్" అనే ఓ పత్రిక రాసిందట. ఈ సందర్భంగా తమ 51 రకాల రకరకాల పేస్టులను పరిశీలించి తేల్చినట్లు కూడా ఆ వ్యాసం అన్నదట. ఈ విషయాన్ని బ్రిటిష్ డెంటల్ అసోసియేషన్ సెక్రటరీ నిజమని ఒప్పుకుంటూనే, పేస్టు వేసుకుంటే కాస్త రుచిగా వుండి తోముకోవాలనిపిస్తుందన్నారట.

—ఫాలాక్షుడు

15-3-1974 శుక్రవారం మొదలు

21-3-1974 గురువారం వరకు

వారఫలం

మహేష్

మేషం :— మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. ఉద్యోగంలో గౌరవం లభించగలదు. స్త్రీలకు—వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. దైవకార్యాలు నెరవేరతాయి.

వృషభం :— మీ తలూకువారు మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. వారం మధ్యలో అనుకూలమైన మార్పులు వస్తాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. బంధుమిత్రులను కల్సుకొంటారు.

మిధునం :— భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి. సాటివారిలో గౌరవం బాగుంటుంది. వారం మధ్యలో సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఉద్యోగంలో శ్రమ కలుగుతుంది. మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అనవసరమైన వ్యయం చేస్తారు.

కర్కాటకం :— వ్యాపారంలో శ్రమమీద అనుకూలత లభిస్తుంది. మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. వారం మధ్యలో ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగుంటాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. సాటివారితో వాదప్రతివాదాలు తగవు.

సింహం :— వృత్తి వ్యాపారాలు లాభదాయకంగా ఉంటాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. ఉద్యోగంలో ఇతరుల నిమిత్తం శ్రమకు గురికాగలరు. ప్రయాణాలు వాయిదా పడతాయి. స్త్రీలకు—పుణ్యకార్యాలు చేస్తారు. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

కన్య :— మీ మంచితనమే మీకు ఇబ్బంది కలిగిస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. వారం మధ్యలో వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. మిత్రుల సహాయం లభించగలదు. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. ప్రయాణాలోచనలు చేస్తారు.

తుల :— వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. ప్రయాణాలోచనలు చేస్తారు. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. బంధువులకు సహాయం చేస్తారు. స్త్రీలకు—సంతోషకరమైన వార్తలను వింటారు. దైవకార్యాలు నెరవేరతాయి.

వృశ్చికం :— మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. వృత్తిలో సాటివారి పోటీ తగ్గుతుంది. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

ధనుస్సు — వృత్తిలో ఆదాయం బాగుంటుంది. సాంఘిక కార్యక్రమాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి. రావలసినడబ్బు సమయానికి అందుతుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. బంధుమిత్రులను కల్సుకొంటారు.

మకరం— మీ కార్యక్రమాల్లో చికాకులు యేర్పడతాయి. ఉద్యోగంలో శ్రమ కలుగుతుంది. వారం మధ్యలో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. శుభకార్యాల విషయంలో అభివృద్ధిని సాధించగలరు. స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు.

కుంభం :— మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వారం మధ్యలో మీ తలూకు వస్తువులు పోవచ్చును. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. సాటివారికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

మీనం :— వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణించగలదు. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. దైవకార్యాలు నెరవేరతాయి.



షర్మిల మనసులోని కోరిక, పూవులని ఆమె ధరించిన యీ బొంబే డైయింగ్ చీరలను చూస్తే తెలుస్తుంది.
100% పోలియెస్టర్‌వి మనసుదోచే ఎన్నో డిజైనులలో వచ్చేయి.

మమతల వంతెన

ఉమాశశి

(గత సంచిక తరువాయి)

5

డాక్టరు శివరాం, రాధాకృష్ణని డ్రయివర్‌గానె కాకుండా ఓ స్నేహితుడుగా చూసుకుంటు న్నాడు అందుకే పని కష్టం అనిపించలేదు రాధా కృష్ణకి రాత్రి ఏడు గంటల నుండి తొమ్మిది గంటలదాకా ట్యూషన్లకూడా కుదుర్చుకున్నాడు అతను మొత్తంమీద నెలకు వందా నలభై చేతిలో పడుతుంది

ఒకసారి అన్నలందరూ కలసి రాధాకృష్ణతో 'ఈ డ్రయివరు ఉద్యోగం చేయడం ఏమిటీ ? మన పరువు గంగలో కలుస్తోంది' అనే ధోరణిలో మాట్లాడితే రాధాకృష్ణకి కోపం వచ్చి "కావాలంటే వేరే వుంటాను మీకు అంత పరువు పోతే" అన్నాడు అది మరీ అన్యాయం కదా ! అందుకని ఊరుకున్నా రందరు

కానీ శారద స్థితి మునుపటికన్నా హీన మయింది వీలు దొరికినప్పుడల్లా రంగమ్మ, సరస్వతి, శ్యామల శారదని వేళాకోళం చేస్తుంటారు

"ఏవమ్మో, మీ ఇంజనీరుగారు అలిసిపోయి వస్తారు కాస్త రెడీగా వుండు" అనో

"ఇంకా కారు వోనరుగారు రాలేదా? డ్రయి వరుగారికే అంత పనేమిటో" అనో సూటీపోటీగా ఏదో అంటుంటారు . 'మాటకి మాట తెగులు నీటికి నాచుతెగులు' అని మాటకి మాట అందించడ మంత తెలివి తక్కువ మరోటి లేదని శారదకు తెలుసు ఒకసారి మాత్రం అంది "ఎందుకు మీరలా అనుకుంటున్నారు ? కారు డ్రయివర్‌లూ మనుషులే కదా ! ఆ ఉద్యోగం మీాగతా ఉద్యోగాల్లాంటిదే అదీ" "అబ్బో అబ్బో " అంటూ నవ్వుకుంటూ వెళ్ళి పోయేవారు శారద లక్ష్య పెట్టేదికాదు వాళ్ళ మాటలకు ఏడ్చేదికాదు ఏడిస్తే ఏమనుకుంటారు అందరూ ? తన భర్త చేసే ఉద్యోగం తక్కువది కాబట్టి హేళన చేస్తే ఏడుస్తోంది అనుకుంటారు. శారద అంత బేలకాదు రాధాకృష్ణ చేసే ఏపనైనా శారదకి గౌరవమే అందుకే అతనికి చేయూత నిచ్చి తోడునీడగా వుంటోంది

*　　*　　*

కారు పోర్టికోలో వుంచాడు రాధాకృష్ణ కారు దిగి ముందుకు వచ్చి అద్దాలు తుడుస్తున్నాడు మొక్కలకు నీళ్ల పోస్తున్న తోటమాలి రంగయ్య –

"కొత్తగా వచ్చావా డయివేరు బాబూ" అన్నాడు

"అవును తాతా" అన్నాడు రాధాకృష్ణ తుడవడం ఆపి రంగయ్య ఏదో తన సొంతగోడు వెళ్ల బోసుకుంటున్నాడు రాధాకృష్ణ దగ్గర రంగయ్య సోది ఇంట్లో ఎవ్వరూ వినరు మనిషి దొరికితే చాలు వదిలిపెట్టడు రంగయ్య కూతురు రాజీ డాక్టరుగారింట్లో పని చేస్తోంది పని పూర్తి చేసుకు వచ్చేవేళకి తండ్రి డ్రయివర్‌తో కబుర్లు చెప్పడం చూసింది గబగబ వచ్చి "ఏటయ్యా నీ సోది ? ఈ బాబుతోకూడా మొదలెట్టా " అంది

'మొదలుపెట్టావా ?' అని అడగడం గాబోలు అది అనుకున్నాడు రాధాకృష్ణ

నవ్వేశాడు రంగయ్య

"సూసారా బాబూ ! నాదీ సోదా ? నా కట్టం నీతో సెప్పుకుంటుంటే అంతేనే రాజీ" అన్నాడు రంగయ్య

"సరిలే తెగు తెగు. ఈ బాబులంతా నీ కట్టాలు తీరుత్తారేటి అందరితో సెప్పుకుంటవ్ నాకు సిగ్గవుద్ది"

రాజీ అభిమానం చూసి రాధాకృష్ణ ముచ్చట పడ్డాడు ఆ తరగతి వాళ్ళలోకూడా ఇంత అభిమానం... నిజంగా గొప్ప మాట అనుకున్నాడు

"ఏమీ లేదు రాజీ, నాతో చెప్పుకుంటున్నాడు అంతే! కష్టాలు తీర్చలేకపోయినా, ఇతరులు వింటే కాస్త మనసుకి బావుంటుంది కదా !"

"మీకు తెలవదు బాబూ, మా అయ్య రోజూ ఒకే రకం సోది చెప్తాడు. విసుగేస్తది ఒకటే సోది ఏవుంది ? మా రాజీ పెళ్ళవుద్దో లేదో బెంగగుంది అంటాడు అంతేగా" అంది రాజీ

చిన్నగా తనలోనే నవ్వుకున్నాడు రాధాకృష్ణ "పోనీ చేసేసుకోకూడదూ రాజీ మీ అయ్య చెప్పిన పిల్లగాడిని" అని వేళాకోళంగా అన్నాడు రాధాకృష్ణ.

"పొండి బాబులూ, సూస్తే సదూకున్నోరిలా వున్నారు నాతో ఏళాకోళమేంటి ?" అంటూ తండ్రిని తీసుకుని పోయింది అక్కడనుండి

అలా జరిగింది రంగయ్యతో, రాజీతో పరిచయం.

6

"ఏమే శాంతా ! అబ్బాయితో చెప్పి పనసాకులు తెప్పించావా ?" అంది రంగమ్మ కూతుర్ని ఉద్దేశించి.

"పొద్దున్న చెప్పానమ్మా, మామగారు పాలేర్ని కూడా పంపినట్లున్నారు" అంది శాంత

"పనసాకులు దేనికి అక్కయ్యా ?" శారద అడిగింది శాంతని పెరటి వసారాలో కూర్చుని బియ్యంలో రాళ్ళేరుతోంది శారద

"పోలా లమావాస్యకి కొట్టెంక బుట్టలు చేస్తారుశారదా ! మీ వైపు చేసుకోరా ?" అంది శాంత

శారదగారి పుట్టిల్లు మద్రాసు వైపు !

"నే నెప్పుడూ వినలేదు "కొట్టెంక" బుట్టలంటే ?"

"ఏముందీ ? ఇడ్డెనుల్లాగానే వుంటాయి రుచికి ! పనసాకులతో బుట్టల్లాగ కట్టి అందులో ఇడ్డెన్ల పిండి పోసి ఆవిరిమీాదే వుడికిస్తారు ఈ పండక్కి అవి ప్రత్యేకం వండుతారు రేపు చూద్దుగాని. చాలా బావుంటాయి" అంది శాంత, శారద చేతిలోని చేట అందుకుని లోపలికి వెళ్ళిపోయింది

"చూడాలి" అనుకుంది శారద

"చదువుకున్నవాళ్ళకి అన్నీ ఆశ్చర్యాలే" సరస్వతి అంది, తులసికోట చుట్టూ అందమైన రంగవల్లులు దిద్దుతూ

శారద జవాబేమీ చెప్పలేదు

"మీ హోమ్ సైన్స్‌లో ఈ వంటకం గురించి నేర్పలేదేమిటమ్మా ?" ఎగతాళిగా అడిగింది శ్యామల తులసికోట ముందు సందె దీపం వెలిగిస్తూ

"లేదులేవమ్మా అక్కయ్యా ! అక్కడ నేర్చుకోని విషయాలు నీ దగ్గర నేర్చుకుందా మనుకుంటున్నా" అంటూ లేచి లోపలి కెళ్ళిపోయింది శారద వంట ఇంట్లో సతమత మవుతున్న అత్తగారికి కాస్త సాయం చేద్దామని

తులసికోట ముందు సందెవేళ పెట్టిన దీపం దేదీప్యమానంగా వెలుగుతూంది

*　　*　　*

'శారదా', 'శారదా'

"చూడు, అబ్బాయి వచ్చినట్లున్నాడు అవి అక్కడ పెట్టు, నేను చూసుకుంటాను వాడికి

కాఫీ కావాలో ఏమిటో, వెళ్ళి చూడు'' అంది సీతమ్మ

త్వరగా లేచి వెళ్ళిపోయింది శారద ఫ్లాస్కులో కాఫీ కప్పులో పోసి అందించింది రాధాకృష్ణకి జేబు లోంచి డబ్బుతీసి ఆవిడ చేతికిచ్చా డతను. ముప్ఫయి రూపాయిలు లెక్కచూసుకుంది వంద రూపా యలు తండ్రి కిచ్చేస్తాడతను అతనో పది ఉంచు కుని మిగతా ముప్ఫయి శారద కిస్తాడు మిగిలిన ఖర్చుకది

''ఏమిటే ఇంట్లో సందడిగా వుంది ?''

''రేపు పోలాలమావాస్యట కదా ?''

''అయితేమాత్రం అంత ఆడంబరం ఎందుకు? లేనిపోని డబ్బు కర్చు'' అన్నాడు

''ష్ పోనిద్దురూ, ఏదో పెద్దవాళ్ళ ఆన వాయితీ''

''కాదులే శారదా! నీకు తెలీదు ఇదంతా చిన్నాదినా, శ్యామలొాదిన హడావుడేను''

''పోనీలెండి నాకూ సరదాగానే వుంది ఈ పండక్కి ఏవో బుట్టలా చేస్తారటగా'' అంది శారద.

ఒక్క క్షణం రాధాకృష్ణ కేమీ అర్థం కాలేదు '' బుట్టలా ? అవేమిటి'' అని అడిగి మళ్ళా అర్థం చేసుకుని పెద్ద పెట్టున నవ్వాడు

పడీపడీ నవ్వే భర్తను చూస్తే శారదకి కోపం ముంచుకువచ్చింది ఆవిడ కోపం చూసేటప్పటికి అతనికి మరీ నవ్వు వచ్చింది.

''కొట్టేంక బుట్టలా అబ్బ అబ్బ...'' అంటూ మళ్ళ నవ్వాడతను

''సరేలెండి నవ్వు చాలుగాని స్నానం చేసిరండి ట్యూషన్లకి వెళ్ళాలికదా'' అంది శారద తనూ వస్తున్న నవ్వును లోపలకు బలవంతంగా నెట్టి. నవ్వు ఆపుకోలేక అలాగే నవ్వుతూ స్నానాల గదిలోకి వెళ్ళాడు రాధాకృష్ణ.

7

''బాబుగారూ!''

కారులో కూర్చుని ఏదో మేగజైన్ చదువు కుంటున్న రాధాకృష్ణ తలెత్తి చూశాడు రాజీ నిలబడివుంది రెండు చేతులు వెనక్కి పెట్టుకుని.

''ఏమిటి రాజీ''

''బాబుగారూ, మీరేవీ అనుకోనంటే నే నో మాట సెబుతాను వినుకుంటారా ?''

''ఏమిటే అది! చెప్పు ఏమీ అనుకోనులే''

''మీరూ సదూకున్నారు కదా! నాక్కూడా సదూ సెప్పండి''.

వింతగా చూశాడు రాజీవైపు.

వాచీలో గంట మూడయి పది నిమిషాలయింది.

డాక్టరు శివరాంని హాస్పటల్‌కి తీసికెళ్ళే వేళ అది. ఎందుకో ఆయన ఆలశ్యం చేస్తున్నారీ రోజు. ఇప్పుడెలా చెప్తాడు చదువు రాజీకి ?

''ఇప్పుడెలా చెప్తాను రాజీ. డాక్టరుగారివి హాస్పటల్‌కి తీసికెళ్ళాలి''.

''మరెట్టా బాబూ! నేనూ సదూకుంటా.

✤ సీరియల్ ✤

మా పక్కింటి సోదెమ్మ కూతురు కాలోజీకి కూడా ఎల్లి సదూకుంటోంది. దాన్ని సెప్పమంటె ఎంత నిక్కు దానికి 'నీకేం వస్తదే సదూ పాసిపని సేసే దానివి' అని అంటాది బాబూ, నేనూ సదూకుని దానికి బుద్ధి సెప్పాల. సెప్పండి బాబూ ఎప్పుడు సెప్తారో సెప్పండి. ఆయాలకి సరిగా వచ్చేత్తను'' అంది వగురుస్తూ

దాని అమాయకత్వానికి నవ్వు వచ్చింది రాధా కృష్ణకి ఇప్పుడు తను చదువుకుని ఏం పని చేస్తు న్నాడు ? ఇప్పుడామె చదువుకోకపోతే నష్ట మేమిటో!

''చూడు రాజీ, రోజూ రెండు గంటలకు మా ఇంటికి వచ్చెయి.. చదువు చెప్తాను''.

''అట్టాగే బాబూ!'' వెళ్ళిపోయింది రాజీ సంబరంగా

''ఏమయ్యో కృష్ణా! ఈ రోజు హాస్పటల్‌కి వెళ్ళక్కరలేదయ్యా. రేవు దగ్గర కెళ్ళాలి'' అన్నా రాయన కారు తలుపు తీసి లోపల కూర్చుంటూ


''ఏ రేవుకండీ ?'' అడిగాడు రాధాకృష్ణ కారుని బయలుదేరదీస్తూ

''ముక్తేశ్వరం''

అమలాపురం నుంచి ముక్తేశ్వరం రేవు చేరే దాకా కారులోనైనా, బస్‌లోనైనా, ప్రయాణం చాలా హాయిగా వుంటుంది. బాటకి రెండు వైపులా కొబ్బరి తోటలు బారులు తీర్చి తలలూపుతూ వుంటాయి దారి పొడుగునా ఎన్ని అందాలో! ఎక్కడ చూచినా పచ్చగా వుంటుంది గాలి విసురు గోదావరి గాలి చల్లగా, మొహానికి తగులుతూ వుంటుంది అడుగడుగునా ఎంతో అందం కని పిస్తుంది. ఈ ప్రకృతి ఇచ్చే ఆహ్లాదం చూస్తుంటే ఆ పాట, సినిమాలోది జ్ఞాపకానికి వస్తోందతనికి

''అడుగడుగున బంగారం
ఆకుపచ్చని సింగారం''

ఎంత చక్కగా అన్నాడా కవి! నూటికి నూర



పాళ్యా కోనసీమ అటువంటి అందాల్లో చేరినదే! ఆ ప్రకృతి కాంత వయ్యారాలు, సింగారాలు చూస్తుంటే అమృతం ఆరగించి నట్లవుతుంది, రాధాకృష్ణకి ఎప్పటికప్పుడు.

గోదావరి మీద పడవ ప్రయాణం మాత్రం? ఎంత బావుంటుందని ? తల్చుకుని తల్చుకుని మురిసి పోయాడు రాధాకృష్ణ. ఆలమూరు దగ్గర వంతెన వేసినా కాకినాడ నుంచి అమలాపురం, అమలాపురం నుంచి కాకినాడ, పడవ మీద వెళ్ళడమే అతని కిష్టం. పడవమీద గోదావరి దాటుతుంటే మనం ఎక్కిన గట్టు దూరమైన కొద్దీ, చేరబోయే తీరం చేరువవుతూ వుంటే ఎంత తమాషాగానో వుంటుంది. అతని ఆలోచనల్లోనే కారు రేవు చేరింది. కారు ఆగగానే శివరాం కిందకి దిగాడు. ముక్తేశ్వరం దగ్గర కొన్ని దుకాణాలు వున్నాయి. సోడా కొట్టిన శబ్దాలు, పళ్ళమ్మేవాళ్ళ కేకలు, పల్లెవాళ్ళ సంభాషణలు, బస్‌ల రొద, ఒకటే కోలాహలంగా వుంది.

''టిక్కట్టు కొయ్యమంటారేటి బాబు ?'' అని ఒక కూలీ శివరాంని అడిగాడు.

''వద్దు, వద్దు'' అని తల వూగించాడు.

''హల్లో ! నాన్నా !'' అంటూ ఒక ఇరవై ఏళ్ళ చిన్నది ఒడ్డునుంచి నడుస్తూ, నడకేమిటి పరుగుతో వస్తూంది

''ఏమ్మా ? వాడేడీ'' అన్నాడాయన కూతురి తల మీద చెయ్యివేసి దూరంగా చూస్తూ.

''వస్తున్నాడు నాన్నా. సామాన్లు పట్టించుకు వస్తున్నాడు డ్రయివర్‌ని పెట్టుకున్నారని రాసింది, అమ్మ ఇతనేనా ?'' అంది

శివరాం కూతురి మాట వినిపించుకోకుండా ''ఏడమ్మా, అన్నయ్య ఇంకా రాడేం ?'' అన్నాడు.

''వస్తాడు నాన్నా ! పోనీ సగం సామాను నువ్వు తేవోయ్'' అంది రాధాకృష్ణ నుద్దేశించి

''అతనెందుకులే అమ్మా ! అన్నయ్య వచ్చేస్తాడులే''

''భలేవాడివి నాన్నా ! అందర్నీ నెత్తి నెక్కించుకుంటావు డ్రయివర్ కదా సామాన్లు తెస్తేనేం ? నీదంతా చోద్యం'' అంది.

''ఇప్పటి కాలం డ్రయివర్‌లు సామాన్లు

మమతల వంతెన

మోస్తారటమ్మా ?'' అన్నాడు శివరాం, రాధాకృష్ణను చూసి కళ్ళు చికిలించి నవ్వుతూ. మొహం మరోవైపు తిప్పుకుని నవ్వేశాడు రాధాకృష్ణకూడా.

''అవున్లే నాన్నా ! వీళ్ళకంతా యూనియన్లు, సమ్మెలు, అంతా గొడవ... సరేలే... అడుగో అన్నయ్య'' ఇరుకు పంట్లాం వేసుకుని, రంగు రంగుల షర్ట్ వేసుకుని, నల్ల కళ్ళద్దాలు పెట్టుకుని, తలమీద టోపీతో హుషారుగా ఈల వేసుకుంటూ, కూలీచేత సామాన్లు మోయించుకు వస్తున్నాడో కుర్రాడు.

''నాన్నా ! ఇప్పుడు మీ ఆరోగ్యం ఎలావుంది? బాగానే వున్నట్లుందే ? ... ఏమంటారు ?'' అన్నాడా కుర్రాడు దగ్గరకొచ్చి.

''బాగానేవుందిరా ! తమరి చదువు ఎలా సాగుతోంది ?'' అడిగాడు శివరాం.

''పాసయిపోతాంలే నాన్నా !''

''ఇతను రాధాకృష్ణ'' అంటూ అతన్ని లతకి, రఘుకీ పరిచయం చేశాడు

''చూడు కృష్ణా ఇది మా అమ్మాయి లత, మెడిసిన్ చదువుతోంది ... వీడు సుపుత్రుడు రఘు ఇంజనీరింగ్ చదువుతున్నాడు ''

రాధాకృష్ణ బి. ఇ. అని వినగానే ఉలికిపడ్డారు ఇద్దరూ.

''నాకూఅంతేనాన్నా! పాసయినా ఉద్యోగంరాదు.''

''అందుక, ఎన్నేళ్లయినా ఫెయిలవుతూనే వుంటావా ?'' శివరాం అడిగాడు

అందరూ నవ్వారు

''అదే మంచిది నాన్నా, కాలేజీ జీవితం ఇంకొన్నాళ్ళ ఆనందించవచ్చు' అన్నాడు రఘు

8

''ఏమిటండీ ! ఎవరో రాజీట మీరు చదువు చెప్తానన్నారట వచ్చింది'' గదిలోకి వచ్చి — పడక కుర్చీలో కూర్చుని పేపరు చదువుకుంటున్న రాధాకృష్ణతో చెప్పింది శారద

''అవునవును .. చదువు చెప్తానని నేనే అన్నాను ఆ అమ్మాయితో. శివరాం గారింట్లో పని చేస్తోంది. చదువు చెప్పమని అడిగింది పాపం ! శారదా ! నువ్వు చెప్పగలవా !''

''పనిపిల్లకి చదువా ?'' విసుక్కుంటూ అడిగింది శారద.

''ఏం ? పనిపిల్లలు చదువుకోకూడదా?''రాధాకృష్ణ వేసినప్రశ్నలోని తీవ్రతకి శారద కలవరపడింది.

''అహా . . అదికాదు'' సర్దుకోబోయింది.

అతనికి అర్థమయింది.

''సరేలే, శారదా ! నేనే చెబుతాను.''

* * *

నెల తిరిగేసరికి రాజీకి అ ఆలు, కఖ...లు వచ్చేశాయి. తెలివైన పిల్ల. బాగా నేర్చుకుంటోంది. ఆ అమ్మాయిలో చదువుకోవాలన్న పట్టుదలకి రాధాకృష్ణ అబ్బురపడ్డాడు పట్టుదలతో పాటు ఉత్సాహం, కుతూహలం కూడా వున్నాయి రాజీలో

* * *

''బాబుగారూ ! మీకు డబ్బివ్వలేకపోతున్నా గానీ, ఈ లాటరీ టిక్కట్టు మీ దగ్గరుంచుకోండి'' అంది రాజీ ఓనాడు

''అదేమిటీ ! నాకెందుకూ ? జీతం యిస్తున్నావా ?''

''బాబూ ! ఈ రూపాయి, మీరు చదువు చెప్పిన దానికి, జీతమవుతుందా ?''

రాజీకి ఈమధ్య మాటలు సరిగానే వస్తున్నాయి యాస కాస్త తగ్గింది చదువు మొదలు పెట్టి ఆరు నెలలయింది కదా !

''కాదులే రాజీ ! ఇంతకీ నాకు లక్షరూపాయలు వస్తే, ఒకవేళ వస్తే, నీ భాగానికి ఎంతిమ్మంటావు ? చెప్పమరి'' చమత్కరించాడు రాధాకృష్ణ

''పొండి బాబూ'' అంటూ సిగ్గుపడింది రాజీ

ఇద్దరూ నవ్వుకున్నారు.

వాళ్లిద్దరూ అలా నవ్వుతుండగా శారద గదిలోకి వచ్చింది

''ఏమిటీ అంత విరగబాటు ?'' విసురుగా అంది వస్తూనే.

రాజీ రక్కుమని నవ్వాపేసింది రాధాకృష్ణ మాత్రం ఇంకా నవ్వుతూనే

''చూడు శారదా ! రాజీ నాకు గురుదక్షిణ ఇచ్చేసింది'' అన్నాడు.


''ఎంతేమిటి ?''

''ఇదిగో లక్షరూపాయలు'' లాటరీ టిక్కట్టు చూపించాడు

''లక్షా'' అంటూ ఆశ్చర్యపడి ''ఓ ! లాటరీ టిక్కట్టా ?'' అని పగలబడి నవ్వింది.

నల్లగా వున్న రాజీ మొహంలో రంగులు మారినా తెలీలేదు.

ఆ రంగులో వున్న వుపయోగమే అది తెల్లగా పాలిపోయినా తెలీదు, ఎర్రగా కందిపోయినా తెలీదు అనుకున్నాడు రాధాకృష్ణ. కానీ ఆమె మొహంలో కనిపించిన ముకవళికలు అతనికి ఎన్నో ఎన్నో చెప్పాయి. రాధాకృష్ణ బాధపడ్డాడు రాజీ మనసు నొప్పించినందుకు. (ఇంకా వుంది)



పరాజిత

"ఉత్తర"

అమ్మాయిల నవ్వులతో అబ్బాయిల అల్లరితో ప్రతిధ్వనించి పోతోంది అడివి. కొమ్మలకు ఫ్లాస్కులూ, ఎయిర్ బాగ్‌లూ వేలాడుతున్నాయి. బోటనీ టూర్‌కు అక్కడికి వచ్చిన విద్యార్థి బృందం, పువ్వులనూ మొక్కలనూ సేకరించడం పూర్తయిన తర్వాత తీరిగ్గా ఆ మధ్యాహ్నాన్ని ఎంజాయ్ చేస్తున్నారు.

చెట్టుబోదెకు చేరబడి గిటార్ వాయిస్తున్నాడు చెంపలవరకు జుట్టు పెంచుకున్న ఒక యువకుడు. చుట్టూ కూర్చుని అర్ధనిమీలిత నేత్రాలతో ఆ గానాన్ని ఆస్వాదిస్తున్నారు నల్గురైదుగురు. మరో మూల జడివానలా జాజ్ సంగీతాన్ని వినిపిస్తున్న రికార్డ్ ప్లేయర్‌కు అనుగుణంగా యిద్దరు అడుగులు వేస్తుంటే చప్పట్లుచరుస్తూ వారిని ఉత్తేజపరుస్తున్నారు పదిమంది. పోగుచేసిన అడివి పూలను కబుర్లు – చెప్పుకుంటూ మాల కడుతున్నారు యిద్దరమ్మాయిలు ఒకవారగా. అక్కడి కొండలనూ చెట్లనూ ఫొటోలు తీసేందుకు సరైన యాంగిల్స్ దొరక్క అవస్థపడుతున్నారు కొందరు. భయంతో, సవ్వడి చేయకుండా ఆకులమాటున సర్దుకున్నాయి పిట్టలు. ఎప్పుడూ నిశ్శబ్దంగా వుండే అడివికి హఠాత్‌గా వందనోళ్లు వచ్చినట్లు కలకలంగా ఉంది.

ఈ సంరంభంతో తనకేమీ సంబంధం లేనట్లు దూరంగా చెట్టునీడలో కూర్చుని సీరియస్‌గా ఏదో రాసుకుంటున్నాడు శశాంక. మధ్య మధ్య తలెత్తి గుంపుగా కూర్చుని ట్రాన్సిస్టర్ వింటున్న ఆడపిల్లలవైపు చూస్తున్నాడు. స్నేహితులు అతన్ని భావకవి అంటారు. ఏదో ఆలోచిస్తున్నట్లుండే కళ్ళూ, నల్గురిమధ్య కూడా ఒంటరిగా వుండే అతని తీరూ అతనికా పేరు సంపాదించి పెట్టాయి. అడపాదడపా కవితలు రాస్తుండడం మరో కారణం కావచ్చు.

ట్రాన్సిస్టర్ ఆగిపోయింది. కాసేపు కలగాపులగంగా వినిపించిన అమ్మాయిల మాటలు అతను పట్టించుకోలేదు. ఇంతలో సన్నగా గాలిలో తేలివచ్చి అతని చెవులను తాకింది ఒక మృదువైన కంఠస్వరం. వెంటనే రాయటం ఆపివేసి నిటారుగా కూర్చుని శ్రద్ధగా ఆ పాటను వినసాగాడు శశాంక. కారణం ఆ పాడుతున్న అమ్మాయి అమృత.

అతను కూర్చున్న ప్రదేశం నుండి ఆమె వెనుక భాగం మాత్రమే కన్పిస్తోంది. నల్లగా, ఒత్తుగా, వీపు చివరి వరకూ వేలాడుతున్న జడ, ఎర్రని జాకెట్‌కూ, చీర అంచుకూ మధ్య మెరుస్తున్న సన్నని నడుము ఒక్క క్షణంబాటు రెప్ప వేయకుండా చూసి తిరిగి రాసుకోవడంలో మునిగిపోయాడు.

ఎన్ని నిమిషాలు దొర్లిపోయాయో ? అతను మళ్లీ తల యెత్తి చూసేసరికి ఆమె అక్కడ లేదు. ఆదుర్దాగా నాలుగు వైపులా వెతికాయి అతని కళ్ళు. దూరంగా చెట్ల చాటునుండి ఎర్రని చీరకొంగు రెపరెప లాడుతూ కనబడింది.

రికార్డ్ ప్లేయర్ మోగుతూనే ఉంది. అక్కడ గుంపు ఎక్కువైంది. గిటార్ కుర్రాడు సుషుప్తిలోకి జారిపోయాడేమో ! చుట్టూ ఉన్నవారు జారుకొన్నారు. అందరూ ఎవరి గొడవలో వారు ఉన్నారు. మెల్లగా రాతిపైనుండి దిగి లాల్చీ దులుపుకుని నిదానంగా నడక సాగించాడు శశాంక.

"ఏం చేస్తున్నా విక్కడ, ఒంటరిగా ?"

ఉలిక్కిపడి వెనక్కు తిరిగి చూసింది అమృత.

"అటుచూడు.." ఆమె తర్జని చూపిన వైపు ఒక మనోజ్వల దృశ్యం.

దూరంగా కొండల మధ్యనుండి మెలికలు తిరిగి పారుతున్న సెలయేరు. నీలి ఆకాశమే కరిగి ప్రవహిస్తున్నట్లుగా ఉంది.

"అద్భుతం మాతా ! ఎంతసేపయినా ఇలాగే చూస్తూండ బుద్ధి వేస్తోంది."

"ఆ అల్లరీ, హోరూ విసుగుపుట్టి ఇలా వచ్చేశాను.."

గాలికి అల్లల్లాడుతున్న ముంగురులను వెనక్కి నెట్టుకుంటూ అంది అమృత.

"నీచేతిలోఏమిటి? ఏదోరాస్తున్నావల్లే ఉందే?"

"ఓ. యిదా ?" నవ్వేస్తూ చేతిలోని కాగితం వంక చూశాడు.

"ఒక గేయం రాస్తున్నాను ."

"వినవచ్చా ?" మామూలుగా అడిగింది.

'నీకు కాకుంటే ఎవరికి వినిపిస్తాను ?' అని మనసులో అనుకుని పైకి మాత్రం "అవశ్యం" దగ్గర్లోనే ఉన్న రాతిమీద ఆసీనుడయాడు. నాల్గు పంక్తులు చదివి, "ఎలా ఉంది ?" అని అడిగాడు.

"బాగుంది ... ఎవరో అమ్మాయిని గురించి రాసినట్లున్నావు ?"

"అవును. ఊహాసుందరి" తొణక్కుండా జవాబిచ్చాడు

"అలాగే అనుకున్నానులే. లేకుంటే అంత అందమైన వాళ్లుంటారా అని..."

శశాంక వెంటనే జవాబివ్వలేదు.

"అందం అనేది చూసేవారినిబట్టి ఉంటుంది. మాతా ! తావలచింది రంభ అనే లోకోక్తి వినలేదూ ?"

"అయితే మాత్రం ? చంద్రకాంతిలాంటి ఛాయా, నల్లని చీకటిలాంటి కనురెప్పలు, సంధ్యా కాంతి అద్దిన చెక్కిళ్ళూ . . ఇవన్నీ వుంటాయా ఎక్కడైనా ?" ఒకసారి భుజాలు ఎగరేసి సర్దుకుంటూ, "ఏమో బాబూ ! నాకివన్నీ అర్థంకావు. కవిత్వం అంటే సహజత్వానికి దగ్గరలో వుండాలి..." అంది.

"అంటే ... ఎలా ?" కుతూహలంగా ఆమె కళ్లలోకి చూస్తూ అడిగాడు.

"అంటే..." అని ఆలోచించి "అంటే... అమ్మాయి అన్న తర్వాత పొట్టిముక్కో, చింకికళ్లో, చేటచెవులో.. ఏదో ఒకటి వుండాలి..." అని కిలకిల నవ్వింది.

"నా కవిత్వాన్ని ఆటలు పట్టిస్తున్నావుకదూ ! నీలో ఇంకా చిన్నప్పటి అల్లరి పోలేదు మాతా..." సుతారంగా ఆమె నెత్తిమీద ఒక మొట్టికాయ వేశాడు.

ఇద్దరూ చిన్నతనంనాటి జ్ఞాపకాలలో మునిగిపోయారు.

తినటం, తిరగటం, ఆడుకోవటం తప్ప వేరే ధ్యాస లేని రోజుల్లో డాభా మీద కూర్చుని, దూరంగా విరిగిపడుతున్న సముద్రపు అలలను చూస్తూ చెప్పుకున్న కథలు, ఆ యిసకలో గూళ్లు కట్టుకుంటూ వేసుకున్న జగడాలు, చిట్టిచిట్టి తగాదాలు, రాజీకి రావడాలు గుర్తుతెచ్చాడు శశాంక.

"ఆరోజులన్నీ బంగారుకలలు, మాతా ! ... అవి అలాగే నిలచిపోతే ఎంత బాగుండేది ? ." కనులు మూసుకుని మెల్లగా అన్నాడు.

"నాకు ఇప్పుడూ బాగానేవుంది. కోరుకున్నవి దొరుకుతున్నప్పుడు గతాన్ని గురించి ఆలోచించవలసిన పని ఏముంది ?"

గట్టుమీదనుండి దిగి, చేతులు దులుపుకుని నడక సాగించింది అమృత.

"నిజం అమృతా ! నేను కోరుకునే నీ సాన్నిహిత్యాన్ని కోల్పోయాను కనుకే గతంలోకి పరిగెడుతున్నాను నేను. మనమధ్య అడ్డుగోడ లేపిన ఈ వయసూ...అంతస్థూ...తెలియని ఆ రోజులే నాకు ప్రియతమమైనవి..."

ఆమె వెనకే అడుగులు వేశాడు భారంగా

* * *

ప్రియమైన అమృతా,

నేను కవి నంటారు అందరూ. కనబడని అందా లెన్నో ఊహించి రాసిన నాకు ఒక చిన్న విషయం చెప్పేందుకు మాటలు దొరకడంలేదు. నా మనసులో మాట నీతో చెప్పేందుకు ఇన్నాళ్లు ఆలస్యం చేశానెందుకో ?

నేను నిన్ను ప్రేమించాను... ప్రేమిస్తున్నాను. నువ్వేమాత్రం గమనించినా ఈ విషయం నేను చెప్పనవసరం లేకుండానే గ్రహించి ఉండేదానివి.

జీవితం నీకు అన్ని సదుపాయాలనూ అందించింది. ఏ విషయాన్నీ సీరియస్‌గా ఆలోచించే అలవాటు నీకు లేదు. సరదాగా మామూలుగా తిరిగే

నీ చుట్టూ నా ఊహలు అల్లుకున్నాను నా ఊహా సుందరివి, ఇన్స్పిరేషన్‌వి నువ్వే

వివాహం చేసుకుని వేరొకరి యింటికి వెళ్ళిపోయావు నీకీ మాటలు అనవసరంగా అన్పించవచ్చు కాని నా మనసులోని భావనలు నీకు తెలియటం నా కెంతో అవసరం ఎందుకంటే అవి నిన్ను గురించినవి, నీ చుట్టూ అల్లుకున్నవి కనుక నీకు తెలియనప్పుడు వాటికి ప్రయోజనమే లేదు

నువ్వు నా కందుతావనే ఆశ లేదు నీ దిన చర్యలో ఒక నిముషమైనా నన్ను గురించిన ఆలోచనలకు కేటాయిస్తావని అనుకోను కాని నా మనసు నిండా, తలపులనిండా నువ్వే నిండి ఉన్నావు నీకు తెలియనివ్వకుండా నిన్ను గురించిన ఆలోచనలు నాలో ఉంచుకోవటం నేరమనిపించింది అయినా వాటిని

పరాజిత

నీకు తెలియచేసినంత మాత్రాన తప్పు లేదనుకుంటాను

జీవితాంతమూ నీ ఊహలు నాలో ఇలాగే మిగిలిపోతాయి ఆ ఊహల్లోనే నా సర్వస్వం ఇమిడి ఉంది

ఇట్లు,
మనసా నీ
శశాంక

సోఫామీద ఒత్తిగిలి మరోసారి చదువుకుంది అమృత ఉత్తరం మడిచి ఒక క్షణంపాటు ఆలోచనలో మునిగిపోయింది సన్నగా చామన–ఛాయలో ఉండే శశాంక రూపం మసకగా మెదిలింది మనో పథంలో అంతకు మించిన వివరాలేవీ గుర్తు రాలేదు అతని రూపు రేఖాదులూ, మాటలూ మరింత స్పష్టంగా గుర్తు తెచ్చుకోవాలని ప్రయత్నించి విఫలురాలైంది ఉత్తరాన్ని అప్రయత్నంగా బీరువా తెరచి సొరుగులో పడేసింది


'జీవితాంతమూ నిన్ను గురించిన ఊహలు నాలో మిగిలిపోతాయి...' అంటే పెళ్ళి చేసుకోడా ? కాసేపు ఆ విషయం ఆలోచించబోయి మానేసింది తన కనవసరం అన్నట్లు

ఆకాశంనిండా మబ్బులు అలుముకున్నాయి

'వాన వచ్చేలా వుంది ఒంటరిగా యింట్లో కూర్చోవాలంటే విసుగు వాసవ ఇంకా రాలేదేమిటో ?'

ఏనుగుల గుంపుగా తరలివస్తున్న బూడిద రంగు మబ్బులను చూస్తూ నిట్టూర్చింది అమృత.

పెళ్ళయి యింకా రెండునెలలైనా కాలేదు కొత్తదనపు మోజు, ఉత్సాహం ఏమీలేవు తనలో తెల్లగా, కొద్దిగా లావుగావుండే వాసవ పెద్దవాడిలా అనిపిస్తాడు అతడొక బాధ్యత గల ఆఫీసర్ కావచ్చు కాని బాధ్యత గల భర్తమాత్రం కాదు కంపెనీ పను



లన్నీ తనమీదే వున్నట్లు రోజూ పొద్దుపోయి ఇంటికి రావటం, రొటీన్‌గా ఏదో సంజాయిషీ యిచ్చుకోవటం ... విసుగెత్తిపోతోంది అమృతకు ఆరోజు నిలదీసి అడగాలని నిశ్చయించుకుంది

అసహనంగా పచార్లు చేస్తున్న అమృత ఫోను మోగడంతో వెళ్ళి అందుకుంది

"డార్లింగ్ ! మిస్టర్ ఇరానీ ఇంట్లో డిన్నర్ ఉంది నాకోసం చూడక భోంచేసి పడుకో ! గుడ్‌నైట్.. "

రోషమూ, దుఃఖమూ కలిసి ఒకేసారి తోసుకొచ్చాయి అమృతలో.

'ఇంకానయం ఫోను చేయాలనైనా తట్టింది' అనుకొంది కసిగా.

మొట్టమొదటిసారిగా అమృత కళ్లలో నీళ్ళు చిమ్మాయి.

వాసవ నిర్లక్ష్యానికి తానెందుకింతగా బాధపడుతోంది ? అతన్ని ప్రేమిస్తోందా ? ప్రేమ అంటే సిల్లీ అనుకునే తను వాసవను ప్రేమించటమా ? ఉహూఁ... కాదు భార్యగా తనకొక విలువ నివ్వలేదే అని బాధపడుతోందంతే. ఎలాగైనాసరే తమిద్ద

రకూ మధ్యనున్న మంచుతెర ఏదో విచ్చుకునేలా చేయాలి.

* * *

అతిథులతో హాలు కళకళ లాడుతూంది. గాజు గుత్తులలోని దీపపు కాంతులు విస్కీ గ్లాసులమీద, వాటిలోని ఎర్రని ద్రవంమీద పడి చెదిరిపోతున్నాయి. ఇంచుమించు మగవాళ్లందరూ సూట్‌లు ధరించి వున్నారు ఆడవాళ్ల అలంకరణ విపరీతంగా వుంది. ఎత్తుగా చుట్టిన సిగలూ, రంగులు చిమ్ముతున్న ఆర్టిఫిషియల్ రాళ్ల నగలూ, వత్తుగా రంగు దిద్దిన పెదవులూ, కళ్లూ అంతా కృత్రిమంగా వెగటుగా అన్పించినా, బలవంతాన నిగ్రహించుకుని [illegible]జీ మర్యాదను పాటిస్తూ ఆతిథ్యం నిర్వ[illegible]ంది అమృత

పార్టీకి ఇరానీ దంపతులు వచ్చినప్పటినుండి ఆమెలో అలజడి ఎక్కువైంది సన్నగా బలహీనంగా, భార్యా విధేయుడిలా కన్పించే మిస్టర్ ఇరానీ ప్రక్కన లావుగా తెల్లని పిండిముద్దలా కనబడుతోంది మిసెస్ ఇరానీ ముదురురంగు ఫారిన్ నైలక్స్‌మీద వెండి జరీ చేసిన చీర వంటికి చుట్టబెట్టినట్లుగా వుంది

'వెకిలి వేషాలంకరణతో పరాయి మగవాళ్లని తనచుట్టూ తిప్పుకునే ఈ మనిషి సభ్యప్రపంచంలో వ్యక్తి పైగా సంఘంలో ఉన్నతవర్గానికి చెందినది కూడాను ఏం బుద్ధులో! మతిపోయినట్లు వెంట బడే ఈ మగవాళ్లని అనుకోవాలి ఛీ ఛీ .'

మిసెస్ ఇరానీ వచ్చినప్పటినుండి ప్రత్యేకమైన శ్రద్ధను చూపిస్తూ ఆమెవెంటే తిరుగుతున్న భర్తను చూసి చీదరించుకుంది అమృత

తన భర్త వేసిన జోక్‌కు వళ్లంతా కదిలి కదిలి నవ్వుతున్న ఆమెను చూస్తున్నకొద్దీ జుగుప్స, అసహనం ఎక్కువైపోసాగాయి అమృతలో

క్రిందటిరోజు సాయంత్రం జరిగిన సంఘటన మనసులో మెదిలి ఆమె కోపాన్ని మరింత ఎక్కువ చేసింది

వంటరిగా యింట్లో ఏమీ తోచక కారు తీసుకుని బజారుకు బయలుదేరింది విండో షాపింగ్ చేస్తూ మెల్లగా వెళుతున్న తనకు ముందుకు దూసుకుపోయిన కారులో మిసెస్ ఇరానీ ప్రక్కన తన భర్త కనిపించగానే షాక్ తగిలినట్లయింది స్పీడు హెచ్చించి జాగ్రత్తగా ఆ కారును వెంబడించింది

సేట్ హీరాలాల్ షాపుముందుఆగిన కారులోనుండి దిగి, ఇద్దరూ లోనికి వెళ్లారు అరగంట తర్వాత నవ్వుకుంటూ బయటికి వచ్చిన వారిని చూడలేక అవమానంతో రోషంతో వెనక్కుతిరిగి వచ్చేసింది

రాత్రి భర్త నిద్రిస్తున్నప్పుడు చప్పుడుకాకుండా అతని డ్రాయరు తెరచి చెక్‌బుక్ చూసింది తన అంచనా నిజమే అని నిరూపించింది సేట్ హీరాలాల్ పేర ఇచ్చిన అయిదువేల రూపాయల చెక్

డిన్నర్ పేరిట తన భర్త తరచూ మిస్టర్ ఇరానీ ఇంటికి ఎందుకు వెళుతుంటాడో పూర్తిగా అర్థమయింది కళ్లముందు తెరలేవో విచ్చుకున్నట్లూ, తానేదో అగాధంలోకి జారిపోతున్నట్లూ ఫీలయింది ఒక్కక్షణం ఏం చేయాలో తోచని అగమ్యం . మరుక్షణమే ఆపుకోలేని దుఃఖం. మనసారా ఏడ్చేసింది దుఃఖమంతా కొట్టుకుపోయాక స్థిమితంగా ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చింది

'ఎలాగైనా వాసవను తనవైపు త్రిప్పుకోవాలి. మన మనసును చంపుకునైనాసరే అతని మనసును కరిగించాలి!'

"డియర్ ? ఈ రోజు పాల్ వస్తున్నాడు చిన్న పార్టీ లాంటిది ఇవ్వాలి మనం సాయంత్రం ఆ ఎరేంజిమెంట్స్ అన్నీ చూసుకుంటావుగా ?" అని ఉదయం భర్త అడిగినపుడు నిశ్చలంగా "అలాగే" అంది రాబోయే అతిథులలో ఇరానీలు ఉంటారని తెలుసు. 'చూడాలి తనెంతవరకు నటించగలదో ?'

"మిసెస్ వాసవ! ఊహాలోకాల్లో ఉన్నారు!"

ఉలిక్కిపడి చూసింది అమృత మిసెస్ ఇరానీ నవ్వుతోంది పళ్లన్నీ బయటపెట్టి అతిథులందరూ వెళ్లిపోయినట్లున్నారు, హాలు ఖాళీగా ఉంది.

"మేమూ వెళ్లివస్తాం ఇక ఈ రాత్రి చాలా బాగా గడిచింది" అని వాసవ వైపు తిరిగి ఒక కన్ను మూసి నవ్వి "చాలా థాంక్స్ మరి, గుడ్ నైట్" అని బయలుదేరింది

మిస్టర్ ఇరానీ కూడా థాంక్స్ చెప్పి ఆమెననుసరించాడు

వారిని కారు వరకూ సాగనంపటానికి వెళ్లిన వాసవను చూస్తుంటే అప్రయత్నంగానే చిన్నవయ్యాయి అమృత కళ్లు అసహ్యంతో విస విస నడుస్తూ మేడపైకి వెళ్లిపోయింది

"డార్లింగ్! ఏమిటలా చూస్తున్నావ్ ?"

కిటికీలో నుండి దట్టంగా చీకటి కమ్ముకున్న ఆకాశాన్నీ అక్కడక్కడా వెలుగుతున్న తారలనూ చూస్తున్న అమృత వెనక్కు తిరిగింది

సన్నని విస్కీ వాసన, సెంటు వాసన కలిసి వెగటు కలిగిస్తుంటే కంపరంగా చూసింది వాసవ వైపు

"చాలా అలిసిపోయి నట్లున్నావు నిద్రపోయి ఉంటావనుకున్నాను" దగ్గరగా వచ్చి బుజంపై చేయి వేశాడు ముఖం తిప్పుకుంది అమృత.

"కమాన్ మై ప్రెటీ"

నడుంచుట్టూ చేయివేసి నడిపించబోయాడు

అమృతలోని అంతరంగం ఎదురుతిరిగింది.

'తానేమీ మరబొమ్మ కాదు, యాంత్రికంగా అతడు చెప్పినట్లు చేయటానికి అతనికి బానిసా కాదు పడిఉండటానికి..'

విసురుగా విదిలించి కొట్టింది తనను చుట్టుకుంటున్న చేతిని.

ఒక్క క్షణం ఏమీ అర్థం కానట్లు చూశాడు వాసవ చిన్న గొంతుతో "కోప మొచ్చిందా, డియర్ ?" అని అడిగాడు నిశితంగా చూస్తూ.

అమృత పలుకలేదు

"ఆల్‌రైట్ నీ కోపం తగ్గాకే రా." నిర్లక్ష్యంగా వెళ్లిపోయాడు బెడ్ వద్దకు

"మిమ్మల్ని కొన్ని ప్రశ్నలు అడగాలి నేను" అతనివెంటే నడుస్తూ అంది

ఒక లాయరుగారు ఆఫీసు గదిలో కూర్చుని ఉండగా కొత్త మనిషి లోపలికి రావటం చూసి కాబోయే ఖాతాదారు కావుననుకుని టెలిఫోను ఎత్తి, "క్షమించండి! నేను వెయ్యి రూపాయలకి తక్కువ ఫీజు పుచ్చుకోలేను." అని పెట్టేశాడు.

లోపలికి వచ్చిన మనిషి వయిపు తిరిగి, "నాతో పనేమయినా ఉందా ?" అని అడిగాడు

"మీతోకాదు మీ టెలిఫోనుతో! దానిని బాగు చెయ్యటానికి వచ్చాను" అని కొ మ జవాబు చెప్పాడు.

"అడిగి తీరాలంటే అడుగు"

"మిసెస్ ఇరానీతో మీకేమిటి సంబంధం ?"

"అది నీ కనవసరం" రాయిలాగా బిగుసుకుపోయింది వాసవ ముఖం

"భర్త ఒక ఆడదానికి అయిదువేలు ఖరీదు చేసే రవ్వలనగలు కొనిపెడుతుంటే కారణం తెలుసుకోవలసిన అవసరం భార్యకు లేదూ ?"

మంచం అంచుపై కూర్చుని, అతని ముఖంలోని భావాలు చదవటానికి ప్రయత్నించింది

"ఓ...చాలానే తెలుసుకున్నావు" వెటకారంగా అన్నాడు వాసవ "నామీద నిఘా వేశావన్నమాట భార్యా ధర్మం చాల చక్కగా నిర్వర్తిస్తున్నావు"

"నా ప్రశ్నకు సమాధానం అదికాదు"

"చూడు డియర్," పడుకున్నవాడల్లా లేచి మోచేతిపై ఆనుకుని కూర్చున్నాడు "నేనెవరికి ఏం కొనిస్తానో నీకు పూర్తిగా అనవసరం నీకేమైనా కావాలంటే అడుగు కొనుక్కో అంతే నీ హద్దులు దాటి నాకు చీకాకు తెప్పించకు"

హద్దులుదాటి . కొరడా దెబ్బలాగ తగిలింది అమృతకు

"నేను కూడా నా యిష్టమొచ్చినవారితో తిరిగితే"

"తిరుగు నాకేం అభ్యంతరంలేదు" దుప్పటిలోకి దూరిపోయాడు

"అభ్యంతరంలేదూ ?" నిప్పులు చిమ్ముతున్నాయి అమృత కళ్లు.

"అవును మీకు అభ్యంతరం వుండదు. కాని నాకు ఇంగితం వుంది భర్తపట్ల ధర్మంతప్పి నడవటం నాచేతకాదు."

చివాలున దుప్పటి తన్నేసి లేచి కూర్చున్నాడు వాసవ

"ఓ.. వెరీగుడ్" తల పంకిస్తూ వెటకారంగా "మోడర్న్ సీతవా, సావిత్రివా ?"

"చూడండి . ఈ ఇంట్లో నాకూ సగం అధికారం ఉంది" అతని మాటలను వినిపించుకోనట్లే చెప్పుకుపోయింది అమృత ఇటువంటి వ్యవహారాలు హర్షించను నేను, ఇకనుండీ మిసెస్ ఇరానీ కాని మరే ఆడది కాని మిమ్మల్ని కలుసుకోకూడదు..."

"ఆంక్షలు పెడుతున్నావా ?"

[28 వ పేజీ చూడండి]



''గుండెలుతీసిన మొనగాడు'' వర్ణ చిత్రంలో కాంతారావు, జ్యోతిలక్ష్మి

క్యారెక్టర్ నటిగా హాస్యనటి

ఆంధ్రుల అభిమాన హాస్యనటుడు రాజబాబుకు ఈడూ—జోడుగా చిత్రాలలో నటించే రమాప్రభను క్యారెక్టర్ నటిగా తీర్చిదిద్దే బాధ్యతను కొందరు దర్శకులు స్వీకరించారు ఆమె నటిస్తున్న కొన్ని పాత్రలను పాఠకులకు ఉదహరిస్తాము మీరే నిర్ణ యించండి ఆమె ఏ తెగకు చెందినదని ?

పిచ్చిపిల్ల !

అభం శుభం ఎరుగని పిచ్చిపిల్లగా, చీకటంటే నలుపని తెలియని అమాయకపు అమ్మాయిగా రమాప్రభ చేత, ఒక క్లిష్టమైన వేషాన్ని వేయిస్తున్నారు కాశీనాధుని విశ్వనాథ్ ఈ పాత్ర ''ఓ సీత కథ'' చిత్రంలో కనిపిస్తుంది

గుడ్డిపిల్ల !

లక్ష్మీ చిత్ర నిర్మిస్తున్న చిత్రంలో రమాప్రభ చేత గుడ్డిపిల్ల పాత్రను వేయిస్తున్నారు, కె ఎస్ ప్రకాశరావు

నత్తిపిల్ల !

''రాధమ్మ పెళ్లి'' చిత్రంలో రమాప్రభ చేత నత్తిపిల్ల పాత్రను వేయిస్తున్నారు, దాసరి నారాయణరావు

తిరపతి

ప్రసాద్ యింటర్నేషనల్ తొలి ప్రయత్నం యిది ప్రధాన పాత్రను రాజబాబు పోషించే ఈ చిత్రానికి దాసరి నారాయణరావు దర్శకుడు చిత్రాను కరణ + సంభాషణా రచనకూడా దాసరివే ఈ చిత్రాన్ని వీరమాచనేని ప్రసాద్ నిర్మిస్తున్నారు

''సమాజంలో అమాయకుడిగా పుట్టడం నేరమా ? అన్నెం, పున్నెం ఎరుగని మనుష్యులకు ఈ సంఘంలో నీడ దొరకదా ? నిజానికి, నీతికి కట్టుపడే వ్యక్తులకు ఈ దేశంలో విలువలేదా ? ఇవే పాపమయితే, అలాంటి అమాయకజీవులు బ్రతికే దెలా ?'' అనెడి అంశంపై 'తిరపతి' కథ వ్రాయ బడింది ఈ చిత్రానికి చక్రవర్తి సంగీతాన్ని, అంకిరెడ్డి కూర్పును, కుదరవల్లి కళను నిర్వ హిస్తారు ముఖ్యభూమికలను రాజబాబుతోబాటు సత్యనారాయణ, రావుగోపాలరావు, రమాప్రభ ధరి స్తారు తెలుగుతెర హాస్య నటువర్గం ఈ చిత్రంలో కనిపిస్తారు

మే ఒకటినుండి 'తిరపతి' షూటింగు ఆరం భమై, జూన్ 30 నాటికి పూర్తవుతుంది మహ త్తరమైన సందేశాన్ని అందించే చిత్రం 'తిరపతి'

ముగ్గురు అమ్మాయిలు

నవభారత్ ఆర్ట్ ఫిలింస్ నిర్మించిన ''ముగ్గురు అమ్మాయిలు'' చిత్రం పూర్తయింది సంఘంలోని కుళ్లును, మనుష్యులలోని మలినాన్ని నిర్మూలించ డానికి ప్రతిన బూనిన ముగ్గురు స్నేహితురాండ్రకు సంబంధించిన కథ యిది ముగ్గురు అమ్మాయిలు చిత్రానికి ప్రత్యగాత్మ ప్రత్యేక శోభను తెచ్చారు కథలో నూతనత్వం వున్న యీ చిత్రానికి కథనంలో

చాకచక్యం వుంటేనే, చిత్రం యింపుగా, సొంపుగా వస్తుంది కథనంలో ప్రత్యగాత్మ చూపించిన ప్రజ్ఞ, చిత్రీకరణలో ఆయన చూపెట్టిన చాతుర్యం యీ చిత్రాన్ని వేగంగా నడిపించింది

విజ్ఞానం, వినోదం, విప్లవం !

ఈ మూడింటినీ ఆయుధాలుగా పరిగణించి, తమ కర్తవ్యాన్ని సాగించారు, ముగ్గురమ్మాయిలు విజ్ఞానానికి ప్రమీల, వినోదానికి భారతి, విప్లవానికి చంద్రకళ ప్రతినిధులు ఈ చిత్రంలోని ముఖ్య భూమికలను రాజబాబు, నాగభూషణం, సత్య నారాయణ, చంద్రమోహన్ ధరించారు సహాయ పాత్రలను రేలంగి, సూర్యకళ, జయసుధ పోషించారు మందు, మగువను నిత్య జీవితావసరంగా గొప్ప దుష్ట నాయకుని పాత్రను రంగారావు అనే నూతన నటుడు పోషించాడు శత్రుఘ్నసిన్హా పోకడలు అతనిలో కనిపిస్తున్నాయి నవభారత్ బుక్ హౌస్ అధినేత పి ఎస్ ప్రకాశరావు నిర్మించిన ప్రయోజనాత్మక చిత్రం ''ముగ్గురు అమ్మాయిలు''

శ్రీ లక్ష్మీ ప్రొడక్షన్స్ !

''రవుడీ రాణి, పాపం పసివాడు'' లాంటి ప్రయోగాత్మక చిత్రాలను నిర్మించి, విజయుడయిన ఏ. పూర్ణచంద్రరావు యిప్పుడు మరొక సందేశాత్మక చిత్రాన్ని ప్రారంభించారు

అమ్మ నాన్న పెళ్లి

ఆయన నిర్మిస్తున్న చిత్రం పేరు యిది చాలా గమ్మత్తుగా వుందిగదూ ఈ కథను గొల్లపూడి వ్రాశారు మాటలను సత్యానంద్ సమకూర్చారు ఈ చిత్రానికి చలపతిరావు సంగీతాన్ని, కన్నప్ప ఛాయాగ్రహణాన్ని చేపట్టారు స్క్రీన్‌ప్లే వ్రాసి, డైరెక్ట్ చేస్తున్నారు, తాతినేని రామారావు

పోస్ట్‌మన్‌గా శోభన్ !

గ్రామ తపాలా బంట్రోతుగా శోభన్‌బాబు సరికొత్త పాత్రను పోషిస్తున్నారు ఆయనకు అర్ధాంగిగా ఊర్వశి నటిస్తున్నది పల్లెటూరు రైతుగా గుమ్మడి నటిస్తున్న ఈ చిత్రం ఎక్కువ భాగం అవుట్‌డోర్‌లో చెయ్యవలసి వుంటుంది, అన్నారు నిర్మాత పూర్ణచంద్రరావు

చింతపల్లి అవుట్ డోర్

''అమ్మ నాన్న పెళ్లి'' చిత్రం షూటింగు రాజోలు తాలూకా చింతపల్లి గ్రామంలో ప్రారంభమైంది. యిదొక ఈస్ట్‌మన్ కలర్ చిత్రం లక్ష్మీ విడుదల

దొరబాబు విశేషాలు !

ఫణి మాధవి కంబైన్స్ ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిస్తున్న ''దొరబాబు'' రషస్ చూశాను ఈ చిత్రంలో నటసామ్రాట్ ఎంత గ్లామరస్‌గా వున్నారంటే, యిరవై ఏండ్ల ప్రాయంలో వున్నట్టు కనిపించారు ఎన్నోరకాల దుస్తులు ఈ చిత్రంలో ఆయనకు వేశారు ప్రతి గెటప్‌లో ఆయన అందాల రాజు అనిపించారు

విజయశ్రీ ఓడింది !

''రారా పడకింటికి'' పాటను నాగేశ్వరరావు, విజయశ్రీ అభినయించారు అక్కినేని వేసిన స్టెప్స్‌కి, విజయశ్రీ సరితూగలేకపోయింది ఈ పాటకు, ఆయన అట యిచ్చిన సపోర్టు వర్ణనాతీతం బంగారువన్నె విగ్గు ధరించడంవల్ల, అక్కినేని ఎంతో అందంగా కనిపించారు ప్రేక్షకులు ఆపేక్షించే గ్లామర్ హీరోగా నాగేశ్వరరావు ''దొర



బాబు" చిత్రంలో సాక్షాత్కరిస్తారు ఈ చిత్రాన్ని రాజేంద్రప్రసాద్, సుబ్బారావులు నిర్మిస్తున్నారు

అన్నాచెల్లెలి అనురాగం!

గ్లామర్ సైడు ఎంత అందంగా అగుపించి ఆకర్షిస్తారో, చెల్లెలికోసం ఆరాటపడే అన్నయ్యగా కరుణరసాన్ని అంతకంత అందించే పాత్ర నాగేశ్వరరావుది అక్కినేని చెల్లెలుగా చంద్రకళ, ఆయన ప్రేయసిగా మంజుల నటిస్తున్నారు ఈ చిత్రానికి గొల్లపూడి కథను, రాఘవ సంగీతాన్ని సమకూర్చారు తాతినేని రామారావు దర్శకుడు. లక్ష్మి విడుదల

చందన

శ్రీధర్ కంబైన్స్ నిర్మిస్తున్న "చందన" చిత్రం షూటింగు పూర్తయింది కథను గిరిబాబు వ్రాశారు మాటలను ఎస్ ఆర్ నంది సమకూర్చారు సంగీతాన్ని రమేష్‌నాయుడు చేపట్టారు ఛాయను బెంగుళూరు అయ్యంగారు నిర్వహించారు

ప్రయోగాత్మకం!

'చందన' చిత్రాన్ని ప్రయోగాత్మకం అనడం సమంజసం దర్శకత్వాన్ని చేపట్టిన గిరిబాబు ఆ శాఖకు కొత్తవాడే అయినా, ఆయన ఆర్జించిన అనుభవం విశిష్టమైనది అన్న భావం సెట్లో ఆయన్ను చూచిన వాళ్లకు తెలుస్తుంది హీరో పాత్రను కొత్త నటుడిచేత వేయించడం ఆయన గుండె బలానికి నిదర్శనం ఆ కొత్తనటుడి పేరు రంగనాథ్ నిండుగా వుండి, దండిగా నటించాడు

జయంతి ద్విపాత్రాభినయం

చెయ్యడం 'చందన'లోని మరొక ప్రత్యేకత గ్లామర్ గరల్‌గా, మూగపిల్లగా ఆమె నటించింది ముఖ్యభూమికలను రాజబాబు, సత్యనారాయణ, రావుగోపాలరావు, విజయభాను, మాడా ధరించారు తారకరామ పిక్చర్స్ విడుదల

జమున చిత్రాలు!

నటి జమున యిప్పటికీ పరిశ్రమలో ప్రత్యేక స్థానాన్ని పొందియున్నదంటే, దానికి కారణం ఆవిడపై ప్రేక్షకులు చూపిస్తున్న ఆదరణ, అభిమానం అని చెప్పక తప్పదు బాహ్య సౌందర్యం చెక్కు చెదరకుండా వుండడానికి కూడా ఒక కారణం వున్నది ఆమె ఆత్మ సౌందర్యమే యీనాటికీ రక్షణ యిస్తున్నది

"కళా భారతి" బిరుదు నందుకొన్న నిప్పాణి జమునను, ఆవిడ గృహంలో కలిసి అభినందించాను అప్పుడామె నటిస్తున్న చిత్రాల పట్టీని వ్రాసుకొన్నాను

గోపాలకృష్ణా ప్రొడక్షన్స్

"కథానాయకుడు" నిర్మించిన కె గోపాలకృష్ణ ప్రారంభించిన కొత్త చిత్రంలో జమున వుత్తమ గృహిణి పాత్రను పోషిస్తున్నది భర్త మాటను జవదాటని పతివ్రతురాలి పాత్ర ఆమెది ఆమె భర్తగా కృష్ణ నటిస్తున్న యీ చిత్రానికి కె హేమాంబరధరరావు దర్శకుడు

పెద్దలు మారాలి

ఈ చిత్రంలో జమున ద్విపాత్రాభినయం చేసింది కన్న కొడుకుపై మమకారం పెంచుకొని, అతిగారాబంగా పెంచి అనర్థం తెచ్చుకొన్న అభాగ్యురాలి పాత్రను పోషించింది ఇందులో కూడా ఆమెకు కృష్ణ జతగాడు డి ఎల్ నారాయణ, మాధవరావు నిర్మించిన యీ చిత్రానికి పి చంద్రశేఖరరెడ్డి దర్శకుడు

మనుషులు-మట్టిబొమ్మలు!

చిత్రాంజలి పిక్చర్స్ నిర్మించిన యీ చిత్రంలో

"సత్యానికి సంకెళ్ళు"లో కృష్ణ, వాణిశ్రీ



సహనం, త్యాగశీలత గొన్న ఉత్తమురాలిగా జమున నటించింది ఇందులో ఆమెను ప్రేమించిన వ్యక్తిగా కృష్ణ, పెండ్లి యాడిన మనిషిగా జగ్గయ్య నటించారు. ఈ చిత్రానికి బి భాస్కర్ దర్శకుడు

గాం!

శ్రీ వాణీ ఆర్ట్ కంబైన్స్ నిర్మించిన చిత్రం యిది అల్లరి చేసే చిలిపి పిల్లగా, మంచిని పెంచే మానవతా మనిషిగా జమున నటించింది సినిమా నటి శోభాదేవిగా అవతరించి, దుష్టులను సంహరించిన సాహసురాలిగా జమున నటించింది ఇందులో కూడా కృష్ణ నాయకత్వం వహించారు పి చంద్రశేఖరరెడ్డి దర్శకత్వంలో తయారైన యీ చిత్రానికి ఎన్ వి సుబ్బరాజు నిర్మాత

కృష్ణంరాజు కాంబినేషన్ !

జమున, కృష్ణంరాజు ప్రధాన పాత్రలు పోషిస్తున్న చిత్రాలు మూడు వున్నాయి. సుభాషిణీ ఆర్ట్ పిక్చర్స్, మనోరంజనీ పిక్చర్స్, శ్రీ ప్రొడక్షన్స్ చిత్రాలవి మొదటిదానికి హేమాంబరధరరావు, రెండవదానికి వీటూరి, మూడవదానికి బి ఏ సుబ్బారావు దర్శకులు

పౌరాణిక పాత్రలు !

జమున ప్రస్తుతం రెండు పురాణ కథలలో నాయిక పాత్రలను పోషిస్తున్నది ఒకటి 'యశోదా కృష్ణ'లో యశోద పాత్ర రెండవది రాజ్యం పిక్చర్స్‌వారి ''ద్రౌపది''లో పాంచాలి పాత్ర రెండింటికీ కె కామేశ్వరరావు దర్శకుడు

నటరత్నకు రాణి !

పద్మజా మూవీస్ నిర్మిస్తున్న ''దీక్ష'' చిత్రంలో ధనవంతురాలి పాత్రను జమున పోషిస్తున్నది పాత్ర పేరు రాణి ప్రేమకు ఆస్థి, ఐంతస్తు అడ్డుకాదు అని నిరూపించిన పాత్ర నటరత్నతో నాయికగా నటిస్తున్న దీక్ష చిత్రానికి ప్రత్యగాత్మ దర్శకుడు కె కుటుంబరావు నిర్మాత

హిందీ 'శారద''లో జయంతి పాత్ర

''శారద'' హిందీలో నిర్మితమవుతూ వుంది ఈ చిత్రాన్ని తమిళ నటుడు బాలాజీ నిర్మిస్తున్నారు తెలుగులో జయంతి ధరించిన హీరో అర్ధాంగి వేషాన్ని, హిందీలో జమున చేపట్టింది జితేంద్ర, హేమమాలిని ముఖ్య పాత్రధారులు.

తెలుగు 'శారద' లో కూడా జమునను ఆ పాత్రకు అడగడం, ఆమెకు పాత్ర నచ్చడం వరకు జరిగింది

కృష్ణ కిశోర్ ప్రొడక్షన్స్ !

జోతీ శేఖర్‌బాబు నిర్మించబోయే ఒక నవలా చిత్రంలో జమున కథానాయికగా నటించడం తథ్యం నవలా నాయకత్వాన్ని, జమునను ఎక్కువగా అభిమానించే (మూగ మనసులు రోజులలో పెద్ద లేఖ వ్రాసిన వ్యక్తి) హీరో నిర్వహిస్తారు. ''తా. గా అ'' తరువాత యిద్దరూ కలిసి నటించబోయే చిత్రం యిదే అవుతుంది.

సత్యానికి సంకెళ్లు

లక్ష్మి చిత్ర నిర్మిస్తున్న చిత్రానికి ఈ పేరు పెట్టడం జరిగింది. కథను కె. ఎస్ ప్రకాశరావు వ్రాశారు మాటలను గొల్లపూడి రచించారు ఈ చిత్రాన్ని ఆర్ ఏకాంబరం, పి. రామకృష్ణారావు నిర్మిస్తున్నారు.

ఈ సమాజంలో న్యాయానికి, నిజానికి సరయిన గుర్తింపు వున్నదా ? కుళ్లు, చెడు అధికారం చెలాయిస్తున్న సంఘంలో సత్యం లాంటి నిండుమనిషికి, సత్యంలాంటి మంచిమనిషికి సంకెళ్లకు మించిన బహుమానం లభిస్తుందా ? ఈ సమస్యకు పరిష్కారమే ''సత్యానికి సంకెళ్లు'' చిత్రం హీరో కృష్ణ వున్నతప్రమాణంలో నటించిన పాత్ర సత్యం కథానాయికగా వాణిశ్రీ ఎంత బాగా నటించిందంటే, ఆమె తప్ప మరొకరు చెయ్యలేరేమో అన్నంతగా చేసింది ఈ చిత్రానికి



''భారతి'' లో లత

చక్రవర్తి సంగీతాన్ని, బి జి కూర్పును, మోహన్ కళను, రామమోహనరావు సహకార దర్శకత్వాన్ని చేపట్టారు తండ్రికి చేదోడువాదోడుగా కె. రాఘవేంద్రరావు పనిచేస్తున్నారు ఈ చిత్రంలో సత్యనారాయణ, చంద్రమోహన్, రాజబాబు, రావికొండలరావు, రావుగోపాలరావు, రమణారెడ్డి, కాకరాల, శుభ, రమాప్రభ, నిర్మల, బేబీసరళ ప్రధాన పాత్రధారులు. విజయా విడుదల.

హేమమాలిని పోలిన నటి !

సత్యా ఎంటర్‌ప్రైసెస్ వారు నిర్మిస్తున్న ''ఆడపిల్లల తండ్రి'' చిత్రం రషస్ చూశాను. నమ్మశక్యంగాని గమ్మత్తులెన్నో కనిపించాయి ఇంత వరకు నాగభూషణం నవ్వించేవారు లేకపోతే, దుష్టపాత్రలను పోషించేవారు అలాంటి నాగభూషణం కరుణరస పోషణలో ఎంత గట్టివాడో ఆడపిల్లల తండ్రి చిత్రం ఋజువు చేస్తుంది. గుమాస్తా కుటుంబరావుగా, నలుగురమ్మాయిల తండ్రిగా ఆయన నటించిన కొన్ని ఘట్టాలు ప్రేక్షకులచేత బొటబొట కన్నీరు కార్పిస్తాయి. యజమాని కుటుంబరావుగా, పేరాశగొన్న దురాశాపరుడిగా అల్లురామలింగయ్య గమ్మత్తయిన వేషాన్ని ధరించారు హాస్యనటుడు రాజబాబు కొత్తరకం వేషం వేశారు ఈ చిత్రంలో కృష్ణంరాజు, భారతి, జయసుధ, రావికొండలరావు, గిరిబాబు ప్రధాన పాత్రలను పోషిస్తున్నారు ఈ చిత్రంలో చలపతిరావు ఎన్నో ప్రయోగాలను చేశారు.

నలుగురమ్మాయిలలో ఒకతెగా హేమమాలినిని బోలిన నటిని పెట్టారు, దర్శకుడు వాసు ఈ అమ్మాయి పేరు పద్మప్రియ. అచ్చంగా డ్రీమ్ గరల్‌లాగా వున్నది, ఈ చిన్నారి ప్రముఖ దర్శకుడు శ్రీధర్ కనిపెట్టిన అందాలబరిణె ఈమె. తెలుగులో నటిస్తున్న తొలి చిత్రం ''ఆడపిల్లల తండ్రి'' భమిడిపాటి మాటలను, తోట కళను, శ్రీహరిరావు కూర్పును నిర్వహిస్తున్న ఈ చిత్రం వాసు జీవితంలో సువాసన వెదజల్లుతుంది.

ఏప్రిల్ 12 న ప్రేమనగర్

సురేష్ రామానాయుడు హిందీలో తలపెట్టిన ప్రేమనగర్ వర్ణచిత్రం షూటింగు పూర్తయింది ఈ చిత్రం ఏప్రిల్ 12 న విడుదల చెయ్యదలచినట్టు ఆయన చెప్పారు

రాజేష్‌కి రాజయోగం !

ప్రేమనగర్ చిత్రంలో రాజేష్‌ఖన్నా తెలుగు, తమిళ కథానాయకులకు ఏమాత్రం తీసిపోకుండా నటించారు కొన్ని ఘట్టాలలో నే నుదహరించిన నాయకులకన్నా మిన్నగా నటించారు ఆ పాత్రకు కావలసిన హుందాతనం, నిండుదనం ఆయనలో అగుపించాయి. తల్లితో మాతృప్రేమను గూర్చి వాదించే ఘట్టంలో నయితేనేమి, నన్ను నువ్వు ప్రేమించలేదని చెప్పు అని ప్రేయసిని సూటిగా ప్రశ్నించే ఘట్టంలో నయితేనేమి రాజేష్‌ఖన్నా సెహభాష్‌గా నటించారు. ఆయనకు రాజయోగాన్ని తెచ్చే చిత్రం 'ప్రేమనగర్.' హేమమాలిని నాయికగా బాగా చెయ్యడానికి కృషిచేసింది ఈ చిత్రానికి సంగీతం ప్రాణం. కిషోర్‌కుమార్ పాడిన మూడు పాటలు హిట్ అవుతాయి. నిర్మాతకు ధనలక్ష్మిని, దర్శకునికి శుభలక్ష్మిని ఈ చిత్రం ప్రసాదిస్తుంది

తులాభారంలో చలం !

రమణ చిత్రకి ప్రజలలో కొంత ప్రత్యేకత వున్నద్ది అలాగే చలం చిత్రాలను చూచే ప్రేక్షకులు ఎందరో లేకపోలేదు. ప్రస్తుతం చలం, శారద జంటగా నటించిన ''తులాభారం'' చిత్రంపైన ఆశలు పెంచుకున్న ప్రజలు కొందరయినా ఉన్నారు. వాళ్లకు తమ అభిమాన నటుడు ఎలాంటి పాత్రను పోషించారో తెలుసుకోవాలని వుంటుందిగదా. అందుకే ఆయన చేతనే చెప్పించాను, తులాభారంలో పాత్రను గూర్చి.

''తులాభారంలో నా పాత్ర చాలా ఉదాత్త

మైనది. అప్పి, అంతకుమించిన అంతరంగం వున్న నేను, అతి సామాన్యమైన జీవితపథంలో నడుస్తూనే, అమూల్యమైన జీవిత సిద్ధాంతాన్ని సాధించాను. పబ్లిక్ ప్రాసిక్యూటరుగా, నిండుమనిషిగా, ప్రేమికునిగా జీవితానికి ఎదురీదేను'' అన్నారు చలం. ఈ చిత్రానికి రాజశ్రీ రచనను, మధు ఛాయను, సత్యం సంగీతాన్ని నిర్వహించారు దర్శకుడు నాగాంజనేయులు. ఈ చిత్రంలో కాంతారావు, పద్మనాభం, రమాప్రభ, మమత, సాక్షిరంగారావు ముఖ్యపాత్రధారులు. శ్రీసిలింస్ విడుదల.

పై వారమే
శోభన్‌పై ప్రత్యేక వ్యాసం

''కాదు. ఖచ్చితంగా చెబుతున్నాను''

''సరే, నేనూ ఖచ్చితంగానే చెబుతున్నాను విను. భార్యేకాదు, నన్ను సృష్టించిన దేవుడైనా సరే వచ్చి నా వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటే సహించను నేను. నీకిష్టంలేకుంటే నిశేపంలా ఈ యింటి నుండి వెళ్ళిపో. విడాకులు కావాలంటే కోర్టుకెక్కు. లేదంటే, రాజీపడదలచుకుంటే మౌనంగా ఉండిపో. మామూలుగా ఉందాం అంతేగాని, నా ఆనందానికి నాకూ మధ్య వచ్చావంటే సహించేది లేదు ఇదే మొదటిసారీ ఆఖరుసారీ చెబుతున్నాను మళ్లీ ఈ ప్రసక్తి తేవద్దు ..''

* * *

''ఆ మనిషిని లాలించి, బెదిరించి లాభం లేదని తేలిపోయింది అతనంత ఖచ్చితంగా చెప్పేసిన తర్వాతగూడా కొన్ని నెలలపాటు ప్రాకులాడాను, నా స్థానం నిలుపుకుందామని కాని మనసు చంపుకోవటం నా వశం కాకపోయింది నేనెంత ప్రయత్నించినా మా మధ్య దూరం పూడనేలేదు ఇలా వచ్చెయ్యటం తప్ప వేరే గత్యంతరం తోచలేదు నేను చేసింది తప్పంటావా, శశీ ?''

జేలగా అడుగుతున్న అమృతవైపు ఒక క్షణం పాటు రెప్ప వేయకుండా చూశాడు శశాంక అప్పటికీ ఇప్పటికీ ఆమెలో ఏదో మార్పు వచ్చింది అది కళ్లలోనే ఉన్నట్లుంది

ఏకూ చింతలేక, గలగల నవ్వుతున్నట్లుండే ఆ కళ్లు వేరు దిగులూ, సమస్యలూ ప్రతిబింబింపజేస్తున్న ఈ కళ్లు వేరు వడిలో ఉంచుకున్న అరిచేతులను చూస్తూ తీవ్రంగా ఏదో ఆలోచించాడు

'ఇక్కడికే రావాలని ఎందుకనుకున్నావు ? నేను రాసిన ఉత్తరంవల్లనా ?'' అనుమానంగా అడిగాడు. ''నువ్వు గిల్టీగా ఫీలవుతున్నట్లున్నావు ? అతని మనసులోని భావాలను చదివినట్లే అన్నది అమృత ''నా నిర్ణయానికి నీ ఉత్తరం ఒక సాధనమే కాని కారణంకాదు దాని కారణంగా నా భర్తను నిర్లక్ష్యం చేసివచ్చానని అనుకోవద్దు ''

చేతులు కట్టుకుని పచార్లు చేయసాగాడు శశాంక

''పెళ్లి కాకముందు, మనసనేది ఒకటి ఉందని తెలియని రోజుల్లో, నిర్విచారంగా ఉండేదాన్ని. కోరుకున్న వస్తువులు దొరికితేచాలు నా కప్పట్లో అంటే భౌతికానందంతో సంతృప్తిపడి ఊరుకునే దాన్ని మానసికమైన ఆనందం వేరేఉందనీ, అది భౌతికానందానికన్నా ముఖ్యమైనదనీ కూడా నాకు తెలియదు డబ్బు ఆ రకమైన ఆనందం ఇవ్వగల దేమోగాని, మనసును రంజింపజేసేవి మాత్రం అనురాగం, ఆత్మీయత అవే లోపించాయి నా వైవాహిక జీవితంలో. అవేమీ పట్టించుకోకుండా మరబొమ్మ లాగ బ్రతికేసేదాన్నేమో, కాని నీ ఉత్తరం

పరాజిత

(23వ పేజీ తరువాయి)

నాలో నిద్రాణమై ఉన్న భావనలను, స్పందనలను తాకి మెలుకువ తెప్పించింది ''

మధ్యలో ఆపి అతని వైపు చూసింది అమృత.

''భర్త అంటే డబ్బు సంపాదించి ఇచ్చే యంత్రం కాదుగా! అతని నుండి ఆపేక్ష, ఆంత కరణా కోరటం నా తప్పా ?''

''కాదు... చెప్పు''

''సిరిసంపదలు లేకున్నా ఫర్వాలేదు, నేను కావలసిన వ్యక్తి, నన్ను ప్రేమించే వ్యక్తి కావాలనిపించింది. నా ఆలోచనలలో ఈ మార్పుకి నీ ఉత్తరమే కారణ మనవచ్చు అందులో ఏం రాశావో గుర్తుందిగా?''

''ఊఁ''

''నన్నింకా అప్పటిలాగానే ప్రేమిస్తున్నావా?''

''అప్పటికీ ఇప్పటికీ నా భావాల్లో మార్పు రాలేదు, రాదుకూడా అయితే నన్నేం చేయమన్నావు ?''

హతాశురాలైనట్లు చూసింది అమృత

''అంతా విని ఈ ప్రశ్న అడుగుతున్నావా ? నీకేం అర్థంకాలేదూ ?''

''నిజం అమృతా! నాకేం తోచటంలేదు ఏం చేయమన్నావు ?''

''నన్ను .. నన్ను ... పెళ్ళిచేసుకో ... ''

పచార్లు చేస్తున్న వాడల్లా ఆగి, ఆమె కళ్ళలోకి నిశ్చలంగా చూశాడు కళ్లు వాల్చుకుంది- అమృత

'సిగ్గు విడిచి అడిగాననుకుంటున్నావా, శశీ ? ఒకప్పటి అమృతను కాదిప్పుడు కొన్ని నెలల సంఘర్షణా, వేదనా మార్చేశాయి నన్ను నీకు కావలసిన మానసికమైన తృప్తినీ, ఆనందాన్నీ ఇవ్వగలనిపుడు నేను, నిజం ... నమ్ము శశీ! మాట్లాడవేం ? ఓ ... తెలిసింది పెళ్లయి కొన్నాళ్ళు కాపురం చేసిన మనిషిని మళ్లీ ఎలా పెళ్లాడనా అని ఆలోచిస్తున్నావు కదూ !''

''కాదు ''

''మరి ? ఉత్తరంలో అంతటి అనురాగం వ్యక్తపరచి కోరివస్తే కాదంటున్నావేం ? ప్లీజ్ ! నీ కిష్టంలేకుంటే చెప్పెయ్! బతుకు బరువై రాలేదు నీ వద్దకు. నా మీద అభిమానం ఉండే నీ జీవితం పంచుకుందామని వచ్చాను.''

రోషంతో, పౌరుషంతో మాట్లాడుతున్న అమృతను మధ్యలోనే ఆపివేశాడు శశాంక.

''నువ్వు పొరపాటు పడుతున్నావు, మాతా! నీ మీద నా కున్న అనురాగమూ, అభిమానమూ ఏమాత్రం తగ్గలేదు నా ఊహల్లో ఎప్పటికీ ఉంటావు నువ్వు నీకు పెళ్లి కావడంకాని, నీ భర్తను వదిలేయటంగాని ఆ ఊహలను పాడు చేయవు కాని నిన్ను ప్రేమించటం వేరు. పెళ్లాడటం వేరు...''

''ఏం ? ఎందుకని ? ముందంతా కబుర్లు చెప్పి, సమయం వచ్చేసరికి జారుకునే అందరిలాంటి వాడివేనా నువ్వుకూడా ?''

''ప్లీజ్ ! ఆవేశపడకు మాతా ! నేను అవకాశవాదిని కాను అందుకే నిన్ను పెళ్లాడలేనంటున్నాను.''

''చాలా థాంక్స్. ఇప్పటికైనా చెప్పావు ఆసంగతి ''

విసురుగా లేవబోయిన అమృతను బలంగా బుజం పట్టి కూర్చోబెట్టాడు.

''నా మాటలు చివరివరకు విని వెళ్లు ఎందుకు నన్ను నిందిస్తావు అకారణంగా ? నీ చేతిలో పావుగా ఆడితేనే నిన్ను ప్రేమించినట్లు లెక్కా ?''

''నా చేతిలో పావుగానా?.. '' అవాక్కయినట్లు చూస్తుండిపోయింది

'కాక మరేమిటి ? ముందీ ప్రశ్నకు జవాబు చెప్పు, వాసవనుండి విడిపోవాలనే ఆలోచన రాక ముందు అతనితో కలసివున్న ఆరు నెలల్లోనూ నన్ను గురించి ఒక్కమారైనా అనుకున్నావా ?''

తల అడ్డంగా ఆడించింది అమృత

''అంటే ... అతన్ని మార్చలేనని రూఢి అయాకే నా దగ్గరకు వచ్చావు నువ్వు అతను ఏమాత్రం మారినా అక్కడే ఉండిపోయేదానివి ... అవునా ?''

అమృత పలకలేదు.

''ఎవరు అవకాశవాది అమృతా ? నేను నిన్ను ప్రేమిస్తున్నమాట నిజమే కాని నీతో జీవితం పంచుకోవాలంటే నువ్వుకూడా నన్ను ప్రేమించాలి. ప్రేమ ఒకే వైపునుండి ప్రవహించినా రాణిస్తుందేమోకాని, పెళ్లికి మాత్రం అనురాగం రెండు వైపులనుండి రావాలి, అమృతా ! బొంబేలో ఉన్న రోజుల్లో ఒక్కసారైనా, కనీసం నా ఉత్తరం చేరిన తర్వాతనైనా నన్ను గురించి ఆలోచించావనీ, నన్ను కలుసుకోవాలని తహతహ లాడావనీ చెప్పి ఉంటే సంతోషించి ఉండేవాడిని. మనస్ఫూర్తిగా నిన్ను వివాహం చేసుకుని ఉండేవాడిని...

నీకు, డబ్బుకూ, రక్షణకూ కొదువలేదు. ఈమారైనా నువ్వు ప్రేమించినవాడిని, నిన్ను కోరుకున్నవాడిని చేసుకో అమృతా! అప్పుడే సుఖపడతావు. లేకుంటే నాలాగే ఒంటరిగా మిగిలిపోవాలి...''

బరువుగా ముగించాడు శశాంక చివరి మాటలు పలుకుతున్నపుడు అతని గొంతు జీర బోయింది

దోసిట్లో ముఖం దాచుకొని వెక్కి వెక్కి ఏడ్వసాగింది అమృత

సినిమా

ఒక బాటిల్ వుంది సరసన అమ్మాయి వుంది అందరూ ఖుషీగా, జల్సాగా కాలం గడుపుతున్నారు ఇంతలో ఒక జెంటిల్‌మెన్ రావడాన్ని అందరూ చూచారు మగసిరి గలవాడు, అందమైన మొన గాడు అయ్యేసరికి అక్కడి కన్నెల కన్ను, మేము అతడికి సొంతం కావాలి అనుకొన్నాయి కానీ, ఆ సుందర పురుషుణ్ని తన వాలుచూపులతో, మత్తెక్కించే సైగలతో వశపరచుకోవడానికి విజయశ్రీ పడిన పాట్లను ఏమని వ్రాసేది? కవి ఆరుద్ర వ్రాసిన మాటలను చదివితే మీకే తెలుస్తుంది

"వయసుంది, సొగసుంది
వగలైన పొగరుంది
కైపుంది కబురుంది
మనసైతే మజావుంది
నీవు నా ముద్దు తీర్చాలి. తీర్చాలి"

అంటూ 'నటరత్న'ను కవ్వించింది తన కామ క్రీడలతో లాలించింది తన బాహు పంజరంలో బిగించింది ఈ రమ్యమైన దృశ్యం రవి చిత్ర ఫిలింస్‌వారి ఆరవ చిత్రంలో కనిపిస్తుంది ఈ చిత్రానికి ఎస్ డి లాల్ దర్శకత్వాన్ని, ఎస్ ఎస్ లాల్ ఛాయను చేపట్టారు ఈ చిత్రాన్ని వై వి రావు ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిస్తున్నారు. హిందీలో విజయ ఢంకా మ్రోగించిన "ఝంజీర్" చిత్రం ఆధారంగా యిది నిర్మిత మవుతూంది. పూర్ణా విడుదల

నిర్ణయం

సీతారామాంజనేయ మూవీస్ తలపెట్టిన కొత్త చిత్రం "నిర్ణయం" షూటింగు మార్చిలో ఆరంభం ఈ చిత్రానికి వాసిరెడ్డి సీతాదేవి విరచితమైన "ప్రతీకారం" నవల ఆధారం

సంగీతలక్ష్మి, విందుకుటుంబం చిత్రాలను నిర్మించిన అమరా రామసుబ్బారావు తీసే మూడవ చిత్రం యిది దీనికి సీతాదేవి, గోపి మాటలను, రాజేశ్వరరావు సంగీతాన్ని సమకూరుస్తున్నారు

కథానాయికగా వెండితెర యంగ్ లేడీ నటిస్తున్నది 'షావుకారు' జానకిని యిలా సంబోధించే ధైర్యం నాకు ఎలా వచ్చిందంటే, యిటీవల ఒక సభలో ఆమెను చూచి ఆశ్చర్యపోయాను ఆమెతో బాటు ఆవిడ కుమార్తె కూడా ఆ రోజున వున్నారు కుమార్తెకన్నా తల్లి అందగత్తెగా సాక్షాత్కరించింది అందుకే యంగ్ లేడీగా ఆమెను పేర్కొన్నాను ఈ చిత్రంలో కృష్ణ, జగ్గయ్య ప్రధాన పాత్రధారులు దీనిని పి సాంబశివరావు డైరెక్ట్ చేస్తారు

వరూధినిగా వాణిశ్రీ !

ఆంధ్రుల అగ్రనటి వాణిశ్రీ, శ్రీ భాస్కర చిత్ర వారి "మనుషుల్లో దేవుడు" చిత్రంలో వరూధినిగా నటించింది ప్రవరాఖ్యుడిగా నటరత్న నటించారు ఈ నృత్య నాటిక ఈస్ట్‌మన్ కలర్‌లో తీయబడింది. ఈ చిత్ర కథను నిర్మాత పుండరీకాక్షయ్య వ్రాయ, మాటలను గొల్లపూడి రచించారు

ప్రముఖ తారాగణం !

"మనుషుల్లో దేవుడు" చిత్రంలో ఆంధ్ర ప్రజలు అభిమానించే నటీనటులు చాలామంది వున్నారు ఎన్టిఆర్, వాణిశ్రీ, సరోజాదేవి, అంజలీదేవి, విజయలలిత, రత్న, గుమ్మడి, రాజబాబు, రేలంగి, ధూళిపాళ, వరలక్ష్మి ముఖ్యపాత్రలను పోషించిన ఈ చిత్రానికి బి వి ప్రసాద్ దర్శకుడు

కృష్ణ పాత్రలో కృష్ణుని కుమార్తె !

ఈ చిత్రంలో రాధామాధవుల నృత్య నాటిక ప్రత్యేక ప్రశంసలకు పాత్రమవుతుంది ఈ నాటికలో రామారావు కుమార్తె చిరంజీవి భువనేశ్వరి కృష్ణ పాత్రను అభినయించింది రాధగా విజయలలిత నటించింది ఇదే చిత్రంలో చిన్ననాటి రామారావు వేషాన్ని చిరంజీవి ఫణిచక్రవర్తి (త్రివిక్రమరావు గారి అబ్బాయి) ధరించారు నందమూరి నటించిన చిత్రాన్ని అక్కినేని విడుదల చెయ్యడం యిదే ప్రథమం

– శ్రీనివాస్



"మనుషుల్లో దేవుడు"లో వాణిశ్రీ, రామారావు



"గౌరి సవాయి"లో సావిత్రి

పండంటి సంసారం

నందిని ఫిలింస్‌వారి తృతీయ చిత్రం యిది ఇది పి చంద్రశేఖరరెడ్డి దర్శకత్వంలో, మహానటి భానుమతి నాయకత్వంలో ఒక వుత్తమ చిత్రంగా రూపం లందుకొంటూ వుంది కథను దర్శకుని అర్ధాంగి వ్రాయ, మాటలను అప్పలాచార్య రచించారు

అణకువ - అధికారం

ఆడదానికి అణకువ నమ్రత, ఓర్పు అవసరం అంటుంది ధనలక్ష్మి ఆడదానికి అధికారం, అధిక ప్రసంగం అవసరం అని వాదిస్తుంది దుర్గ ఈ పాత్రను ఛాయాదేవి పోషిస్తున్నది

సంసారాన్ని తీర్చిదిద్దే బాధ్యతను స్త్రీ స్వీకరించాలి కాపురం కష్టాలలో వుంటే, ఓర్పుతో చక్కబెట్టవలసినది స్త్రీమూర్తియే పరువు బజారు పాల్గాకుండా, మర్యాదను నిలబెట్టవలసినది స్త్రీయే ఇన్ని సుగుణాలు గొన్న స్త్రీని పరబ్రహ్మ స్వరూపిణి అనడంలో తప్పు లేదు ఇట్టి సుగుణాల రాశియే ధనలక్ష్మి బహుముఖ ప్రజ్ఞావంతురాలు భానుమతి అద్భుతంగా యీ పాత్రను పోషిస్తున్నారు


నవరస నాయిక

"పండంటి సంసారం" కథను ఎన్నుకొన్నప్పుడు, ధనలక్ష్మి పాత్రకు భానుమతి తప్ప మరొకరు న్యాయం చెయ్యలేరన్న అభిప్రాయం నిర్మాతలు సుబ్బిరెడ్డి, రామసుబ్బయ్యలకు ఏర్పడినదట నవరసాలు వున్న ధనలక్ష్మి భూమికను, భానుమతిని దృష్టిలో పెట్టుకొని వ్రాశారట కథకురాలు

నటరత్నకు ఘన స్వాగతం

ప్రసాద్ స్టుడియో ఫస్టు ఫ్లోర్ రకరకాల మనుష్యులతో నిండియుంది ప్రతి వ్యక్తి చేతిలో

కన్నకడుపు



గరికపాటి కృష్ణమూర్తి

"ఏమండి ! ఈసారి అమ్మాయిని' అల్లుణ్ణి పండక్కి ఒక్క నెల రోజులు ముందే వచ్చేయమని రాయండి."

"అతనికి సెలవు దొరకొద్దూ !"

"పోనీ, దాన్నైనా ఒక పదిహేను రోజులు ముందు పంపించమని రాయండి."

"రాస్తాను. రేపే రాస్తాను. కాని అతను పంపిస్తానన్నా అమ్మాయే రానంటుందేమో నని." భార్యవంక చూశాడు జానకిరామయ్య.

"ఎందుకు రాదు? దాన్ని చూచి చాలాకాల మయినట్లుంది. దానికిమాత్రం మనమీా దుండ దేమిటి ?"

"ఎందుకుండదు తల్లికి. రాసే ప్రతి ఉత్తరంలోనూ 'నాన్నా మీా ఆరోగ్యం బాగా చూసుకుంటూ వుండ'మని మరీ రాస్తుంది. కాకపోతే పోయిన పండక్కి మరి నాల్గురోజు లుండిపో అంటే 'ఆయన హోటలు భోజ నంతో చాలా యిబ్బందిపడుతూవుంటారు నాన్నా !' అంటూ వెళ్లిపోయింది."

భార్య విశాలాక్షి నవ్వింది.

"పోనీలే. వాళ్లిద్దరూ అలా చిలకా గోరింకల్లా వుంటే మనకు మాత్రం కావల్సిం దేముంది !" సంతృప్తిపడ్డాడు జానకి రామయ్య.

జానకిరామయ్య, విశాలాక్షమ్మలకు ఏకైక సంతానం కమల. ఇంకో మగ నలుసు కలగాలని మొక్కుకొన్నారుగాని వారి కలలేవీా ఫలించ లేదు. కమలలోనే మగబిడ్డని చూచుకొని ముచ్చటపడ్డారు. తమ స్థాయిమేరకు కమలని అల్లారు ముద్దుగా పెంచారు. గారాబంగా చూశారు. అలా చూసుకుంటూవుండగానే కమల పెద్దదై పెళ్లీడుకొచ్చి కూర్చుంది. ఆ అనుబంధ బలం ఎంతదో కమల పెళ్లి విషయమై భార్య యెత్తినపుడు తెలిసింది. కూతురి పెళ్లిచేసి అత్తగారింటికి పంపే టపుడు తమ ప్రియాతి ప్రియమైన వస్తువును ఎవరో ఎత్తుకుపోతున్నట్లు ఫీల య్యాడు. నట్టింట్లో లక్ష్మీదేవిలా కళకళ లాడుతూ తిరిగే బిడ్డ యింట్లో లేకపోయి నపుడు యేదో పోగొట్టుకొన్న వాడిలా వాపో యాడు. ఇంట్లోనేగాదు; అంతరాంతరాల్లో ఏదో వెలితి; దిగులు; విచారం; దుఃఖం; అనుభవించాడు.

రాత్రిపూట నిద్ర పట్టేదిగాదు. పట్టిన మగత నిద్రలో కూడా 'నాన్నా యింకా నిద్ర పోలేదా' అంటూ కమల వచ్చేది. నిద్రపట్టితే కలలో వచ్చేది. ఇంకా చిన్నారి పలుకులు, చిట్టిపొట్టి నడకలతో తనతో ఏవో కబుర్లు చెప్తూ నవ్విస్తూ వున్నట్లనిపించేది.

బిడ్డ ఎంతలో ఎంత ఎదిగిపోయింది ! పదిహేడు సంవత్సరాలు యిట్టే వెళ్లిపోయి నయ్.

పెళ్లికి నిశ్చయ తాంబూలాలు పుచ్చు కొన్న రోజునుండే దాని కళ్లల్లో ఎన్ని దివ్వెలు వెలిగినయ్. అన్నివిధాల అనుకూల మైన సంబంధం. 'పాప' అదృష్టవంతు రాలని చుట్టుప్రక్కల అమ్మలక్కలు పొగిడి నపుడు యెంత సంతోషపడింది; ఎంత ఆనందం పొందింది !!

బిడ్డ ఆనందంకంటే తల్లిదండ్రులు కోరుకొనే దేముంటుంది ?

"ఇదుగో. కాఫీ తీసుకోండి !" భార్య మాటలకి ఈ లోకంలోకి వచ్చిపడ్డాడు. విశాలాక్షి ఎప్పుడు లోపలకెళ్లిందో, ఎప్పుడు కాఫీ కల్పుకొచ్చిందో తనకు తెలియనే తెలియదు.

కాఫీ అందుకుంటూ "పండగ ఎప్పుడంటావు ?" అన్నాడు.

"ఏదీ ! ఎల్లుండి వచ్చే సోమవారానికి నెల వుంటుందట" అన్నది.

"అయితే రేపే రాస్తాను."

"రోజు విడిచి రోజు రాస్తూనే ఉన్నారుగా! కాస్త గట్టిగా రాయండి తప్పకుండా రమ్మని."

"ఒకవేళ..."

"మీకన్నీ అనుమానాలూ— అపశకునాలే. పిల్ల ఎందుకు రాదండీ ? తప్పక వస్తుంది. ఒకవేళ..."

"ఆఁ! ఒకవేళ..."

"రావటానికి వీలుపడదని రాస్తారనుకుంటే నాకు వంట్లో బాగోలేదని రాయండి."

"ఛ! అవేం మాటలు ... అది నిజమేననుకొని బాధపడుతుంది"

విశాలాక్షికి యిది నిజమేననిపించింది. లేనిపోనిదానికి దానిని హైరాన పెట్టినట్లవుతుంది. ఉన్నపాటున యిద్దరూ బయలుదేరి రావొచ్చు. ఆవిధంగా రాయటం మంచిదికాదు.

"పోనీ ఒకటి చేద్దామండి..." ఏదో ఆలోచించిన దానిలా అన్నది.

"ఏమిటో ?"

"అల్లుడికి సూట్, నీకు నైలక్సు చీర మీరు కొన్నట్లూ, వాటిని ఈ పండక్కి వచ్చి కట్టుకు పోవలసిందిగా రాస్తాను."

జానకిరామయ్య ఆలోచనలో పడ్డాడు.

ఎందుకు ఆలోచనల్లో పడ్డాడో విశాలాక్షికి తెల్సు.

"మీకెపుడూ వుండే గొడవే! ప్రతి పండక్కి వాళ్లని తీసుకొస్తున్నామా ? పెడుతున్నామా ? ఇదేదో పెద్దపండగ. అచ్చటా ముచ్చటా అన్నారు. దానికిమాత్రం ఎవరున్నారు గనకా ! అక్కా ? అన్నా ! దానికి మనం — మనకి అది."

"అంతే. పోయిన పండక్కే ఏమీ పెట్టలేదని నొచ్చుకుందన్నావు ?"

"నొచ్చుకొన్నది. అయినా యితరుల దగ్గర మనమీద ఈగని వాలనివ్వదు. మన పరిస్థితేమిటో దానికి తెలియదా ఏమిటి ? అందుకనే నగానట్రా అడగలేదు. ముచ్చటపడి 'నైలక్సు' చీర ఒకటి పెట్టండమ్మా ! అన్నది. ఆమాత్రం సరదాకూడా తీర్చలేకపోయాం."

జానకిరామయ్యకు కూడా బాధ అనిపించింది. అప్పుడు చేతిలో చిల్లిగవ్వ ఆడక దాని ముద్దు తీర్చలేకపోయాడు. పెళ్లికి చేసిన బాకీలే యెలాగో నెలకి యింతని యింటిలో ఒక పోర్షను అద్దెకిచ్చి తీర్చుకొస్తూ ఉన్నాడు. వచ్చే పెన్షను డబ్బులతో యిద్దరూ కృష్ణా రామా అంటూ గడుపుకొస్తున్నారు. ఈ విషయం విశాలాక్షికి తెలసు. కూతురు కమలకీ తెల్సు. అట్లని తమని బాధించి దొరికినకాడికి పట్టుకుపోదామన్న అభిప్రాయ మున్నదీకాదు, దోచిపెడదామని భార్య కుండీగాదు.



నలుగురిలాగ సరదాలుంటయ్. పైగా సరదాలుండే వయస్సు. అదీగాక నలుగురు అమ్మలక్కలు చేరి 'మీ నాన్నగారు ఏమిచ్చారు ?' అని అడిగుండొచ్చు. బిడ్డ యేమీ సమర్ధించుకోలేని సంకటావస్థలో పడిఉండొచ్చు. అందుకనే నోరుతెరిచి అడిగుండొచ్చు. ఈసారి ధీమగా గర్వంగా చెప్పకునేటట్లు చెయ్యాలి. మా నాన్నగారు పండక్కి పెట్టిన చీరని నలుగురుతో చెప్పకోవాలి.

జానకిరామయ్య కూతురు కోర్కెను పోయిన పండక్కి తీర్చలేనందుకు నిందించుకొన్నాడు. పొరపాటైపోయిం దనుకున్నాడు.

"ఏమిటంటారు ?" మళ్లీ భార్య ప్రశ్న.

"అలాగె తప్పకుండా రాయి".

"మరి డబ్బు ?"

"నీకు తెలియని దేముంది? దాని ముచ్చటే మన ముచ్చట. ఎక్కడో ఒకచోట అప్పపుట్టకపోదు సాయంకాలం రామారావుని అడుగుతాను."

"అలాగే. ముందే చెప్పిఉంటే మంచిది. మరీ యెక్కువ అడగబోకండి. రెండొందలు చాలు. ఒక వంద దానికి, మరో వంద అతనికి యిద్దాం. కొనుక్కుంటారు. ఎక్కువ తెస్తే తీర్చటం కష్టమౌతుంది."

"మరి ఖర్చులకి ?"

"నా దగ్గర ఒక వంద అట్టిపెట్టాను లెండి అవి సరిపోతవి."

జానకిరామయ్య భార్యవంక సంతృప్తిగా చూశాడు.

ఎప్పుడూ కష్టసుఖాల్లో చేదోడు వాదోడుగా ఉంటుంది.

"ఎంత మంచిదానివి విశాలాక్షీ !" అన్నాడు.

దానికే ఆమె మురిసిపోయి "చాల్లెండి. అలా పోష్టాఫీసుకు వెళ్లి ఒక ఉత్తరం వేసి రండి" అన్నది.

చేతికర్ర బట్టుకొని, గబగబా అడుగులు వేసుకుంటు పోతున్న భర్తవంక మలుపు తిరిగే వరకూ చూస్తూనే ఉన్నది.

* * *

పండక్కి పదిహేను రోజులు ముందు కాదుగదా అసలు రావటం పడదేమోనని, వీలైతే నాలుగైదు రోజులు ముందు రావటానికి ప్రయత్నిస్తామని అల్లుడు రాసిన ఉత్తరానికి దంపతు లిద్దరూ హతాశులయ్యారు. పోనీలే కనీసం పండక్కయినా వస్తారుగదాని అనుకోవటానికి వీలైతే అని రాశాడు. జానకిరామయ్య వెంటనే తిరుగుటపాలో ఎలాగోలా వీలు చూచుకొని రావల్సిందని, మీ కోసం యెదురు చూస్తూ ఉంటామని మీరు లేకపోతే తమకి పండగే లేదని యేవేవో రాశేశాడు. పండగ నాలుగు రోజు లుందనగా వచ్చే ప్రతి రిక్షావంక చూసేవాడు. ఉండబట్టలేక రైలుస్టేషను వరకూ వెళ్లేవాడు; ఆ దారినే బస్‌స్టాండ్‌కు వెళ్లేవాడు. కాని వాళ్ళు రాలేదు.

రేపు పండగనగా దంపతులిద్దరూ అరుగు మీద కూర్చుని కాసేపు అటూ యిటూ

పోయే ఆడపిల్లలవంక చూస్తూ కూర్చు న్నారు. వాళ్ల చక్కగా అలంకరించుకొని, మంచి చీరలు కట్టుకొని, సంతోషంగా పేరంటానికి వెళ్తున్నారు.

"చూడండి. ఆ అమ్మాయికి ఆ చీర, ఆ కట్టు యెలా అమరినయ్యో! ఆ వయ స్సుకి ఆ చీర చాలా అందంగా ఉంది".

"ఔనౌను... మన అమ్మాయి కూడా అంతకంటే బాగుంటుంది. అటువంటి చీరే కొనుక్కోమను".

అలా ఆ అమ్మాయి వంక చూస్తున్న వాళ్ల అటువైపునుండే వచ్చే రిక్షావైపు దృష్టి మళ్లించారు. మసగ మసగ్గా వాళ్ల అమ్మాయి — అల్లుడిలాగానే అనిపించారు. కూతురు బాబిగాడిని వళ్లో కూర్చోబెట్టు కుంది... రిక్షా వచ్చి యింటిముందు ఆగింది.

"అమ్మాయి—అమ్మాయి... వచ్చేశారు". ఒక్క ఉదుటున లేచి ఎదురేగాడు. విశాలాక్షి ఎదురేగింది. మనవణ్ణి ఎత్తుకుంది. ముద్దెట్టుకొన్నది."నేను తీసుకొస్తానుండం"

కన్న కడుపు

డన్నా అల్లుడి మాట వినకుండా సామాన్లన్నీ యింట్లోకి చేర్చాడు జానకిరామయ్య.

ఆ సాయంకాల మయ్యేవరకు. అటు అల్లుణ్ణిగాని యిటు కూతుర్నిగాని రెస్టు తీసుకోనివ్వలేదు. బాబిగాడిని నిద్రపోనీయ లేదు. ఏవో అడుగుతునే ఉన్నాడు జానకి రామయ్య. వాళ్ల చెప్తూనే ఉన్నారు. అడిగిన క్షేమ సమాచారాన్నే మళ్లీ అడుగుతున్నాడు.

పండగనాడు భోజనాలయిన తర్వాత అల్లుడు — కూతురు చేతుల్లో తలో వంద పెట్టి మీ యిష్టమొచ్చినవి కొనుక్కో మన్నారు. వాళ్ల తృప్తిగానే స్వీకరించారు.

ఆనాడే షాపింగ్‌కి బయలుదేరింది కమల బాబిగాడిని అమ్మదగ్గర పెట్టి.


బజారు కెళ్లిన కమల ఓ గంటలో వచ్చే సింది. రెండు ప్యాకెట్లు తెచ్చింది. కమల వచ్చీరాగానే విశాలాక్షి 'ఏదమ్మా మీ నాన్న గారు నిన్ను ఆ చీరలో చూడాలని కలవరిస్తు న్నారు. ఒకసారి కట్టుకో పండగపూట!' అడిగింది.

'అలాగేనమ్మా' అని 'ఒరేయ్ బాబి యిటు రా!' అని కొడుకుని పిలిచి ఒక పాకెట్టు విప్పి వాడికి మేజోళ్లు తొడిగింది. చెడ్డీ వేసింది. ఖరీదైన బుష్ షర్టు వేసింది. ఆఖరికి తలమీద ఉలెన్ టోపీ కూడా తీసు కొచ్చింది. తొడిగేసింది. వాడు సంతోషంతో గెంతులేస్తున్నాడు. కొడుకుని చూచి మురిసి పోతూ ఆనందపడుతూ కమల 'అమ్మా వాడు చూడవే... నాన్నా యిటు చూడు' అంటున్నది.

"మరి నీ చీర ఏదమ్మా?" ఆఖరకి అడి గాడు జానకిరామయ్య.

"ఇదుగో" అంటూ యింకో పాకెట్టు విప్పి సాదా చీర చూపించింది. దాని ఖరీదు పాతిక రూపాయలు. కొడుకు డ్రస్సు ఖరీదు డెబ్బై ఐదు రూపాయలు.

యువతరం



ఫొటోగ్రాఫీ హాబీగా గల వి. వి. కె. ప్రసాద్ యింజనీరింగ్ కళాశాలలో నాల్గవ సంవత్సరం చదువుకొంటున్నాడు. ధీరజ్ చౌడా బొమ్మలంటే సరదా...అయితే అతని ఆశయం మాత్రం చాలా పేరెన్నిక గన్న ఇంజ నీయర్ అయిపోవాలన్నదే. ఇంగ్లీష్ నవలలు చదువుతాడు. ఎంచుకొని మరీ చదువుతాడు. హెరాల్డ్ రాబిన్స్ పుస్తకాలు ఇర్విన్‌వాలాస్ గ్రంధాలు యిష్టపడే యీ యువకునికి, ప్రకృతి శోభను, ఎగిరే పిట్టలను బొమ్మలు తీయటంమీద పట్టుదల వుంది...


"లవ్ అఫైర్స్" "సెక్సు సినిమాలు" వీటిపై మోజు వుండటానికి యింట్లో మమతానురాగాలు లేకపోడంకూడా ఒకకారణం అని నమ్ముతాడు వేంకట కృష్ణప్రసాద్. తన యింట్లోవారు అంతా తనను ఎంతో ప్రేమగా ఆదరంగా చూసుకుంటున్నారు కనుక పెద్దగా యిలాంటి వ్యాపకాలు లేవు అని, అన్నాడు ... పోతే సినిమాలలో హిందీ, తెలుగు ఏదైనా, ఈమధ్య 'వల్గారిటీ' ఉంటు న్నది. దీనికి కారణం వర్తమానంలో వున్న "సోషల్ సెటప్" కూడా ఒకటి అన్నాడు. బాగా చదవాలనీ, వాళ్ల నాన్నగారు [ఒక పెద్ద డాక్టర్] — తన వయసులో ఎట్లా వుండేవారో అట్లా వుండాలని కూడా ఈ యువకుని ఉద్దేశం.

సంపన్న కుటుంబంలో నుంచి వచ్చిన వాడిగా మాత్రమే గాక సొంత కాళ్లపై నిల బడి మంచి ఉద్యోగం అవీ తెచ్చుకున్నాకా, పెళ్లి చేసుకోవాలనీ, — వరకట్నం గట్రా పుచ్చుకోకూడదు అనీ ప్రసాద్ అనుకుంటు న్నాడు.

ఫ్యాషన్‌ల విషయంలో వల్గారిటీ లేనంత వరకూ, అవకాశం యివ్వాలి పెద్దలు — ముఖ్యంగా ఆడపిల్లలు ఫ్యాషనబిల్‌గానూ వుండాలి ... సంసారపక్షంగా, సంస్కృతీ చిహ్నాలుగానూ వుండాలి అని ఈ యువకుని అభిప్రాయం — మంచి ఆరోగ్యకరమైన కోరిక లున్న యితనికి సినిమాలైనా, నవలలైనా ఏవైనా చదువు "తరువాతే" — రాజకీయాలు అవీ యిష్టంలేదు. బెటర్ లక్ ఫర్ హిమ్.

[వీరాజీ]

ప్రత్యేక కాఫీ విప్లవం విస్తరిస్తోంది



దక్షిణ దేశంలో కాఫీ త్రాగే వారందరూ రికరి ప్రత్యేక రుచిని ఆస్వాదించడం మొదలుపెట్టారు, సమృద్ధిగా సంతృప్తినిచ్చే రికరి. ఈ రోజే విశిష్టమైన కాఫీ రుచిని చూడండి. మీరూ ఎంతో ఇష్టపడతారు.

రికరి.
ఇన్‌స్టెంట్

ప్రత్యేక రుచిలో ప్రత్యేక కాఫీ

ACIL-RIC-73-4-Tel

సీరియల్......

పెట్టెలోని కెరటాలు

ఎం.పి.ఆర్.రాధాకృష్ణ

(గత వంచిక తరువాయి)

29

"మీ కోసం ఎవరో వచ్చారు, సార్!" ప్యూన్ వచ్చి చెప్పాడు చూస్తున్న కాగితాలను ప్రక్కన పెట్టి ... "రమ్మను..." అన్నాడు సుధాకర్.

రెండు నిముషాల్లో, గదిలోకి అడుగు పెట్టిన శాంతారాంను చూసి ఆశ్చర్య పోయాడు!

"నువ్వా!!" అన్నాడు, కోపాన్ని దిగ మింగుకుంటూ.

శాంతారాం చిరునవ్వు నవ్వాడు... "నేనే! ఏమిటలా ఆశ్చర్యపోతున్నావ్? నేను రాకూడదా?"

సుధాకర్ మాట్లాడలేదు.

శాంతారాం, చొరవగా సుధాకర్ దగ్గరకు వెళ్ళి, భుజంమీద చేయివేసి ..."ఈ పూట సెలవ్ పెట్టేయ్ బ్రదర్!" అన్నాడు.

"సెలవా? దేనికి?"

"ఈవాళ నా పుట్టినరోజు ... నువ్వు రావాలి!"

"సారీ ... పనుంది. రాలేను!" కటువుగా అన్నాడు సుధాకర్.

"నీకు నామీద కోపంగా ఉంది. దట్సాల్ రైట్! తరువాత నింపాదిగా నామీద కోపాన్ని తీర్చుకుందువుగాని... ముందు బయల్దేరు. రానంటే, వదిలేస్తాననుకున్నావా?" శాంతారాం, సుధాకర్ జబ్బ పట్టుకొని లేపాడు.

ఏమనుకున్నాడో కాని, సుధాకర్ అడ్డు చెప్పకుండా శాంతారాంను అనుసరించాడు!

*   *   *

సుధాకర్ సీరియస్‌గా చదువుతున్నాడు. శాంతారాం ప్రక్కనే కూర్చుని సుధాకర్ వైపు చూస్తున్నాడు. చదవటం ముగించి తలెత్తిన సుధాకర్, తనవైపే చూస్తున్న శాంతారాంను చూసి, సిగ్గుపడ్డాడు.

"ఈ విషయాలేం నాకు తెలీవు శాంతారాం! ఆయామ్ సో సారీ!" అన్నాడు నెమ్మదిగా.

శాంతారాం నిండుగా నవ్వేశాడు ... "బలహీనత మనిషిలో సహజంగానేఉంటుంది. నీ తప్పేంలేదు మనిషిలో ఉండే సహజ గుణమే ఇది..."అన్నాడు.

"కాదు, శాంతారాం! నేను క్షమింపరాని మహాపరాధం చేశాను అరుణ చాలా ఉత్తమురాలు. ఆమెను అనుమానించి, అవమానించాను" అన్నాడు బాధగా సుధాకర్.

"తప్పు చేయకపోవటం కంటే, చేసిన తప్పు తెలుసుకొని పశ్చాత్తాప పడడంలోనే గొప్పతనముంది సుధాకర్!"

"కాదు... కాదు! నిన్న రామారావు ఈ విషయం చెప్పినపుడు నేను నమ్మలేదు మీరంతా కలిసి ఆడుతున్న నాటక మనుకున్నాను. రామారావు నా చిన్ననాటి స్నేహితుడు. వాడి మాటలు నేను లక్ష్యపెట్టలేదు వక్రించిన ఆలోచనలతో నా బుద్ధి కూడా వక్రించింది. నా కోసం, రహస్యంగా దాచుకోవలసిన నీ ఉత్తరాలన్నీ నా ముందుంచావు. సిగ్గులేకుండా చదివాను. ఇవి చదివిన తరువాత నా తల ఇంకా ఎందుకు వ్రంగిపోలేదా అని ఆశ్చర్య పోతున్నాను మా అమ్మ నాటిన బీజం, పెరిగి మహావృక్షమైంది. మీరు నిర్మలంగా మాట్లాడుతూంటే, నాకా మాటల్లో విపరీత అర్థాలు కనిపించాయి! ఛీ... ఛీ... ఎంత పొరపాటు చేశాను! నా పొరపాటుకు నిష్కృతి లేదు!" సుధాకర్ ఆవేదనగా అన్నాడు.

"నీలో నిజమైన మార్పు వచ్చింది బ్రదర్! అమాయకురాలు అరుణ! అరుణ విషయంలో నువ్వు అనుమానం పెంచుకున్నావని తెలిసిన తరువాత నీ మీద నాకు చాలా కోపం వచ్చింది. వచ్చి, నాలుగు దులిపేద్దామనుకున్నాను. కానీ, నా కోపం — సమస్యని పరిష్కరించేబదులు మరింత జటిలం చేయవచ్చు! అందుకే ఇంతకాలం నిన్ను కలవలేదు. నిజం అనేది ఏదో ఒకనాటికి అదే బయట పడుతుందని నాకు తెలుసు!"

"లేదు శాంతారాం! ఆనాడే నువ్వు నిజం చెప్పివుంటే, పరిస్థితి ఇంత విషమించేది కాదు!"

"అదే పొరపాటు! ఆనాటి నీ ఆవేశం వేరు ఎవరేం చెప్పినా నమ్మేస్థితిలో లేవు. ఆవేశపరునికి అమృతం ఇచ్చినా విషమే ఔతుంది. నీ అంతరాలలో నీకు బాగా తెలుసు... అరుణ అమాయకురాలనీ, ముద్దరాలనీ, ఉత్తమురాలనీ నీకు తెలుసు! కానీ, అనుమాన పిశాచం నీలోని వివేకాన్ని అణచివేసింది కాలం వక్కటే, నీలోని ఆ పిశాచాన్ని పారద్రోల గలిగాలి! అదే జరిగినవాడు, నీ వివేకాన్ని నువ్వే ఉపయోగించు కుంటావు! అందుకే సమయంకోసం వేచిఉన్నాను. నిన్న రామారావుతో మాట్లాడినపుడు, ఆయన చెప్పిన దాటిబట్టి.. నీలో మార్పు వచ్చిందని ఊహించగలిగాను!" అన్నాడు శాంతారాం!

సుధాకర్ మౌనంగా ఉండిపోయాడు!

"క్షీరసాగరాన్ని విరిచేయడానికి ఒక్క విషం చుక్కచాలు! మీ మేనత్త నిర్వాకం ఇదంతా! నాకెలా తెలుసునని ఆశ్చర్యపోకు! నాకంతా తెలుసు! అరుణను నువ్వు ఇంచుమించుగా ప్రేమించి వివాహం చేసుకున్నావు. కట్నం కానుకల ప్రమేయంలేదు. అందుకే మీ అమ్మగారికి అరుణ మీద కొంచెం కోపం! స్వతహాగా విశాల భావాలున్న అరుణలో, అనుభవం కూడా కొంచెం తక్కువే! బహుశ అరుణ, కొంచెం నిర్లక్ష్యంగా ప్రవర్తించి ఉండొచ్చు! మీ అమ్మగార్కి అరుణపై ఉన్న కోపాన్ని ఆసరాగా తీసుకొని, లేనిపోనివి కల్పించి చెప్పి ఉంటుంది మీ మేనత్త! అందుకే అర్థాంతరంగా చెప్పాపెట్టకుండా వచ్చారు మీ అమ్మగారు. ఆవిడ విన్నట్లే నేను మీ యింటికి తరచూ రావడం ... అరుణ నాతో చనువుగా వుండటం ... ఇదంతా చూసి, సహజంగా ఉన్న చాదస్తంకొద్దీ ఆవిడ అనుమానించి ఉంటుంది. అందుకే నీతో ఏదైనా చెప్పి ఉండాలని నేను అనుకుంటున్నాను!"

"ఒక మంచి పని చేయడానికి చాలా కష్ట పడాలి సుధాకర్! కష్టపడి నిర్మించుకున్న మహా సౌధాన్ని కూడా, ఒకే 'డైనమైట్'తో నిముషంలో నేలమట్టం చేసేయవచ్చు!

"భార్య అయినంత మాత్రాన తక్కువనీ, భర్త ఎక్కువనీ అనుకోవడంలోనే ఈ బల హీనత దాగి ఉంది. అరుణ స్త్రీ! నీ భార్య... అందుకే సులభంగా ఆమెను అపార్థం చేసుకో గలిగావు. పుట్టింటికి పంపేశావు! కానీ, అరుణ మనసు చాలా సున్నితమైనదనీ, అది బాగా దెబ్బతిందనీ ఊహించి ఉండవు —" అన్నాడు శాంతారాం!

"నిజమే తమ్ముడూ! నీలా ఆలోచించ లేకపోయాను. ఇప్పటికే సమయం మించి పోయింది. నేనేంచేసేది?" దీనంగా అన్నాడు సుధాకర్!

"సమయం మించి పోలేదు సుధాకర్! ఇప్పటికయినా తెలుసుకున్నావు. అదే చాలు. అరుణ నిస్వార్థమూర్తి! వెంటనే వెళ్ళు ... ఆమె నిన్ను తప్పక క్షమిస్తుంది!" శాంతారాం నవ్వాడు!

ఈ మాటలన్నీ ప్రక్కగదిలో కూర్చుని వింటున్న రామారావు, గదిలోనికి వచ్చాడు!

"మొత్తంమీద కుందేటి కొమ్మును సాధించారు మీరు!" అన్నాడు మెచ్చు కోలుగా!

"నువ్వువెళ్ళిపోలేదూ?" ఆశ్చర్యంగా అడిగాడు సుధాకర్!

"వెళ్ళిపోదామనే నీ యింటి నుండి స్టేషన్‌కు వెళ్ళాను. కానీ వచ్చిన పని పూర్తి చేయకుండా వెళ్ళాలనిపించలేదు. నీ ఆతిథ్యం ముగిసింది కనుక, ఈయనగారి అతిథిగా ఉండిపోయాను!"

"కాదు... నావంటి ముష్కరుడి దగ్గర ఉండటానికి ఇష్టపడక, వెళ్ళిపోయావ్!" సుధాకర్ నిర్లిప్తంగా అన్నాడు! "నాన్సెన్స్! ఇందులో నీ ముష్కరత్వం ఏముంది సుధాకర్! మాటి మాటికీ నిన్ను నువ్వే కించపరచు కోవద్దు! అసలిందులో నీ నేరం ఏముంది? అంతా అరుణదే తప్పు!" అన్నాడు శాంతారాం, సీరియస్‌గా!

"మధ్యన అరుణేం చేసింది?" అన్నాడు రామారావు!

"మా విషయం, సుధాకర్‌కు చెప్పకుండా ఉంచటం పొరపాటుకాదా? మొదటే చెప్పి వుంటే, ఈ అనుమానానికి ఆస్కారం ఉండేదా?"

"బహుశ... ఎవరికీ చెప్పకుండా, ఒక్కసారి సస్పెన్స్ బ్రేక్ చేద్దామనుకుందేమో..."

"బ్రేక్ చేయాల్సింది సస్పెన్స్ కాదు ఆవిడ తలకాయ!" శాంతారాం చనువుగా అన్నాడు ... "సుధాకర్‌తో చెప్పనందుకు ఆవిడే మావాడికి క్షమాపణలు చెప్పుకోవాలి!"

"మొత్తానికి యిద్దరూ కలసిపోయారు ఏమైనా, నేను అరుణ పక్షమే!" అన్నాడు రామారావు నవ్వుతూ! ముగ్గురూ హాయిగా నవ్వుకున్నారు!

30

రామారావు, సుధాకర్ కలిసి ఇంటికి వచ్చే సరికి, శివరావు గారు లాన్‌లో కూర్చొని ఉన్నారు.

తండ్రిని చూసి సుధాకర్ ఆశ్చర్య పోయాడు!

"ఎప్పుడు వచ్చారు ..." అడిగాడు.

"ఇప్పుడే ..." అన్నారు శివరావుగారు లేచి నిలబడ బోతూ. సుధాకర్ గబ గబ ముందుకువెళ్ళి ఆయనను పట్టుకున్నాడు. శివరావు గారు, కొడుకుచేయి ఆసరాగా చేసు కుని నిలబడ్డారు.

"నమస్కారమండి ..." రామారావు ముందుకు వచ్చాడు. శివరావు సుధాకర్ వైపు ప్రశ్నార్థకంగా చూశారు!

"రామారావు నాన్నగారూ ... మర్చి పోయారా? మనం తణుకులో ఉన్నపుడు, మన యింటి పొరుగునే ఉండేవారు ... కుటుంబరావుగారు వారి అబ్బాయి...!" చెప్పాడు సుధాకర్. "ఓహో... ఏ నాటిమాట. ఆ రోజుల్లో నువ్వు బాగా కుర్రాడివి. గుర్తు పట్టలేకపోయాను. మరోలా అనుకోకు బాబూ!" అన్నారు శివరావుగారు, రామా రావుతో!

"ఫరవాలేదండి ..."

"నాన్నగారు బాగున్నారా బాబూ?" లోపలికి దారితీస్తూ అడిగారు!

"పోయారండి ... అప్పుడే ఐదేళ్ళు కావస్తుంది."

"కుటుంబరావు పోయాడా?" ఆశ్చర్యంగా అన్నారు శివరావు గారు ...

"అవునులే...నాకంటే పెద్దవాడు కానీ నాకే దెబ్బలు తిన్నాయి. మనిషి చాలా మంచి వాడు! తణుకులో ఉన్నప్పుడే పరిచయం. తరువాత కొన్ని సంవత్సరాలు ఉత్తరాలు వ్రాసుకున్నాం. రెండు, మూడు సార్లు మద్రాస్‌లో కలిశాం. అంతే! అప్పుడు ఇదంతా! "మెడ్రాస్ ప్రొవెన్సీ" కింద ఉండేది. దేని కైనా మద్రాస్ పోవలసిందే..." శివరావు గారు చెప్పసాగారు.

రామారావు, సుధాకర్ మౌనంగా వింటు న్నారు.

మాటల్లోనే యింటిలోనికి వచ్చేశారు!

"రోజులు బాగా మారిపోయాయి బాబూ! ఆ రోజులే వేరు. మేమెవరైన యిలా అంటే, ఈ రోజుల్లో మీరు అంగీకరించరు. మా తరం గురించి గొప్పగా చెప్పుకోవటం కాదుగానీ, మాలోఉండే క్రమశిక్షణ, ఆలోచన

జరిగిన కథ: రాజారావు జానికమ్మల సంతానం అరుణ. వారింటి ప్రక్కనున్న రామారావు, అతని భార్య సరస్వతి— ఈ ఇద్దరితో అరుణకి స్నేహం. రామారావు చిన్ననాటి స్నేహితుడు సుధాకర్. విశాఖపట్నం నుండి ఆఫీసు పనిమీద హైదరాబాద్ వచ్చిన సుధాకర్ అరుణని చూసి ఆమెని రామారావు ప్రోత్సాహంతో వివాహం చేసుకోవాలను కుంటాడు. సుధాకర్ తండ్రి శివరావు భార్య వద్దన్నా అరుణ సుధాకర్‌ల వివాహం జరిపిస్తాడు. అరుణ సుధాకర్‌లు విశాఖపట్నం వస్తారు. అరుణ చిన్ననాటి స్నేహితుడు శ్రీహరి అరుణ ఇంటికి విశాఖపట్నం వచ్చివెళతాడు. అరుణకు ఆడపిల్ల పుట్టింది. పాపకు జ్యోతి అని పేరుపెట్టాడు సుధాకర్. సుధాకర్ అరుణలతోపాటు విజయకూడా విశాఖపట్నం వచ్చింది. సుధాకర్ తన స్నేహితుడు శాంతారాంను, అరుణకు పరిచయం చేశాడు. శ్రీహరి తను సోషలిస్ట్ అమ్మాయిని ప్రేమించి తన తల్లిదండ్రులకు తెలియకుండా వివాహం చేసుకున్నానని అరుణకు ఉత్తరం వ్రాశాడు. శాంతారాం తరచూ సుధాకర్ ఇంటికి వస్తూవుంటాడు. సుధాకర్ మేనత్త సావిత్రి వచ్చివెళుతుంది. విజయ హైదరాబాద్ వెళ్ళిపోతుంది. అరుణ అత్తగారు దుర్గమ్మ వచ్చింది. ఆమె మాటలు అరుణ, శాంతారాంలను అనుమానించేట్లు చేస్తాయి సుధాకర్‌ను. శాంతారాం ఉత్తరంతో సుధాకర్ అనుమానం బలపడింది. అరుణను పుట్టింటికి పంపేస్తాడు సుధాకర్. తిరిగి సుధాకర్ దగ్గరకు వెళ్ళడానికి ఇష్టపడదు అరుణ. శ్రీహరి విశాఖపట్నం వస్తాడు. శ్రీహరి ద్వారా ఉత్తరం గురించి తెలుస్తుంది రాజారావు గారికి ఆ ఉత్తరం విజయకు వ్రాసిందని చెప్పినా వినకుండా విడాకు లకు ప్రయత్నిస్తానని సుధాకర్ అనడంతో శాంతారాంని కలుస్తాడు రామారావు



మీకు లేవు !'' అన్నారు సోఫాలో కూర్చుంటూ.

''నిజమేనండీ. .''అన్నాడు రామారావు

''నేను రేపు హైదరాబాదు వెళ్ళాలి అన్నారు సుధాకర్ వైపు తిరిగి !

''మీరా ? ప్రయాణం చేయగలరా!'' సుధాకర్ వారించబోయాడు –

''ప్రయాణానికేముందిలే! బరంపురం నుండి రాలేదూ ! ఈ వయసులో సుఖంగా ఇంటిపట్టున ఉండే యోగం వ్రాసిపెట్టి లేదు నిన్ననే మీ మామయ్య రాజారావు ఉత్తరం వ్రాశారు– మువ్వ చేసిన నిర్వాకం గురించి...'' అన్నారు.

సుధాకర్ తల వంచుకున్నాడు.

''మీ అమ్మ సంగతి నీకు తెలును ! దానిమాట కాదంటే. . ఆ కోపాన్ని మనసులో ఉంచుకొని ఎంతటి దారుణమైనా చేస్తుంది సావిత్రి నీదగ్గర'నుండి వచ్చిన తరువాత,అది నీ దగ్గరకు బయల్దేరినపుడే నేను వద్దన్నాను. నన్నుకాదని వచ్చింది ! తిరిగి వచ్చిన తర్వాత చిందులు తొక్కుతుంటే, అప్పుడే అనుకున్నాను... ఏదో వెలగబెట్టి వచ్చిందని ! నిన్న మీ మామగారి ఉత్తరం చూసిన తర్వాత పరిస్థితి అర్థమయింది. నీతో కూడా మాట్లాడి, తిన్నగా హైదరాబాదు వెల్దా

ఏటిలోని కెరటాలు

మని, వెంటనే బయల్దేరి వచ్చేశాను!''– అన్నారు !

''అందరం కలిసే వెళ్దామండి ! సుధాకర్ తన తప్పు తెలుసుకున్నాడు.'' అన్నాడు రామారావు.

''తప్పు తెలుసుకోగానే సరికాదు బాబూ ! దాన్ని సరిదిద్దుకోవాలి... అదే తప్పు తిరిగి చేయకుండా ఉండాలి. ఒక తప్పుచేసి, చేసిన తప్పు తెలుసుకున్న తరువాత కూడా, తిరిగి మనోదౌర్బల్యతకు లోనై, అదే తప్పు చేస్తుంటారు. అది సాధారణ మనిషి యొక్క నైజం! ఉత్తమ లక్షణంకాదు !'' అన్నారు.

''సాధారణంగా ఎవరైనా పొరపాట్లు చేస్తారు కదండీ! అసలు పొరపాటు చేయడం మానవ లక్షణం !'' అన్నాడు రామారావు.

''నిజమే ! కాని, పొరపాటు చేయడం మానవ లక్షణం గనుక పొరపాటు చేసి తీరాలన్న నిబంధన లేదు. వీలయినంత వరకూ సర్దుకుంటూ పోవాలి. 'ఒకరిని నొప్పించక... తానొవ్వక...'' అన్నారు. అదే ఉత్తమ లక్షణం. ప్రతి మనిషికూడా ఉత్తములుగా ఉండాలనే ప్రయత్నించాలి!'' అన్నారు శివరావుగారు.

31

రాక రాక వచ్చిన వియ్యంకుడిని, అల్లుడిని చూసి బోల్డంత సంబరపడి పోయింది జానకమ్మ .

'అంతా ఆ సర్వేశ్వరుడి దయ !' అనుకున్నారు రాజారావుగారు

''ఏదో చిన్నతనం బావగారూ! అన్యధా భావించకండి. నా కోడలువాలా మంచిపిల్ల ! తప్పకుండా వీడిని క్షమిస్తుందని అనుకుంటున్నాను...'' అన్నారు శివరావుగారు.

''ఎంతమాట బావగారూ... జరిగిందేదో జరిగిపోయింది ! 'గతం న శోచామి !' అన్నారు. మీరంతా ఈ విధంగా నైనా వచ్చారు అదే పదివేలు...'' అన్నారు రాజారావు గారు.

''ఇంతకూ అమ్మాయి ఎక్కడ?''

''ఆఫీసుకి వెళ్ళింది. వద్దంటుంటే పట్టు పట్టి చేరింది. రాజాను పంపించి పిలి

పిస్తాను...'' అంటూ హడావుడి పడ్డారు రాజారావుగారు

శివరావుగారు వారించారు... ''వద్దు.. వద్దు ! అమ్మాయిని నింపాదిగానే రానివ్వండి! అయినా, అమ్మాయి మంచిపనే చేసింది ! ఆడ వాళ్ళు తమ కాళ్లమీద తాము నిలబడ గలిగి నప్పుడే, మా వాడి లాంటి పురుషుల అహంకారం తగ్గేది !'' అన్నారు నవ్వుతూ.

అమ్మాయి ఉద్యోగం వెలగ బెడుతున్నందుకు ఏమనుకుంటారో అని భయపడుతున్న, జానకమ్మ, ఈ మాటలతో కుదుట పడింది.

''విజయ విషయం కూడా తేలిపోయినట్లే ! అబ్బాయి మణి పూసే అనుకో...'' అన్నాడు రామారావు, జానకమ్మతో !

''మణి పూస కాదు గుడ్డిగవ్వ... నేను అంగీకరిస్తానని అనుకుంటున్నారా ?'' జానకమ్మ విసురుగా అంది.

''ఇంతకు అబ్బాయి ఎవరేమిటి ?'' కుతూహలంగా అడిగారు శివరావుగారు.

''ఎవరో, దారినపోయే దానయ్య ! కులం కానివాడు ఎవడైతేనేం ! వంశం, మర్యాదా, కులం, సంప్రదాయం .. ఇవేవీ లేకుండా, ఎవడిని బడితే వాడికి పిల్ల నిచ్చేస్తామా, అన్నయ్యగారూ ?'' అంది జానకమ్మ.

''మనిషికంటే కులం ముఖ్యం కాదమ్మా ! మంచివాడిని మించిన ఉత్తమ కులీనుడు లేడు ఇదంతా బయటి నాటకం ఈ అంత నాటకాన్ని నడిపించే, ఆ భగవంతుడే అన్నిటికి సాక్షి ! మన అభిప్రాయాల సంగతికేం. అమ్మాయి అభిప్రాయమేమిటి ?''

''అదే అసలు కథ! వైజాగ్‌లో అరుణతో ఉంటున్నప్పుడే, విజయకు ఆ అబ్బాయితో పరిచయం కలిగింది. ఇప్పుడు అతన్ని తప్ప ఎవర్నీ చేసుకోదట !'' అన్నాడు రామారావు !

''శుభస్య శీఘ్రం! అలానే కానివ్వండి !'' అన్నారు శివరావుగారు.

''ఆ అబ్బాయి మరీ తక్కువ కులంవాడు, అన్నయ్యగారూ !'' జానకమ్మ అనంగీకారంగా అంది.

''చూడమ్మా జానకీ ! నాకంటే చాలా చిన్నదానవు నువ్వు ! చాదస్తం నాకుండాలి. పిచ్చాడు. కులాల్లో ఎక్కువ తక్కువలు లేవు ఈ దేశంలో ఉండేవారిదంతా ఒకటే కులం. అదే భారత కులం! అలానే అనుకోవాలమ్మా! కులంపేరు చెపితే మనవాళ్ళు ఎవరేకులమో

డాక్టర్ సలహాలకు ప్రశ్నలు పంపే వారు వారి సందేహం లోగడ సంచికలలో తీరిపోయిందేమో ఒకసారి పాతసంచికలు తిరగవేసి చూసి, మరీ తమ ప్రశ్నలు పంపటం మంచిది. —సం.

తెలీదు అంటే, మనుషులంతా ఒకటే! ఎక్కువ కులం వారి శరీరంలో అమృతం, తక్కువకులం వారి శరీరంలో విషం ప్రవహించడంలేదు అందరిలోనూ వకటే రక్తం! అందరికీ ఉన్న శరీరతత్వం వక్కటే!

ఏటిలోని కెరటాలు

ఈ ప్రపంచంలో ఇన్ని కులాలు లేవమ్మా! ఉన్నవి రెండేరెండు! మంచివాళ్ళ ... దుర్మార్గులు. అబ్బాయి మంచివాడేనని అందరి అభిప్రాయం అయినప్పుడు — ఇక ఆలోచించే ప్రశ్నే లేదు!''

''అంతేకాదు· పిన్నీ ... సుధాకర్ లో పరివర్తన తెచ్చిన వ్యక్తికూడా ఆ అబ్బాయే!'' అన్నాడు రామారావు!

''శాంతారాం చాలా ఆదర్శప్రాయుడు.'' అన్నాడు సుధాకర్!

''ఒక అమ్మాయి కాపురం చక్కబడింది. నీ పట్టింపులతో రెండో అమ్మాయి బ్రతుకు దుర్లభం చేయకు జానకీ! శాంతారాంకు మనమెంతో ఋణపడి ఉన్నామనే విషయం మరిచిపోకు ...'' అన్నారు రాజారావుగారు హెచ్చరిస్తున్నట్లుగా! జానకమ్మ నిట్టూర్చింది ... ''ఏదో వయసు మళ్లి చాదస్తంకొద్దీ అన్నాను. అందరూ అంగీకరించిననాడు... నాకుమాత్రం అభ్యంతరం దేనికి!'' అంది.

జానకమ్మ అంత సులువుగా అంగీకరిస్తుందని అనుకోని మిగిలినవారు సంతోషించారు.

32

అరుణ అభిప్రాయం విని అందరూ నిర్ఘాంతపోయారు.

''అరుణా! ఏమిటమ్మా యిది?'' రాజారావుగారు ఆదుర్దాగా అడిగారు.

''నిజమే నాన్నగారూ! నా అభిప్రాయం మారదు. కాదనుకున్నపుడు కసిరికొట్టడానికి, కావాలనుకున్నపుడు కలుపుకోవడానికి, నేనేం ఆటవస్తువునుకాను..''అరుణ ధృడంగాఅంది!

''చాల్లే నిర్వాకం! ఉద్యోగం చూసుకుని విర్రవీగుతున్నావ్! అతగాడు దయదల్చి నిన్ను తీసుకు వెళ్దామని వచ్చాడు. పిచ్చి పిచ్చిగా వాగకు...'' జానకమ్మ మందలించబోయింది.

అరుణ పేలవంగా నవ్వింది... ''దయ... దేనికమ్మా అంతదయ? ఏ తప్పూ చేయనిదాన్ని నేను. నన్ను అవమానించి ఇంటి నుండి తగిలేశారు ఆయన. అందుకని నా మీద దయకలిగిందా?

ఆడదంటే అనుభవయోగ్యమైన విలాస వస్తువు కాదమ్మా! ఆడదీ మనిషే! తన లోనూ రక్తమాంసాలే ఉన్నాయి...తనకంటూ వక మనసుంది. నాకు ఎవరి దయా దాక్షిణ్యాలు అవసరంలేదు!'' అరుణ, కోపంగా అంది!

[ఇంకావుంది]



కళ్యాణ మండపం చాలా సందడిగా వుంది. పెళ్లిళ్లు చేసుకోవడానికి అనువుగా కట్టిన ఆ కళ్యాణ మండపం నిజానికి పెళ్లిళ్ల సీజన్‌లో ఎప్పుడూ సందడిగానే వుంటుంది.

కళ్యాణ మండపం ఎలక్ట్రిక్ దీపాల తోరణాలతో, ఆరీ, వెలిగీ చేసే రంగు రంగుల చిన్ని చిన్ని బల్బులతో చక్కగా అలంకరింపబడింది. ఒక్క కళ్యాణ మండపం మాత్రమే కాదు. దానిముందు వున్న రోడ్డు తోర్ణంతా దీపాలు పెట్టి అలంకరించారు.

పందిరి స్తంభాలకు కట్టిన లౌడ్ స్పీకర్ల లోంచి సినిమా పాటలు వినిపిస్తున్నాయి గట్టిగా. అంతటా ఉత్సాహం, ఆనందం, కోలాహలం.

ఆ ఉత్సాహంలో, సంతోషంలో హడావిడిగా తిరుగుతోంది జ్యోత్స్న 'పెళ్లికూతురులా వుంది యీ పిల్ల కూడా లక్షణంగా' అని పెద్దవాళ్లు అనుకున్న, పిల్లల జాబితాలో జ్యోత్స్న పేరు మొదట వుంటుంది తప్పకుండా.

'ఫర్వాలేదు యితగాడికి పిల్లనివ్వచ్చు' అనుకునే పెళ్లి కావాల్సిన కుర్రకారు జాబితాలో చేరినవాడు జగ్గయ్య

జగ్గయ్యకి పెళ్లంటే, పెళ్ళిలో జరిగే వేడుకలంటే, ముఖ్యంగా పెళ్లికి హాజరయ్యే పెళ్లి కావాల్సిన పిల్లలంటే ఎంతో సంబరం. వీలైనంతవరకు పెళ్లి పిలుపు వస్తే వెళ్ళకుండా వుండడు జగ్గయ్య

జగ్గయ్య దృష్టి నాకర్షించిన అమ్మాయిలలో ప్రథమురాలు జ్యోత్స్న



మగజాతికి మరోపేరు

మల్లాది వెంకట కృష్ణమూర్తి

''హలో. పెళ్ళికొడుకు తరఫా మీరు ?''

అడిగాడు జగ్గయ్య జ్యోత్స్నని పలకరింపుగా.

తలవూపింది జ్యోత్స్న జవాబుగా, అతని వంక చూసి

''నేను పెళ్ళికూతురు తరఫున వచ్చాను.'' చెప్పాడు జగ్గయ్య చిన్నగా నవ్వి

అంతకు ముందునుంచే గమనిస్తోంది జ్యోత్స్న జగ్గయ్యని తన వంకే దొంగ చూపులు చూస్తూ, తన వెనకే తిరుగుతున్నాడు అలాంటి చూపులూ, వేషాలూ జ్యోత్స్నకి అంతకు ముందు అనుభవమే అయినా, ఈ సారి కొత్తగా వుంది ఎందుకో

జగ్గయ్య కావచ్చు కారణం

సరిగ్గా దువ్వుకోకుండా చిందరవందరగా నుదురుమీద పడేజుట్టు, లోతుకళ్లు, అందమయిన ముఖం, మిలటరీ మీసాలు, తెల్లటి బట్టలు - అన్నిటినీ మించి అలా చూసీ చూడనట్లు దొంగతనంగా చూసే చూపులు

జగ్గయ్య జ్యోత్స్న కళ్లకి యింకా అందంగా కనిపించాడు. ''ఎలిజిబుల్ బేచులర్' అని తెలిసాక.

''పెళ్లి కొడుకుకు మీరేమవుతారూ''

అడిగాడు జగ్గయ్య జోత్స్న పూలబుట్టతో ఎదురుపడగానే.

''కజిన్ ని''చెప్పింది జ్యోత్స్న.

''మీ కంఠం ఎంతో బావుంటుందండి''

[సిగ్గుపడ్డది...మురిసిపోయినట్లు మొహం పెట్టి.]

''మీ పేరు ?''

దండు వెంకట సుబ్బయ్య—యెండలూరు

మా పాపకు 2 నెలల వయస్సు మలద్వారము సరిగా లేనందువల్ల రాత్రులందు ఏడ్చుచున్నది ఆపరేషన్ ద్వారా దీనిని నివారించవచ్చునా?

★ పుట్టినప్పుడే మలద్వారము సరిగా ఏర్పడక పోవటం వల్ల ఇలా జరుగుతుంది. మలం పోవటానికి అవరోధం ఏర్పడటం వల్ల మలవిసర్జన సమయంలో నొప్పి కలిగి పిల్లలు ఏడవటం జరుగుతుంది

కొందరు పిల్లలకి అసలు మలద్వారమే వుండదు. అలాంటప్పుడు మలం జననేంద్రియాల గుండా రావటం సహజం.

ఈ రోగం వున్నవారికి, డైలటేషన్, శస్త్ర చికిత్స అవసరం ఏమీ ప్రమాదం లేదు.

వి. దేవి—తాడేపల్లిగూడెం

నా వయస్సు 20 సం॥. నేను 5 సంవత్సరములుగా తలపోటుతో బాధ పడుతున్నాను. కంటి డాక్టరును చూడగా ఏమీ దోషం లేదని అన్నారు. చాలా మందులు వాడాను. ఫలితము లేదు తలపై భాగము నొక్కితే నొప్పిగా ఉంటుంది. జుట్టు రాలి పోవటం తల బరువుగా ఉంటుంది

★ సైనసైటిస్ అనే రోగం వున్నప్పుడు తరచూ ఇలా జరుగుతుంది. మనలో చాలా మందికి తల నొప్పి వున్నప్పుడు కంటికి సంబంధించిన రోగం అనే ఆలోచన రావటం జరుగుతున్నది. తలనొప్పికి చాలా కారణాలు వున్నాయి

ఇ. ఎన్. టి. వైద్యులు సంప్రదించి తగిన వైద్యం చేయించుకోవాలి ఎక్కువ అలసటం, పోషక పదార్థాల లోపం, దృష్టిలోపం, ఇలా తరచు తలనొప్పి రావటానికి కారణాలు.

సైనసైటిస్ వున్నవారికి ముఖమును ఎక్స్— రే తీయటం వల్ల రోగ నిర్ధారణ జరుగుతుంది.

వి. రామిరెడ్డి—మంగళపూరు

నాకు మందకొడితనం, గొంతు బొంగురు పోవటం జరుగుతున్నది. డాక్టర్లను కలుసుకోగా నాకు హైపోథైరాయిడిజం అనే వ్యాధి ఉన్నదని అన్నారు. నాకు ఇసోఫీలియా 31% ఉన్నది. మందులు వాడాను కానీ ఫలితము లేదు

★ హైపోథైరాయిడిజం వున్నవారికి వైద్యుల పర్యవేక్షణ క్రింద థైరాక్సిన్ మాత్రలు వాడాలి. ఇలా కొన్నేళ్ల పాటు వాడవలసి వుంటుంది. మొదటగా రోజుకి 30 మి. గ్రా. తర్వాత రోజుకి 10 మి. గ్రా. వాడాలి.

మల పరీక్ష చేయించటం వల్ల ఈ సొనోఫీలియాకు కారణాలు తెలుస్తాయి మలంలో క్రిములు వున్నప్పుడు, వాటికి మందు వాడటం వల్ల అవి తగ్గే అవకాశం వున్నది. ఇలా లేకపోతే శరీరంలో ఏవైనా ఇతర కారణాలవల్ల అలర్జీ ఏర్పడితే వాటికి చికిత్స చేయించుకోవాలి.

"జ్యోత్స్న."

"కథల్లో లాగా మాట్లాడుతున్నాననుకోకండి. మీపేరు బావుంది. మీకు తగిన పేరు"

"థాంక్స్" సిగ్గుపడ్డాది.

ఎంతో సంతోషం కలిగించాయి జగ్గయ్య మాటలామెకు.

"అన్నీ నేనే అడుగుతున్నాను. మీరేం అడగదలచుకోలేదా నా గురించి?" నవ్వి అన్నాడు జగ్గయ్య కాస్సేపాగి.

"పేరు?" అడిగింది జ్యోత్స్న

"క్షమించండి. మీ పేరంత బాగుండదు. జగ్గయ్య."

"పూల కోసం ఎదురు చూస్తుంటారు. నే వెళ్లాలి."

జ్యోత్స్న పూలబుట్టతో వెళ్లిపోయింది.

పెళ్లి జరిగేచోట నిజంగా అద్భుతంగా వుందనిపించింది వయసులోని వాళ్లందరికీ. సమయానికి అందే కాఫీ గ్లాసులు, కోకో కోలాలు, ఓ మూల గదిలో, కావల్సిన వాళ్లకి రహస్యంగా ఏర్పాటు చేసిన రమ్, పట్టు చీరెలు, ఫుల్ వాయిల్స్, నైలెక్స్‌ల జగ్గయ్యకు తెలియని మరికొన్ని ఇతర వెరైటీ చీరలలోని అమ్మాయిలు.

ఆ హడావిడిలో, సందడిలో వెతికి పట్టుకున్నాడు జ్యోత్స్నని అరగంట తర్వాత మళ్లీ

"హలో" నవ్వాడు.

"హలో" నవ్వింది.

"ఇందాక ఒకటి అడగడం మర్చిపోయ్యాను."

"అడగండి"

"మీ వయసు?"

"ఎందుకు అలా అడిగారు?"

"నాకు ఇరవై అయిదు నడుస్తోంది."

"... ..."

"మీకు పంధొమ్మిది దాటదని నా అంచనా, ఇంకా బి. ఏ. పూర్తి కాలేదు కాబట్టి. అంటే షుమారుగా ఏడేళ్ల తేడా...."

ఏమిటన్నట్లుగా చూసింది జ్యోత్స్న జగ్గయ్య కళ్లలోకి, కొద్దిగా వింతగా.

"నేను కలకత్తాలో ముఖర్జీ అండ్ బెనర్జీ కంపెనీలో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నాను. శెలవు మీద వచ్చి వారం అయింది. ఈ పెళ్లికి రావటం నా అదృష్టం అనుకుంటున్నాను ఇప్పుడు."

జ్యోత్స్న మనసుకు ఎక్కింది అసలు సంగతి. జగ్గయ్య దేన్నిగురించి ఇదంతా చెప్తున్నాడో ఊహించుకోగలిగింది కొంతదాకా

"మీరు నిజంగా బావుంటారు."

జ్యోత్స్న బుగ్గలు ఎరుపెక్కాయి సిగ్గుతో కళ్లు దించుకుంది వెంటనే, కాలి బొటనవేలితో నేలని రాస్తూ.

"జ్యోత్స్నా. మీ అమ్మ పెట్టె తాళం చెవులకోసం వెదుకుతున్నారు ఇందాకటినుంచి త్వరగా వెళ్లు." ఎవరో వచ్చి చెబితే జ్యోత్స్న అయిష్టంగానే కదిలింది విడిదివైపు.

విడిదివైపు వెళుతూ ఆలోచిస్తూనే వుంది జగ్గయ్య గురించి. ఎందుకలా వివరాలు చెప్పాడు? ఎందుకు తన వివరాలు తెలుసుకున్నాడు?? వూరికే అయివుండదు.

బహుశ తను నచ్చివుండచ్చు. తనని పెళ్లి చేసుకుందా మనుకుంటున్నాడేమో?

గుండె ఝల్లుమంది. మనసు ఆనందంతో గెంతులు వేసింది. అవును అదే అయి వుండచ్చు. బావున్నాడు అనుకుంది.

తొమ్మిదికి అయిదు నిముషాలుందనగా మళ్లీ కలిసాడు జగ్గయ్య జ్యోత్స్నని.

"నేను బి. ఏ. చదువుతున్నానని మీకు ఎవరు చెప్పారు?..." అడిగింది జ్యోత్స్న జగ్గయ్యని, తల వంచుకునే.

"మీరు కవయిత్రి అని కూడా తెలుసు. మీ కథలు అయిదారు ప్రచురితమయ్యాయని, ఓ నవల వ్రాస్తున్నారని విన్నాను."

"ఎందుకు తెలుసుకున్నారు ఈ వివరాలన్నీ?"

"వెళ్లేలోపల చెప్తాను రాత్రి రెండు గంటలకి కదా ముహూర్తం అప్పటిదాకా మనం చాలాసార్లు ఇలా కలుసుకోవచ్చు."


"మీకు ఇదివరకే చెప్పివుండాలి ఈ సంగతులన్నీ"

"మీ కథ 'తీరని కోరిక' చదివాను బావుంది. నేను మీ ఫాన్‌నైపోయాను."

"థాంక్స్ ఈ వారమే ప్రచురించారు."

"బట్టలు మీరే సెలెక్ట్ చేసుకుంటారా?"

"అవును. ఏం?"



మగజాతికి మరోపేరు

"పొగడ్త కాదు. నిజంగా ఎక్సలెంట్ టేస్ట్ మీది."

"మీరు నాచేత చాలాసార్లు థాంక్స్ చెప్పి స్తున్నారు."

"మీకు ఆ అర్హత వుంది చాలా విష యాల్లో. కాని నాకు లేదు."

"నేనలా అనుకోను."

"వుదాహరణకి మీరే చాలా బావుంటారు నాకన్నా. మీకున్న అందంలో కనీసం పదో వంతయినా మా అమ్మకి వుండి వుంటే నేను మరీ ఇంత అధ్వాన్నంగా వుండేవాడిని కానేమో ?"

మరోసారి గుండె ఝల్లుమంది జ్యోత్స్నకి. గుండెలో వెయ్యి కోకిలలు కూసినట్లని పించింది. ఎంతో హాయిగా అనిపించింది. హుందాగా ఫీలయింది.

"మీరూ బావుంటారు" అని "థాంక్స్ ఫర్ ది కాంప్లిమెంట్, ఎనీ వే," అనుకుంది లోపల.

"మీరేమనుకోకపోతే ఓ చిన్న రిక్వెస్టు"

"చెప్పండి."

"ఏమీ అనుకోకపోతేనే."

"చెప్పండి. ఏమీ అనుకోను."

చేతి గడియారంవంక చూసుకుని అన్నాడు జగ్గయ్య నెమ్మదిగా.

"ఇంకో పావుగంటలో సినిమా మొదలవు తుంది. కలిసి వెళదామా ?"

"అమ్మో! పెళ్లి వదిలేసి మీతో సినిమాకి వస్తే ఇంకేమయినా వుందా ?"

"దగ్గరలోనే అరడజను సినిమా థియేటర్లు దాకా వున్నాయి. ఓ సెవెంటీ ఎం. ఎం. ఏర్ కండిషన్డ్ థియేటర్ కూడా వుంది. ఓ అర గంట చూసి వచ్చేద్దాం సినిమా. ఎవరికీ అనుమానం రాదు. "పైగా మీరు రచయిత్రి కదా... కాదనకండి."

వెళ్దామంది మనసు.

వద్దంది బుద్ధి.

"సారీ. మరోసారి చిత్తైతే."

"ప్లీజ్. పోనీ ఓ పావుగంటసేపు చూసి వచ్చేద్దాం చాలు...మనం చాలా మాట్లాడుకో వచ్చు ఫ్రీగా."

పావుగంటలో ఏంమునిగి పోతుంది అన్నది వయసు.

పావుక్షణమయినా సరే. వరాయి


ఆమె సున్నితమైంది...ఆమె అర్థంకానిది...
ఆమె మృదువైంది, దృఢమైంది, సౌందర్యం
సంతరించుకున్నది...అందుకే ఆమె పరిపూర్ణ స్త్రీ...
పట్టువంటి టాల్కం... అనురాగ పూరితమైనది.
మిమ్మల్ని అలరించేది. పరిమళ సువాసనతో
మిమ్మల్ని రంజింపచేసేది. అదే మీ వీయిల్
ఆఫ్ లౌ. హేలో వారు మాత్రమే సమర్పించ
గలేది. గాలిలో తేలియాడే సుఖానుభూతిని
మీకు కలిగించేది. హేలో కోసమే ప్రత్యేకించిన
సువాసనల శృంగారానుభూతిని అనుభవించండి.
ప్రతి క్షణం మరువలేని మధురానుభూతిని
కలిగించేందుకే. వీయిల్ ఆఫ్ లౌతో
అలంకరించుకోండి. హేలో
మాత్రమే వెదజల్లు సువాసన
గల వన్నె బిజల్లు.
హేలో వీయిల్ ఆఫ్ లౌ టాల్కం
హేలో మాత్రమే వెదజల్లు
సువాసనలు... అనురాగ
వల్లరులు
ఆమెకోసమే
హేలో
వీయిల్ ఆఫ్ లౌ
టాల్క్
NEW
Halo
VEIL OF LOVE

మగజాతికి మరోపేరు

మొగాడితో వెళ్ళకూడదు ఎంత మాత్రం అన్నది జ్ఞానం.

"సారీ. మిమ్మల్ని డిజపాయింట్ చేస్తున్నాను" అన్నది జ్యోత్స్న.

"ఈ విధంగానైనా థాంక్స్ చెప్పుకునే అవకాశం వస్తుందనుకున్నాను." అన్నాడు జగ్గయ్య నవ్వి

పెళ్ళి పందిరిలో, కల్యాణ మండపంలో తిరుగుతున్న జ్యోత్స్న మనసంతా జగ్గయ్య మీదే వుంది. తనకి భర్తగా అన్నివిధాలా నప్పుతాడా లేదానని చూసుకుంటోంది రహస్యంగా.

అర్ధరాత్రి ఒంటిగంటకు మందుసామాను కాల్చారు. దీపావళి సామాను అంతా—చిచ్చుబుడ్లు, తారాజువ్వలు, విమానాలు, కాకరపువ్వత్తులూ.

"ఎలా చేస్తున్నాం పెళ్ళి?" నొవ్వంగా అడిగాడు జగ్గయ్య జ్యోత్స్నని.

"ఏర్పాట్లేం బాగాలేవు." కొంటెగా అన్నది జ్యోత్స్న.

"ఎక్కడ తక్కువయ్యాయో చెప్పండి. చిటికెలో మీకేం కావాలంటే అది తెప్పిస్తాను వెంటనే."

"ఏదీ. ఓ చిచ్చుబుడ్డి నా చేత కాల్పించండి చూద్దాం." నోటికి వచ్చింది అనేసింది జ్యోత్స్న.

నిజంగానే ఓ పెద్ద చిచ్చుబుడ్డి తెచ్చాడు జగ్గయ్య క్షణాల్లో.

"కాల్చండి" అన్నాడు కాకరపువ్వత్తు అందించి.

"ఛ. తమాషాకి అన్నాను" సిగ్గుపడింది జ్యోత్స్న.

"తమాషాకే కాల్చండి"

చిచ్చుబుడ్డి అంటించింది జ్యోత్స్న. అది కాలిపొయ్యాక అన్నాడు జగ్గయ్య నవ్వుతూ.

"మీ పెళ్ళికి ఇంకా పెద్ద చిచ్చుబుడ్లు తెప్పిస్తాను.

"మీకు ఎలా తెలుస్తుంది నా పెళ్ళి ఎప్పుడు, ఎక్కడ అవుతుందో?"

"తెలుస్తుంది?"

"తెలియదనుకుందాం"

"తెలియకపోతే మీ పెళ్ళి కానే కాదు."

"అంటే?"

"అంటే నేను లేకపోతే మీ పెళ్ళి అసలు జరగదు."

"అంత నిక్కచ్చిగా ఎలా చెప్పగల్గుతున్నారు."


"నా మనసు ఇంకా అర్థం కాలేదా జ్యోత్స్నా? రచయిత్రివి కదా. నా నోటితో చెప్పిద్దామనుకుంటున్నారా?"

"కాదు."

"మీరూ ఆలోచించుకోండి. మామూలు ఆచారాల ప్రకారం పెద్దవాళ్లతో ప్రారంభం అవుతాయి ప్రయత్నాలు. కలకత్తా వెళ్లగానే మా నాన్నకి వుత్తరం వ్రాస్తాను మీగురించి'

సిగ్గుతో మొగ్గయిపోయింది జ్యోత్స్న

పాలన పోషణ సరిగా చెయ్యండి
పిల్లలకు బోర్న్‌విటా ఇవ్వండి!



చదువులలో సర్వశ్రేష్ఠత ...
ఆటలలో అగ్రగణ్యత

చదువుల్లో ఆటల్లో వ్యయంగా అయే శక్తిని
పిల్లలకు తిరిగి సమకూర్చక పోతే వారి మానసిక
శారీరక వికాసానికి ఆటంకం కలుగుతుంది.
ప్రతి దినం వారు బోర్న్‌విటా త్రాగటం వలన
పిల్లల శక్తి పెరుగుతూ ఉంటుంది.
పుష్టికరమైన కోకో, పాలు, మాల్ట్ మరియు
పంచదారలతో తయారైన
బోర్న్‌విటా రుచికరమైనది.



శక్తి, ఉత్సాహం మరియు రుచికోసం క్యాడ్‌బరిస్ బోర్న్‌విటా!

పెళ్లి అయిపోయింది. 'వీడ్కోలు' చెప్పి వెళ్ళిపోయాడు జగ్గయ్య, జ్యోత్స్నకి.

రెండు రోజుల తర్వాత జ్యోత్స్న విజయవాడనుంచి బయలుదేరింది తమ వూరు, బందరు.కు

వెళ్లబోయే ముందు జ్యోత్స్న ఈడుదే ఓ బంధువుల అమ్మాయి చెప్పింది జ్యోత్స్నతో. పెళ్లిలో వాళ్లపరిచయం ఇంకా ఎక్కువవటం వల్ల చాలా విషయాలు మాట్లాడుకుని మరింత దగ్గరయిపోయారు.

"పెళ్లిలో నీ చేత చిచ్చుబుడ్డి కాల్పించి నతను మంచివాడు."

"ఎవరు ?"

"జగ్గయ్య అతని పేరు."

"మంచివాడా? ఏం ?"

"మంచివాడే అనిపించింది. ఎంతో మర్యాదగా మాట్లాడాడు."

"నీతోనా ?"

మగజాతికి మరోపేరు

"ఊఁ"

"ఏమని ?"

"అతను బావున్నాడు కదూ ?"

"అవును. బావున్నాడు."

"ఏమన్నాడో తెలుసా ?" నా అందంలో పదో వంతయినా వాళ్లమ్మకుంటే అతను బావుండేవాడట. ఎంతమంచి కాంప్లిమెంట్!"

కొన్ని క్షణాలు ఆలోచించి అడిగింది జ్యోత్స్న చటుక్కున, ఆ అమ్మాయిని.

"మీ ఇద్దరూ ఏర్ కండిషన్డ్ థియేటర్లో ఎంతసేపున్నారు ?"

"నీకెలా తెలుసు?". అడిగింది ఆశ్చర్యంగా."

"తర్వాత ఏంచేసారు ?"

"ఎవరికీ చెప్పక. కృష్ణానది ఒడ్డుకి వెళ్లాం. అరగంటపైనే వున్నాం ఇద్దరం."

"ఎప్పుడు మీ పెళ్లి ?"

"చాలా తొందరలోట" చెప్పింది ఆ అమ్మాయి.

'ఇంకెంత మందితోనో" గొణుక్కుంది జ్యోత్స్న.

* * *

పువ్వు పువ్వూ చుట్టూ తిరిగి, ప్రతీ పువ్వును ఆశ్రయించి, ప్రతీ పువ్వులోని మకరందం గ్రోలే తుమ్మెద తత్వం పువ్వుకు తెలిసినా, తనని ఆశ్రయించినప్పుడు తాత్కాలికంగా మర్చిపోతుంది. అలా మరపింప చెయ్యడమే తుమ్మెద లక్షణం.

బందరు వెళ్లాక, జ్యోత్స్న జగ్గయ్యతో తన పరిచయం అనుభవాన్ని ఓ కథగా వ్రాసింది.

ఆ కథపేరు...మగజాతికి మరోపేరు



అతని భావి మళ్లీ బాగుపడింది

ఒక పెద్ద ప్రమాదము, అతని జీవితము అంధకార బంధురమవుతుండగా ఆనే రోజు వచ్చింది. అతని కంటి పొరకు (రెటీనా) తక్షణ శస్త్ర చికిత్స అవసరమయింది. దానికి 'లేసర్ బీమ్' కావాలన్నారు. అది భారతదేశములో లభించలేదు. ఒక పిల్లవాని చూపు సమస్య పరిష్కారం కాదా అన్నట్లు దారులన్నీ ముగిసినట్టుంది.


మమ్మల్ని సంప్రదించేరు. 5 గంటలలో యీ వార్త తెలిసి వెదకడము ప్రారంభమయింది. తక్షణము వ్యాకులపాటుతో పరిశీలించేము. ఎయిర్-ఇండియా ఉద్యోగులు ప్రపంచమంతటా ఆస్పత్రులను గాలించేరు. అతనికి కావలసిన ఉపకరణములు మెంఫిస్‌లో ఉన్నాయని తెలిసికొని అమ్మయ్య అనుకొన్నాము. ఆ పిల్లవానిని ఫ్రాంక్‌ఫర్టుకు విమానములో పంపేము. అక్కడినుండి వేరొక ఎయిర్ లైను సహాయముతో వానిని మెంఫిస్‌కు చేర్చేము.

నేడు, ఆ పిల్లవాడు గాలిపటాలను పట్టుకొంటున్నాడు, పుస్తకాలను కొంటున్నాడు, రంగురంగుల వస్తువులను చూచి ఆనందిస్తున్నాడు. మా పనికి ఎంతో సంతోషపడతాము. జనులను దేశవిదేశాలకు విమానములలో తీసుకు వెళ్లడమే మా పని అప్పుడప్పుడు, చీకటినుండి వెలుగుకు కూడా.

మీ అవసరమేదైనా సహాయపడుటకు మాకు సమాదారములు లాకపోకలకు విస్తారమైన ఏర్పాట్లు కలవు. మాకు ప్రపంచ మంతటా 129 ఆఫీసులు మరియు 34 గమ్య స్థానములు ఉన్నాయి. కనుక మీకు దాదాపు ప్రపంచమంతటా స్నేహితులున్నారు. మీకు అసాధారణమైనది ఏమైనా కావలసిస్తే మీకు లేదనకుండా సహాయపడే స్నేహితులు. మీకు సేవ చేయుటకు అవకాశమివ్వండి. మీరు ఎయిర్-ఇండియాలోనే ప్రయాణము చేద్దామనుకొంటారు—ఎల్లప్పుడూ.

AI. 6150

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna



అజీర్ణం వల్ల మీరు భయపడుతున్నారా? హ్యూలెట్స్ మిక్స్చర్ తీసుకొని - తిరిగి తినడం ప్రారంభించండి!

జీర్ణశక్తికి తగిన జాగ్రత్త వహించక పోవడంవల్లే ఏమీ తినలేక పోవడం. బద్ధకంగా ఉండటము — విసుగదల కోపం. కడుపునొప్పి కూడాను.

హ్యాలెట్స్ మిక్స్పర్ శరణ్యాన్ని పొందండి. అతి శీఘ్రంగా పనిచేస్తుంది. కడుపులో సంరక్షక పొరగా ఏర్పడుతుంది. అదనంగా ఉండే ఆమ్లాలను హరించి సరిపరచును నొప్పిని నివారిస్తుంది



విరేచనములకు నల్లమందు చేర్చిన హ్యాలెట్స్ మిక్స్చెర్‌ను అడగండి

సి జె హ్యాలెట్ & సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

మద్రాసు 600 002, కలకత్తా 700 001

SAA/CJH/1192 TEL


ఆమె రాచరిక
సౌందర్య రహస్యం
ఐటెక్స్
సౌందర్య సాధనములు
ముప్పై సంవత్సరములకు పైగా ప్రసిద్ధి చెందిన సౌందర్య పరికరాలు
EYETEX
EYETEX BINDI
EYETEX BINDI
EYETEX-DELUXE BINDI PENCIL
Aravind Laboratories
MADRAS-33